



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 262 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం గురువారం 29 మే 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 262 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM THU 29 MAY 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur

# ఏపీ, తెలంగాణ రెండు నాకు సమానమే...

## టీడీపీ జాతీయ అధ్యక్షుడిగా చంద్రబాబు ప్రమాణస్వీకారం



- కడపలో టీడీపీ మహానాడు
- రెండోరోజు టీడీపీ జాతీయ అధ్యక్షుడిగా చంద్రబాబు ఏకగ్రీవం
- శాంతిభద్రతల పరిరక్షణే ప్రభుత్వ ప్రథమ కర్తవ్యం
- రాయలసీమ, ఉత్తరాంధ్ర సర్వతోముఖాభివృద్ధికి ప్రణాళికలు
- చంద్రబాబుతో ప్రమాణ స్వీకారం చేయించిన వర్ల రామయ్య
- పోలవరం గురించి మాట్లాడిన చంద్రబాబు
- తెలంగాణలో ప్రాజెక్టులు నిర్మిస్తే తామెప్పుడూ అభ్యంతరం చెప్పలేదని వెల్లడి

## ఖరీఫ్ పంటలకు మద్దతు ధర పెంచిన కేంద్రం

- 2025-26 ఖరీఫ్‌కు 14 పంటల కనీస మద్దతు ధర పెంపు
- వరి ఎంఎస్‌పీ క్వింటాల్‌కు రూ. 2,369కి చేరింది
- నైజర్‌సీడ్‌కు అత్యధికంగా రూ. 820 పెరుగుదల
- సవరించిన వడ్డీ రాయితీ పథకం కొనసాగింపునకు ఆమోదం
- కిసాన్ క్రెడిట్ కార్డుపై రైతులకు తక్కువ వడ్డీకే రుణాలు
- సమయానికి చెల్లిస్తే వడ్డీలో అదనపు రాయితీ



వివరాలు 2లో..

## గాజాలో హమాస్‌కు మరో దెబ్బ: కీలక కమాండర్‌ను హతమార్చినట్లు నెతన్యాహూ ప్రకటన

- హమాస్ గాజా చీఫ్ ముహమ్మద్ సిన్వార్ హతం
- ఇజ్రాయెల్ సైన్యం దాడిలో మృతి చెందినట్లు ప్రధాని నెతన్యాహు వెల్లడి
- మే 14న జరిగిన వైమానిక దాడిలోనే తీవ్ర గాయాలు
- ఖాన్ యూనిస్‌లోని ఆసుపత్రి కింద భూగర్భ స్థావరంలో లక్ష్యంగా దాడి
- ఇజ్రాయెల్ పార్లమెంటులో నెతన్యాహు అధికారిక ప్రకటన



వివరాలు 2లో..

## ఏపీలో పూర్తిగా విస్తరించిన నైరుతి రుతుపవనాలు: ఏపీఎస్డీఎంఏ ప్రకటన

- ఆంధ్రప్రదేశ్‌లోకి ప్రవేశించిన నైరుతి రుతుపవనాలు
- మే 26 రాయలసీమలో ప్రవేశం
- మే 28 నాటికి రాష్ట్రమంతటా విస్తరణ
- అధికారికంగా ప్రకటించిన ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ
- రాష్ట్ర ప్రజలకు ఉపశమనం, వర్షాకాలం ఆరంభం

ఆంధ్రప్రదేశ్ ప్రజానీకానికి ఎంతో ఉపశమ నం కలిగిస్తూ నైరుతి రుతుపవనాలు రాష్ట్ర మంతటా విస్తరించాయి. ఎండల తీవ్రతతో అల్లాడుతున్న జనాలకు చల్లని కబురు అందిస్తూ, వ్యవసాయ రంగానికి కొత్త ఆశలు రేకెత్తిస్తూ

వివరాలు 2లో..



## ఏదో ఒకరోజు చంద్రబాబును లోకేశ్ గద్దె దించుతారు

- సీఎం చంద్రబాబును ఉద్దేశించి మాజీ మంత్రి మరోసారి సంచలన వ్యాఖ్యలు
- ఎన్‌టీఆర్‌ను చంద్రబాబు వెన్నుపోటు పొడిచారన్న పేర్నినాని
- చంద్రబాబు చేసిన పాపాలు ఊరికే పోవని వ్యాఖ్య
- ఆ పాపాల వల్లే పై నుంచి ఎన్‌టీఆర్ లోకేశ్‌తో బాబు కాళ్లు లాగిస్తున్నారని విమర్శ



వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్నినాని సీఎం చంద్రబాబును ఉద్దేశించి మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఏదో ఒకరోజు చంద్రబాబును ఆయన కుమారుడు, మంత్రి లోకేశ్ గద్దె దించడం ఖాయమని అన్నారు. శిశుపాలుడి పాపాలు పెరిగినట్టు లెక్కకు మించి పాపాలు చేస్తున్నారని అన్నారు. చక్రవడ్డీతో సహా ఆ పాపాలకు పర్యవసానం దారుణాతి దారుణంగా అనుభవిస్తారని తెలిపారు. ఎన్‌టీఆర్‌ను చంద్రబాబు వెన్నుపోటు పొడిచారని,


వివరాలు 2లో..

## మణిపూర్ లో వరుసగా మూడు భూకంపాలు

- చురాచాంద్‌పూర్‌లో అత్యధికంగా 5.2 తీవ్రతతో భూకంపం
- తెల్లవారుజామున 1:54 గంటలకు మొదటి భూకంపం నమోదు
- నోనెయ్ జిల్లాలో 2.5, చురాచాంద్‌పూర్‌లో మళ్లీ 3.9 తీవ్రతతో ప్రకంపనలు
- ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగలేదని తెలిపిన అధికారులు
- జాతీయ భూకంప అధ్యయన కేంద్రం వివరాల వెల్లడి

ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో బుధ వారం వరుస భూకంపాలు సంభవిం చాయి. స్వల్ప వ్యవధిలో మూడుసా ర్లు భూమి కంపించడం తో ప్రజలు కొంత ఆందోళనకు గురయ్యారు జాతీయ భూకంప అధ్యయన కేంద్రం (నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ)

వివరాలు 2లో..



## మూడు రోజుల పోలీసు కస్టడీకి నందిగం సురేశ

- నందిగం సురేశ్ ను మూడు రోజుల కస్టడీకి తీసుకున్న తుళ్లూరు పోలీసులు
- ఇసుకపల్లి రాజు కేసులో మాజీ ఎంపీ నందిగం సురేశ్ విచారణ
- సురేశ్ ను పోలీసు కస్టడీకి ఇచ్చిన మంగళగిరి కోర్టు
- గుంటూరు సబ్ జైలు నుంచి తుళ్లూరు పీఎస్‌కు నందిగం సురేశ్

టీడీపీ కార్యకర్త ఇసుకప ల్లి రాజు కు సంబంధిం చిన కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో నిందితుడిగా ఉన్న వైసీపీ నేత, మాజీ ఎంపీ నంది గం సురేశ్ ను పోలీసులు ఈరోజు కస్టడీలోకి

వివరాలు 2లో..



## చిన్నారులపై అఘాయిత్యాలు ఇంకా ఎంతకాలం?

- కడప జిల్లా కంబాలదిన్నెలో మూడేళ్ల చిన్నారిపై అత్యాచారం, హత్య
- ఘటనపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి
- బంధువే ఈ దారుణానికి పాల్పడటం సమాజానికి సిగ్గుచేటని పవన్ ఆవేదన
- నిందితుడిని కఠినంగా శిక్షించి, భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా చూడాలని పిలుపు



వైఎస్ఆర్ కడప జిల్లా మైలవరం మండలం కంబాల దిన్నె గ్రామంలో నాలుగు రోజుల క్రితం జరిగిన మూడేళ్ల చిన్నారిపై అత్యాచారం, హత్య ఘటనపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అభం శుభం తెలియని పసిమొగ్గపై బంధువుగా చెప్పబడుతున్న వ్యక్తే ఈ ఘాతుకానికి పాల్పడటం సభ్య సమాజం సిగ్గుతో తలదించుకోవాల్సిన విషయమని ఆయన బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ వార్త తన హృదయాన్ని తీవ్రంగా కలచివేసిందని, సమాజంగా మనం ఎక్కడ విఫలమవుతున్నామనే ప్రశ్న మన

వివరాలు 2లో..

## రాజ్యసభకు కమల్ హాసన్

- 2024 లోక్‌సభ ఎన్నికల్లో డీఎంకేతో కుదిరిన ఒప్పందం ప్రకారం ఎంఎన్‌ఎంకు రాజ్యసభ సీటు
- కమల్ హాసన్ అభ్యర్థిత్వాన్ని అధికారికంగా ప్రకటిస్తూ డీఎంకే బుధవారం ప్రకటన
- రాజ్యసభలో ప్రస్తుతం ఖాళీగా ఉన్న 8 స్థానాలకు వచ్చే నెల 19న ఎన్నికలు
- ఇందులో తమిళనాడు నుంచి 6, అసోం నుంచి 2 స్థానాలు

ప్రముఖ సినీనటుడు, మక్కల్ నీది మయ్యమ్ (ఎంఎన్ఎం) పార్టీ వ్యవస్థాపకుడు కమల్ హాసన్ రాజ్యసభకు వెళ్లడం దాదాపు ఖరారైంది. 2024 లోక్‌సభ ఎన్నికల సమయంలో డీఎంకేతో కుదిరిన ఒప్పందం ప్రకారం ఎంఎన్ఎంకు రాజ్యసభ సీటు కేటాయించారు. ఇందులో భాగంగా కమల్ హాసన్ అభ్యర్థిత్వాన్ని అధికారికంగా ప్రకటిస్తూ డీఎంకే బుధవారం ఒక ప్రకటన విడుదల చేసింది. రాజ్యసభలో ప్రస్తుతం ఖాళీగా ఉన్న 8 స్థానాలకు



వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# జెండా.. అజెండా రెడీ

ప్రాంతీయ పార్టీల్లో కుటుంబ సభ్యులే చివరకు పొలిటికల్ విలన్లుగా మారతారు. ఎందుకో తెలియదు కానీ దేశంలో అనేక ప్రాంతీయ పార్టీల్లో కుమారులు, కుమార్తెలు పార్టీని చీల్చిన ఘటనలు ఎన్నో ఉన్నాయి. మన తెలుగు రాష్ట్రాల్లో తెలుగుదేశం పార్టీ నుంచి తీసుకుంటే నిన్న వైసీపీ, నేడు బీఆర్ఎస్ లు కూడా అదే బాటలో పయనిస్తున్నాయి. వైసీపీలో వైఎస్ షర్మిల తన సొంత సోదరుడు జగన్ కు వ్యతిరేకంగా పార్టీ పెట్టడం, తర్వాత దానిని వదిలేసి జాతీయ పార్టీ కాంగ్రెస్ లో చేరి జగన్ ఓటమికి మొన్నటి ఎన్నికల్లో కారణమయ్యారు. ఇప్పుడు కవిత కూడా పార్టీలో ఐడెంటిటీ కోసం గట్టి పోరాటం చేయాలనే నిర్ణయించుకున్నట్లు తెలిసింది. అందుకే కల్వకుంట్ల కవిత వేరే పార్టీ పెట్టుకునేందుకు కూడా సిద్ధమయ్యారని తెలిసింది.

**కొత్త పార్టీ ఏర్పాటుకు...**

ఇప్పటికే ఎన్టీపీసీ బొగ్గు గనులకు సంబంధించి తెలంగాణ జాగృతితో వేరే విభాగాన్ని ఏర్పాటు చేయడం ద్వారా బీఆర్ఎస్ కు కవిత గట్టి షాక్ ఇచ్చినట్లయింది. పార్టీ అధికారంలో ఉన్నప్పుడు, లేనప్పుడు తనకు కాని, తన అనుచరులకు గాని పదవులు ఇవ్వకపోవడాన్ని ఆమె తప్పుపడుతున్నారు. పార్టీ విజయం కోసం తాను ఎంత కష్టపడినా దానికి సరైన గుర్తింపు కనీసం తన తండ్రి గుర్తించడం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు తెలిసింది. భవిష్యత్ లోనూ పార్టీలో కేటీఆర్ చెప్పినట్లే అంతా జరుగుతుందని, తనను కేవలం పావుగా వాడుకునేందుకు చూస్తున్నారని కవిత బలంగా నమ్ముతున్నారు. అందుకే ఆమె ప్రత్యేకంగా పార్టీ పెట్టుకోవాలని నిర్ణయించినట్లు ప్రచారం జరుగుతుంది.

**కేసీఆర్ ఫోన్ చేసినప్పటికీ...**

కేసీఆర్ ఫోన్ చేసినప్పటికీ కవిత సరిగా రెస్పాన్స్ చేయకపోవడంతో దీనికి మరింత బలం చేకూరుతుంది. జూన్ రెండో తేదీన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకల సందర్భంగా కొత్త పార్టీని ప్రకటించి నేరుగా ప్రజల్లోకి వెళ్లాలన్నది కవిత ప్లాన్ గా ఉంది. అవసరమైతే తెలంగాణ వ్యాప్తంగా కేటీఆర్ కంటే ముందుగా పాదయాత్ర చేయాలని కూడా కవిత రెడీ అవుతున్నట్లు తెలిసింది. సామాజిక తెలంగాణ నినాదంతో జనంలోకి వెళ్లి వేరు కుంపటి పెట్టుకోవాలని కవిత డిసైడ్ అయ్యారంటున్నారు. కొత్త పార్టీకి సంబంధించిన జెండా.. అజెండా లు కూడా సిద్ధమవుతున్నట్లు పెద్దయెత్తున ప్రచారం జరుగుతుంది. కవిత వేరు కుంపటి పెడితే అది బీఆర్ఎస్ కు నష్టం చేకూరుతుందన్న అంచనాలు వినిపిస్తున్నాయి.

**రాజీ ప్రయత్నాలు విఫలం...**

కొత్త పార్టీ దిశగా కల్వకుంట్ల కవిత అడుగులు వేస్తున్నారు. జూన్ 2న కొత్త పార్టీ ప్రకటన ఖాయమని తెలంగాణ జాగృతి నేతలు బహిరంగంగానే చెబుతన్నారు.కేసీఆర్ తనకు దగ్గర వారితో కవిత వద్దకు రాజీ కోసం చేసిన ప్రయత్నాలు, చర్చలు విఫలం అయినట్లు తెలిసింది. ఇప్పటికే పలు కమిటీలను ఏర్పాటు చేసుకున్న కవిత వరుసగా జాగృతి నేతలతో కవిత సమావేశాలు నిర్వహిస్తున్నారు. బహుజన సామాజిక తెలంగాణ పేరిట కొత్త పార్టీ పెట్టడానికి సిద్ధమవుతున్నట్లు వార్తలు వస్తుండటంతో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అప్రమత్తమయ్యారు. అయితే తనకు బీఆర్ఎస్ లో ఏ రకమైన పదవి ఇస్తారని? తన వారికి ఎలాంటి పదవులు ఇస్తారంటూ కవిత ప్రశ్నించినట్లు తెలిసింది.

# ఏపీ, తెలంగాణ రెండు నాకు సమానమే...

తెలుగుదేశం పార్టీ (టీడీపీ) జాతీయ అధ్యక్షుడిగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గత 30 ఏళ్లుగా పార్టీ అధ్యక్ష బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఆయన, కడపలో జరుగుతున్న టీడీపీ మహానాడు రెండవ రోజున మరోసారి ఈ పదవికి ఎంపికయ్యారు. పార్టీ ఎన్నికల కమిటీ ఛైర్మన్ వర్ల రామయ్య, చంద్రబాబుతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ముఖ్యమంత్రి పార్టీ శ్రేణులను ఉద్దేశించి కీలక ప్రసంగం చేశారు, రాబోయే రోజుల్లో రాష్ట్ర ప్రగతికి సంబంధించిన పలు అంశాలపై స్పష్టతనిచ్చారు.

**కార్యకర్తలే పార్టీకి బలం, బలగం**

ముందుగా, తనను ఏకగ్రీవంగా ఎన్నుకుని గురుతర బాధ్యతను అప్పగించిన పార్టీ నేతలు, కార్యకర్తలందరికీ చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. "తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే అసలైన బలం, బలగం" అని ఆయన ఉద్ఘాటించారు. కడప మహానాడు విజయవంతం కావడం పట్ల, ఉత్సాహంగా పాల్గొన్న ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలియజేశారు. ఈ మహానాడులో ఆరు తీర్మానాలు, అర్థవంతమైన చర్చల ద్వారా రాబోయే 40 ఏళ్లకు ప్రణాళికలు రచించుకున్నామని, ప్రపంచపటంలో తెలుగుజాతిని అగ్రస్థానంలో నిలబెట్టే సత్తా ఒక్క తెలుగుదేశం పార్టీకే ఉందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మహానాడుకు ప్రకృతి కూడా సహకరించిందని పేర్కొన్నారు. హైదరాబాద్‌ను అభివృద్ధి చేసి, సైబరాబాద్‌ను సృష్టించింది టీడీపీయేనని, ఏపీ, తెలంగాణ రాష్ట్రాలు రెండూ తనకు సమానమేనని చంద్రబాబు అన్నారు. 47 ఏళ్లుగా ఆదరించిన ఆంధ్రప్రదేశ్ రుణం తీర్చుకోవాలనే రాత్రింబవళ్లు శ్రమిస్తున్నానని, రాష్ట్రంలో ప్రతి ఎకరాకు నీరందించి రైతుల రుణం తీర్చుకోవడమే తన లక్ష్యమని పునరుద్ఘాటించారు. అమరావతిని ప్రజారాజధానిగా నిర్మించేందుకు ప్రాజెక్టులను పట్టాలెక్కించామని, తన హైకమాండ్ అయిన కార్యకర్తలు, ప్రజల ఆశీస్సులతో ఒక్కొక్కటిగా అన్నీ సాధిస్తామని చెబుతూ చంద్రబాబు తన ప్రసంగాన్ని ముగించారు.

**శాంతిభద్రతల పరిరక్షణ - గంజాయిపై ఉక్కుపాదం**

రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని చంద్రబాబు స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో ఐదేళ్లపాటు ప్రజల ఆస్తులకు రక్షణ కరువైందని, గంజాయి, డ్రగ్స్ వంటివి విచ్చలవిడిగా రాజ్యమేలాయని ఆరోపించారు. "వైసీపీ హయాంలో ఏజెన్సీ ప్రాంతాల్లో గంజాయి సాగు ఒక కుటీర పరిశ్రమగా మారింది. గత ప్రభుత్వ అధినేతే తన బాబాయ్‌ను హత్య చేయించి, ఆ నిందను నాపై మోపే ప్రయత్నం చేశారు," అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. నక్సలిజం, ఫ్యాక్షనిజం, రౌడీయిజాన్ని రూపుమాపిన ఘనత టీడీపీదేనని గుర్తుచేశారు. "శాంతిభద్రతల విషయంలో ఎవరూ చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవద్దు. తప్పు చేసిన వారు ఎంతటివారైనా సరే, కఠినంగా శిక్షిస్తాం, చండశాసనుడిలా వ్యవహరిస్తా" అని హెచ్చరించారు.

**రాయలసీమ సస్యశ్యామలం - జలవనరుల అభివృద్ధి**

రాయలసీమను కరవు సీమగా, ఎడారి సీమగా మారనీయబోమని చంద్రబాబు హామీ ఇచ్చారు. తెలుగుగంగ, హంద్రీనీవా, గాలేరు నగరి వంటి ప్రాజెక్టులకు

ఎన్టీఆర్ శ్రీకారం చుట్టారని, తాను ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత వాటిని మరింత ముందుకు తీసుకెళ్లానని తెలిపారు. ఉద్యాన పంటలతో అనంతపురం జిల్లా నేడు ఆర్థికంగా ముందంజలో ఉండటానికి టీడీపీ ప్రభుత్వ కృషే కారణమన్నారు. ఈ ఏడాది రాయలసీమ నీటి ప్రాజెక్టుల అభివృద్ధికి రూ.3,800 కోట్లు కేటాయించామని, పోలవరం తర్వాత అత్యధిక నిధులు ఖర్చు చేస్తున్న ప్రాజెక్టు హంద్రీనీవానే అని వివరించారు. వెలిగొండ ప్రాజెక్టును కూడా ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేస్తామన్నారు.

## గాజాలో హమాస్‌కు మరో దెబ్బ: కీలక కమాండర్‌ను హతమార్చినట్లు నెతన్యాహూ ప్రకటన

హమాస్ సాయుధ బృందానికి చెందిన గాజా చీఫ్ ముహమ్మద్ సిన్వార్‌ను తమ సైన్యం హతమార్చినట్లు ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు బుధవారం ప్రకటించారు. ఇజ్రాయెల్ పార్లమెంట్ అయిన క్నెసెట్‌లో ప్రసంగిస్తూ ఆయన ఈ విషయాన్ని అధికారికంగా వెల్లడించారు. "మేము ముహమ్మద్ సిన్వార్‌ను మట్టుబెట్టాం" అని ఆయన స్పష్టం చేశారు.

ఈ నెల మే 14న ఇజ్రాయెల్ జరిపిన ఒక భారీ వైమానిక దాడిలో ముహమ్మద్ సిన్వార్ తీవ్రంగా గాయపడినట్లు అప్పట్లో వార్తలు వచ్చాయి. అయితే, ఆ దాడిలో అతను మరణించాడా లేదా అనే విషయాన్ని ఇజ్రాయెల్ రక్షణ దళాలు వెంటనే ధ్రువీకరించలేకపోయాయి. ఖాన్ యూనిస్‌లోని యూరోపియన్ హాస్పిటల్ కింద హమాస్ ఉపయోగించుకుంటున్న ఒక భూగర్భ కమాండ్ సెంటర్‌పై మే 14న ఇజ్రాయెల్ దళాలు కచ్చితమైన డ్రోన్ దాడి జరిపాయి. ఈ దాడిలోనే ముహమ్మద్ సిన్వార్ గాయపడినట్లు తెలిసింది.ముహమ్మద్ సిన్వార్, గాజాలో మిగిలి ఉన్న హమాస్ అగ్రశ్రేణి కమాండర్లలో ఒకరిగా భావిస్తున్నారు. ఇతను గత ఏడాది అక్టోబర్‌లో ఇజ్రాయెల్ సైన్యంతో జరిగిన ఘర్షణలో మరణించిన హమాస్ మాజీ చీఫ్ యాహ్యా సిన్వార్ సోదరుడు.యూరోపియన్ హాస్పిటల్ కింద ఉన్న సొరంగం ద్వారా హమాస్ స్థావరానికి దారితీస్తున్న దృశ్యాలతో కూడిన ఒక వీడియోను కూడా ఇజ్రాయెల్ సైన్యం గతంలో విడుదల చేసింది. ఈ రహస్య స్థావరం నుంచే హమాస్ కార్యకలాపాలు నిర్వహిస్తోందని ఇజ్రాయెల్ ఆరోపించింది.

## ఏదో ఒకరోజు చంద్రబాబును లోకేశ్ గద్దె దించుతారు

- మొదటి పేజీ తరువాయి

కాంగ్రెస్ నుంచి పెద్దాయన కాళ్ల వద్దకు చేరిన పెద్ద కోవర్టు అని విమర్శించారు. చంద్రబాబు చేసిన పాపాలు ఊరికే పోవని, ఆ పాపాల వల్లనే పై నుంచి ఎన్టీఆర్ లోకేశ్‌తో బాబు కాళ్లు లాగిస్తున్నారని అన్నారు. రేపో మాపో సీఎం కుర్చీలోంచి కూడా లాగేసే రోజు వస్తుందని తెలిపారు. టీడీపీలో ఆధిపత్య పోరు కారణంగానే పల్నాడులో జంట హత్యలు జరిగాయని పేర్నినాని చెప్పారు. కేసులో దుర్మార్గంగా పిన్నెల్లి సోదరులను ఇరికించారని దుయ్యబట్టారు. టీడీపీ వాళ్లు చంపుకుని వైసీపీ నేతలపై కేసులు పెడుతున్నారని ఆయన మండిపడ్డారు.

## మూడు రోజుల పోలీసు కస్టడీకి నందిగం సురేశ్

- మొదటి పేజీ తరువాయి

తీసుకున్నా రు. మంగళగిరి కోర్టు జారీ చేసిన ఆదేశాల ప్రకారం, తుళ్లూరు పోలీసులు ఆయనను మూడు రోజుల పాటు తమ కస్టడీలో ఉంచుకుని విచారించనున్నారు.గుంటూరు జిల్లా సబ్ జైలులో రిమాండులో ఉన్న నందిగం సురేశ్ ను విచారణ నిమిత్తం తుళ్లూరు పోలీసులు తమ అదుపులోకి తీసుకున్నారు. ఆయన్ను తుళ్లూరు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. రాబోయే మూడు రోజుల పాటు లోతుగా ప్రశ్నించి, ఆయన వాంగ్మూలాన్ని నమోదు చేయనున్నారు. నందిగం సురేశ్ ను మే 18వ తేదీ సాయంత్రం తుళ్లూరు పోలీసులు అరెస్ట్ చేసి, మంగళగిరి కోర్టులో హాజరుపరిచారు. విచారణ అనంతరం, న్యాయమూర్తి ఆయనకు జూన్ 2వ తేదీ వరకు రిమాండ్ విధించారు. దీంతో పోలీసులు ఆయన్ను గుంటూరు సబ్ జైలుకు తరలించారు. ఇదిలా ఉండగా, గతంలో ఓ మహిళ హత్య కేసులో నందిగం సురేశ్ మూడు నెలల పాటు జైలు జీవితం గడిపారు. ఇటీవలే ఆయన ఆ కేసులో బెయిల్‌పై బయటకు వచ్చిన విషయం తెలిసిందే.

## చిన్నారులపై అఘాయిత్యాలు ఇంకా ఎంతకాలం?

- మొదటి పేజీ తరువాయి

ముందు నిలిచిందని ఆవేదన వ్యక్తం చేశారు.చిన్నారులపై అఘాయిత్యాలు ఇంకా ఎంతకాలం? యావత్ సమాజం తలదించుకునే ఆకృత్యానికి పాల్పడిన అటువంటి నరరూప మృగాళ్ళను కఠినంగా శిక్షించాలి అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఘటన వివరాలను అధికారుల ద్వారా తెలుసుకున్నట్లు పవన్ కల్యాణ్ తెలిపారు. "గతంలో కథువాలో ఆసిఫా అనే చిన్నారిపై జరిగిన దారుణమైన అఘాయిత్యం, హత్య ఘటన నన్ను తీవ్రంగా కలచివేసింది. అప్పుడు కూడా రోడ్డుపైకి వచ్చి పోరాటం చేశాను. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకూడదని బలంగా కోరుకున్నాను. అయినా మళ్లీ ఇలాంటి దారుణాలు జరుగుతున్నాయంటే, నిందితుల్లో చట్టం నుంచి తప్పించుకోవచ్చనే ధీమా కారణం కావొచ్చు" అని ఆయన వ్యాఖ్యానించారు.ఈ దారుణానికి పాల్పడిన కిరాతకుడిని పోలీసులు ఇప్పటికే అరెస్టు చేసి, పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి పూర్తిస్థాయి దర్యాప్తు చేస్తున్నారని పవన్ కల్యాణ్ వెల్లడించారు. నిందితుడికి అత్యంత కఠినంగా శిక్ష పడేలా చూడాలని, భవిష్యత్తులో ఇలాంటి పైశాచిక చర్యలకు పాల్పడాలంటేనే భయం పుట్టేలా చర్యలు తీసుకోవాలని న్యాయశాఖ, పోలీస్ శాఖ ఉన్నతాధికారులను, డీజీపీని, హోంశాఖ మంత్రి అనిత గారిని ఆయన కోరారు.చిన్నారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన పవన్ కల్యాణ్, నిందితులకు కఠిన శిక్ష పడేలా కూటమి ప్రభుత్వం పూర్తి బాధ్యత తీసుకుంటుందని హామీ ఇచ్చారు. చిన్నారులపై జరుగుతున్న ఇలాంటి అఘాయిత్యాలకు అడ్డుకట్ట వేయడానికి సమాజం మొత్తం మేల్కోవాల్సిన అవసరం ఉందని, దోషులకు కఠిన శిక్షలు విధించడం ద్వారానే భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలను నివారించగలమని ఆయన అభిప్రాయపడ్డారు.

## రాజ్యసభకు కమల్ హాసన్

- మొదటి పేజీ తరువాయి

వచ్చే నెల 19న ఎన్నికలు జరగనున్నాయి. ఇందులో తమిళనాడు నుంచి 6, అసోం నుంచి 2 స్థానాలు ఉన్నాయి. తమిళనాడులో ఈ స్థాయిలో డీఎంకేకు 134 మంది శాసనసభ్యులు ఉన్న నేపథ్యంలో ఆరు సీట్లలో నాలుగు డీఎంకేకు, మిగిలిన రెండు అన్నాడీఎంకేకు దక్కే అవకాశాలు ఏన్నాయి.ఈ నేపథ్యంలో బుధవారం డీఎంకే తన నలుగురు అభ్యర్థులను ప్రకటించింది. వారిలో కమల్ కూడా ఉన్నారు. మిగిలిన ముగ్గురు అభ్యర్థులు.. ప్రస్తుత రాజ్యసభ సభ్యుడు విల్సన్, ప్రఖ్యాత రచయిత సల్మా, ఎస్.ఆర్. శివలింగం.

**దీంతో కమల్ హాసన్ రాజ్యసభలో అడుగుపెట్టడం ఖాయమేనని చెప్పవచ్చు.**

2024 లోక్‌సభ ఎన్నికలలో డీఎంకే - ఎంఎన్‌ఎం మధ్య అంగీకారం

2024 లోక్‌సభ ఎన్నికల సమయంలో కమల్ హాసన్ తన పార్టీ ఎంఎన్‌ఎం ద్వారా ఇండియా కూటమికి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా డీఎంకే - ఎంఎన్‌ఎం మధ్య ఒక అంగీకారం జరిగినట్లు తమిళ మీడియా కథనాలు వెల్లడించాయి. కమల్ హాసన్‌కు 'లోక్‌సభకు పోటీ చేయాలా? లేక రాజ్యసభకు వెళ్లాలా?' అనే ఎంపికను డీఎంకే ఇచ్చినట్లు సమాచారం. చివరికి కమల్ రాజ్యసభ వైపు మొగ్గు చూపినట్లు ఆ కథనాల ప్రకారం తెలుస్తోంది.

**2018లో మక్కల్ నీది మయ్యమ్ పార్టీ స్థాపన**

కమల్ హాసన్ 2018, ఫిబ్రవరి 21న మక్కల్ నీది మయ్యమ్ అనే రాజకీయ పార్టీని స్థాపించారు. అయితే, అప్పటి నుంచి ఎంఎన్‌ఎం పార్టీ ఎన్నో ఎన్నికల్లో పాల్గొన్నప్పటికీ ఆశించిన స్థాయిలో ప్రభావం మాత్రం చూపలేకపోయింది. ఇక, 2019 లోక్‌సభ ఎన్నికల్లో ఎంఎన్‌ఎం పార్టీ పోటీ చేసినా, విజయం దక్కలేదు. అయినప్పటికీ రాష్ట్రవ్యాప్తంగా 3.72 శాతం ఓట్ల వాటా సాధించింది.

## మణిపూర్ లో వరుసగా మూడు భూకంపాలు

- మొదటి పేజీ తరువాయి

తెలిపిన వివరాల ప్రకారం, బుధవారం తెల్లవారుజా మున 1:54 గంటలకు చురాచాంద్‌పూర్ జిల్లాలో మొదటి భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత 5.2గా నమోదైంది. ఇది ఈరోజు సంభవించిన భూకంపాల్లోకెల్లా శక్తివంతమైనది.

ఆ తర్వాత, తెల్లవారుజామున 2:26 గంటలకు నోనెయ్ జిల్లాలో రెండోసారి భూమి కంపించింది. దీని తీవ్రత రిక్టర్ స్కేలుపై 2.5గా నమోదైంది. అనంతరం, ఉదయం 10:23 గంటలకు చురాచాంద్‌పూర్ జిల్లాలో మరోసారి భూమి కంపించింది. ఈసారి భూకంప తీవ్రత 3.9గా నమోదైందని జాతీయ భూకంప అధ్యయన కేంద్రం పేర్కొంది.

వరుస భూ ప్రకంపనల నేపథ్యంలో అధికారులు అప్రమత్తమయ్యారు. క్షేత్రస్థాయిలో పరిస్థితులను సమీక్షించారు. ఇప్పటివరకు అందిన సమాచారం ప్రకారం, ఈ భూకంపాల వల్ల ఎక్కడా ఎలాంటి ప్రాణ నష్టం గానీ, ఆస్తులకు నష్టం వాటిల్లినట్లుగానీ నివేదికలు అందలేదని అధికారులు స్పష్టం చేశారు. దీంతో స్థానిక ప్రజలు, అధికార యంత్రాంగం ఊరట చెందారు.

## ఖరీఫ్ పంటలకు మద్దతు ధర పెంచిన కేంద్రం

దేశవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది రైతులకు కేంద్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. 2025-26 ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్‌కు సంబంధించి 14 రకాల పంటలకు కనీస మద్దతు ధరను (ఎంఎస్‌పీ) పెంచుతూ బుధవారం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ (సీసీఈఏ) ఈ ప్రతిపాదనలకు ఆమోదముద్ర వేసింది. ఈ విషయాన్ని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు.

పెంచిన ధరల ప్రకారం, సాధారణ రకం వరి ధాన్యం కనీస మద్దతు ధర క్వింటాల్‌కు రూ. 69 పెరిగి రూ. 2,369కి చేరింది. అదే విధంగా 'ఏ' గ్రేడ్ రకం వరి ధాన్యం ధర క్వింటాల్‌కు రూ. 2,389గా నిర్ధారించారు. ఈసారి అత్యధికంగా నైజర్‌సీడ్ (ఒడిసలు) ఎంఎస్‌పీ క్వింటాల్‌కు రూ. 820 పెరిగింది. ఆ తర్వాతి స్థానాల్లో రాగి (రూ. 596), పత్తి (రూ. 589), నువ్వులు (రూ. 579) ఉన్నాయి. మొక్కజొన్న ఎంఎస్‌పీ రూ. 2,225 నుంచి రూ. 2,400కు పెరిగింది.

నూనెగింజల విషయానికొస్తే, వేరుశనగపై రూ. 480, పొద్దుతిరుగుడు విత్తనాలపై రూ. 441, సోయాబీన్‌పై రూ. 436 చొప్పున మద్దతు ధరను పెంచారు. పప్పుధాన్యాలలో కంది మద్దతు ధర రూ. 450, పెసరపప్పు రూ. 86 పెరగ్గా, మినుములకు రూ. 400 అదనంగా లభించనుంది.

రైతుల ఆదాయాన్ని పెంచడం, వ్యవసాయ రంగంలో ఇబ్బందులను తగ్గించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ నిర్ణయాలు తీసుకుందని తెలుస్తోంది. జూన్‌లో ప్రారంభమయ్యే రుతుపవనాల సాగు సీజన్‌కు ముందే ఈ ప్రకటన వెలువడటం గమనార్హం. ఇది రైతులు ఏ పంటలు వేయాలనే విషయంలో నిర్ణయం తీసుకోవడానికి దోహదపడుతుంది. మార్కెట్‌లో ధరలు పడిపోయినప్పటికీ, రైతులకు కనీస గిట్టుబాటు ధర లభించేలా ఎంఎస్‌పీ భరోసా కల్పిస్తుంది.

**వడ్డీ రాయితీ పథకం కొనసాగింపు**

కనీస మద్దతు ధరల పెంపుతో పాటు, సవరించిన వడ్డీ రాయితీ పథకాన్ని 2025-26 ఆర్థిక సంవత్సరానికి కూడా కొనసాగించాలని కేంద్ర కేబినెట్ నిర్ణయించింది. ఈ పథకం కింద రైతులకు ఇచ్చే స్వల్పకాలిక రుణాలపై ప్రస్తుతం ఉన్న 1.5% వడ్డీ రాయితీ యథాతథంగా కొనసాగుతుంది.

కిసాన్ క్రెడిట్ కార్డ్ (కేసీసీ) ద్వారా రైతులకు సులభంగా రుణాలు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోంది.

దీని కింద రైతులు రూ. 3 లక్షల వరకు స్వల్పకాలిక రుణాలను 7% వడ్డీకే పొందవచ్చు. ఇందులో 1.5% ప్రభుత్వం రాయితీగా భరిస్తుంది. దీంతో రుణాలిచ్చే బ్యాంకులకు, సంస్థలకు భారం తగ్గుతుంది. అంతేకాకుండా, తీసుకున్న రుణాలను సకాలంలో తిరిగి చెల్లించే రైతులకు అదనంగా 3% ప్రోత్సాహక రాయితీ లభిస్తుంది. దీనివల్ల రైతులకు కేవలం 4% వడ్డీకే రుణం అందుబాటులోకి వస్తుంది. పశుసంవర్ధక లేదా మత్స్య పరిశ్రమ కోసం రుణాలు తీసుకునే వారికి రూ. 2 లక్షల వరకు ఈ ప్రయోజనం వర్తిస్తుంది.

## ఏపీలో పూర్తిగా విస్తరించిన నైరుతి రుతుపవనాలు

- మొదటి పేజీ తరువాయి

ఈ పవనాలు రాష్ట్రమంతటా ఆవరించాయి. మే 26న రాయలసీమలోకి ప్రవేశించిన నైరుతి, ఈరోజు (మే 28) నాటికి ఆంధ్రప్రదేశ్ మొత్తం విస్తరించినట్టు రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ అధికారికంగా వెల్లడించింది. సాధారణంగా జూన్ 4వ తేదీ ప్రాంతంలో రాష్ట్రంలోకి ప్రవేశించే రుతుపవనాలు ఈసారి తొమ్మిది రోజులు ముందుగానే పలకరించడం విశేషం. 2009 సంవత్సరం తర్వాత ఇంత త్వరగా రుతుపవనాలు రావడం ఇదే తొలిసారని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. అరేబియా సముద్రంలోని వాతావరణ పరిణామాలు, భూమధ్యరేఖ మీదుగా వీస్తున్న గాలులు బలపడటమే ఈ ముందస్తు రుతుపవనాలకు కారణమని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) విశ్లేషిస్తోంది. దేశవ్యాప్తంగా కూడా 2025లో రుతుపవనాల కదలిక వేగంగా ఉందని అధికారులు తెలిపారు. ఈ సకాల వర్షాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యవసాయ ఆధారిత ఆర్థిక వ్యవస్థకు ఈ వర్షాలు అత్యంత కీలకమని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే పలుచోట్ల రైతులు వరి నారు నాటుతున్న చిత్రాలు సోషల్ మీడియాలో కనిపిస్తుండటం, వ్యవసాయ వర్గాల్లో నెలకొన్న కొత్త ఉత్సాహానికి నిదర్శనంగా నిలుస్తోంది. రానున్న రోజుల్లో ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం। మన్యం। విజయనగరం। విశాఖపట్నం। అనకాపల్లి। అల్లూరి జిల్లా

## మహానాడులో కేంద్ర పౌర విమానాల శాఖ మంత్రి కింజరాపు రామ్ మోహన్ నాయుడుతో రాష్ట్ర హౌసింగ్ బోర్డ్ చైర్మన్ బత్తుల



**చోడవరం పెన్ పవర్ మే 28:** తెలుగుదేశం పార్టీ కడప మహానాడు కార్యక్రమంలో 2వ రోజు కేంద్ర పౌర విమాన శాఖ మంత్రివర్యులు అండ్ శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యులు శ్రీ కింజరాపు రామ్మోహన్ నాయుడు మరియు ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధులు, నాయకులతో కలిసి పాల్గొన్న రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు

## గిరిజనులకు అన్యాయం జరిగితే ఉపేక్షించను



జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్

**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్త వీధి,పెన్ పవర్,మే 28:** గిరిజనులకు అన్యాయం జరిగితే ఉపేక్షించబోనని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ హెచ్చరించారు. బుధవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లా విజిలెన్సు మరియు మానిటరింగ్ కమిటి సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అట్రాసిటి కింద నమోదు అయిన కేసులకు త్వరితగతిన పరిష్కార చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గిరిజనుల ఆస్తుల ధ్వంసం, మోసం చేయడం, భౌతిక దాడులు లాంటి చర్యలపై నిఘా పెట్టాలని,అటువంటి ఫిర్యాదులపై వెంటనే స్పందించాలని ఆదేశించారు. గత ఐదు నెలల్లో పిజిఆర్ఎస్ కి భూ ఆక్రమణలు, అట్రాసిటికి సంబంధించి అనేక కేసులు వస్తున్నప్పటికీ పోలీస్ స్టేషన్లలో ఎందుకు ఫైల్ కావడం లేదని ఆరా తీసారు. ఎస్సి, ఎస్టి చట్టాలు, వాటి వినియోగం, భూ ఆక్రమణలు, అట్రాసిటి, దౌర్జన్యాలు తదితర కేసులకు సంబంధించి గిరిజనులకు పూర్తి అవగాహన కల్పించాలని, పోలీసు శాఖ అధికారులు కూడా అవగాహన పొందాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశానికి కొంతమంది ఎస్ డి పి ఓలు హాజరు కాని విషయం గుర్తించిన కలెక్టర్ హాజరు కానీ ఎస్డిపిఓ లకు షో కాజ్ నోటీస్ జారీ చేయాలని ఆదేశించారు. ప్రతి నెలలో ఒకసారి సివిల్ రైట్స్ డే నిర్వహించి గిరిజన ప్రజలకు పిఓఎ చట్టం పై అవగాహన కల్పించాలన్నారు. ప్రతి నేలా ఆఖరి శనివారం ప్రభుత్వ భూముల ఆక్రమనలు,వాటర్ బాడీలపై ప్రత్యేక దృష్టి సారించి అన్యాక్రాంతం కాకుండా చూడాలన్నారు. సమావేశానికి సరైన పూర్తి సమాచారం లేకుండా హాజరవడం, కొంతమంది అధికారులు గైర్హాజర్ ఆవడం పట్ల అసహనం వ్యక్త పరిచిన కలెక్టర్ జిల్లా స్థాయి సమావేశానికి ముందుగానే సబ్ డివిజన్ స్థాయి సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు. భూ ఆక్రమణలకు సంబంధించి ఎఫ్ఐఆర్ నమోదు చేయకుండా స్థానికంగా రాజీ చేయటానికి ఉపక్రమిస్తే క్రమ శిక్షణా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో అరకు శాసన సభ్యులు రేగం మత్స్యలింగం, సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్, డిఆర్ఓ కె. పద్మలత, అదనపు ఎస్పీ ధీరజ్, గిరిజన సంక్షేమ డిడి ఎల్ రజని, డిఇఓ పి. బ్రహ్మాజీ రావు, కార్మిక శాఖ అధికారి టి సుజాత, కన్వీనర్ మరియు సాంఘిక సంక్షేమ అధికారి జి. జనార్ధన రావు, అనధికార సభ్యులు చెండా లోహితాసుడు,వంతల దేవదాసు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు

### పలువురికి దుస్తులు పంపిణీ చేసిన ఎంపీటీసీ నాగమణి



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, మే 28:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలంలో గూడెం కొత్త వీధి ఎంపీటీసీ పసుపులేటి నాగమణి ఉమ్మడి విశాఖ జిల్లా మాజీ టిడిపి కార్యదర్శి ముక్కలి మహేష్ ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు స్వర్గీయ నందమూరి తారక రామారావు 102 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఎంపీటీసీ పసుపులేటి నాగమణి ఆధ్వర్యంలో పలువురికి వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వర్గీయ ఎన్టీ రామారావు సేవలు కొనియాడ దగినవని, ఆయన అత్యంత క్రమశిక్షణ కలిగిన జీవితంతో ఉత్తమ స్థానాలకు చేరుకున్నారని, రాష్ట్ర ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేసుకున్నారని పేర్కొన్నారు. ఉద్యోగ కళ రాజకీయ రంగాలలో తనదైన ముద్ర వేసుకొని ఘన కీర్తిని సొంతం చేసుకున్నారన్నారు. 1994లో కిలో బియ్యం రెండు రూపాయలు, సంపూర్ణ మధ్యపానం నిషేధం వంటి హామీలు ఇవ్వటమే కాకుండా ఆచరణలో పెట్టి ప్రజల హృదయాలను గెలుచుకున్నారన్నారు. విశ్వవిఖ్యాత నటసార్వభౌముడిగా బిరుదంకితుడైన రామారావు తన 44 ఏళ్ల సినీ జీవితంలో జానపద సాంఘిక పౌరాణిక చరిత్రాత్మిక చిత్రాలు చేశారని తెలిపారు. పేదలకు కూడు గూడు కల్పించటమే ప్రధాన లక్ష్యంగా పరిపాలించారని ఆయన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి గుంట బుజ్జి బాబు, జీకే వీధి గ్రామ కమిటీ అధ్యక్షులు కొర్ర రాంబాబు,టీడీపి నాయకులు వండలం బాలయ్య, సూరిబాబు,సింహాద్రి, కొండబాబు,జనసేన నాయకులు గడుతూరి పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సినీ, రాజకీయ రంగాలలో చెరగని ముద్ర వేసిన నందమూరి తారక రామారావు





అట్టహాసంగా మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ జయంతి వేడుకలు

బీచ్ రోడ్, కలెక్టరేట్లో జరిగిన కార్యక్రమాల్లో నివాళులర్పించిన జిల్లా కలెక్టర్

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్ విశాఖపట్టణం, మే 28** :ఆంధ్రప్రదేశ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నంద మూరి తారకరామారావు జయంతి వేడుకలు బుధవారం జిల్లాలో అట్టహాసంగా జరిగాయి. రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ప్రభుత్వ కార్యాలయాల్లో, పబ్లిక్ ప్రదేశాల్లో వేడుకలను జిల్లా యంత్రాంగం అధికారికంగా నిర్వహించింది. దీనిలో భాగంగా ఆర్కే బీచ్ లో ఉన్న స్వర్గీ య ఎన్టీఆర్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. అనంతరం కలెక్టరేట్ మీటింగు హాలులో జరిగిన ప్రత్యేక కార్యక్రమం లో భాగస్వా మ్యమై ఎన్టీఆర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్, ఇతర అధికారులు ఎన్టీఆర్ కు నివాళులర్పించారు. వివిధ పాఠశాలల నుంచి వచ్చిన చిన్నారులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. గీతాలాపన చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి ఎన్.టి. రామారావు సేవలను కొనియాడారు. ఆయన అత్యంత క్రమశిక్షణ కలిగి జీవితంలో ఉత్తమ స్థానాలకు చేరుకున్నారని, రాష్ట్ర ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేసుకున్నారని పేర్కొన్నారు. ఉద్యోగ, కళా, రాజకీయ రంగాల్లో తనదైన ముద్ర వేసి ఘన కీర్తిని సొంతం చేసుకున్నారన్నారు. అనేక పౌరాణిక, జానపద, సాంఘిక చిత్రాలలో వైవి ధ్యభరితమైన పాత్రలెన్నో పోషించి మెప్పించా రని, రాముడు, కృష్ణుడు వంటి పౌరాణిక పాత్రలతో తెలుగు వారి హృదయాలలో శాశ్వతంగా, ఆరాధ్య దైవంగా నిలచిపోయారని పేర్కొన్నారు. 1994లో కిలో బియ్యం రెండు రూపాయలు, సంపూర్ణ మద్య నిషేధం, వంటి హామీలు ఇవ్వటమే కాకుండా ఆచరణలో పెట్టి ప్రజల హృదయాలను గెలుచుకున్నారన్నారు. ముప్పైమూడేళ్ళ తెర జీవితంలోను, పదమూ డేళ్ళ రాజకీయ జీవితంలోను నాయకుడిగా వెలిగిన ఎన్టీఆర్ చిరస్మరణీయులని, ఒక్క మాటలో చెప్పాలంటే ఆయన ఒక వ్యక్తి కాదు. శక్తి.మనందరికీ స్ఫూర్తి అని కలెక్టర్ అన్నారు. విశ్వ విఖ్యాత నటసార్వ భౌముడుగా బిరుదాంకితుడైన రామారావు, తన 44 ఏళ్ళ సినిమా జీవితంలో 13 చారిత్రికా లు, 55 జానపద, 186 సాంఘిక, 44 పౌరాణిక చిత్రాలు చేసారని గుర్తు చేశారు. ఆయన సేవలను గుర్తించి 1968లో భారత ప్రభుత్వం పద్మశ్రీ, 1978లో ఆంధ్రా విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేటు అందించింద ని గుర్తు చేశారు. సినీ, రాజకీయ రంగాలలో చెరగని ముద్ర వేసిన నందమూరి తారక రామారావు శత జయంతి సందర్భంగా రాష్ట్రపతి చేతుల మీదుగా ఎన్.టి.ఆర్ 100 రూపాయల స్మారక నాణేన్ని 2023 ఆగస్టు 28న విడుదల చేసినట్లు వివరించారు. పట్టుదలకూ, క్రమశిక్షణకు మారుపేరైన అలాంటి వ్యక్తి అడుగు జాడల్లో మనమంతా నడవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.

ఈ కార్యక్రమాల్లో జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్, ప్రత్యేక ఉపకలెక్టర్లు మధు సూదన రావు, శేషశైలజ, సీఎంవో నరేష్ కుమార్, పలువురు జోనల్ కమిషనర్లు, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్రను పర్యాటక రంగంలో అభివృద్ధి చేసే దిశగా చంద్రబాబు



● కడప మహానాడు వేదిక పై ఎం.పీ భరత్ ప్రసంగం:




**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం మే 28** :కమ్యూనిజం లేదు నక్సలిజం లేదు ఉన్నదంతా టూరిజమే అన్న చంద్రబాబు మాటలు నేడు నిజం అయ్యాయి. విమర్శించిన నేతలే నేడు చంద్రబాబు పాలనను పొగుడుతున్నారు కడప లో మూడు రోజుల ఆతిథ్యం ఎలా ఉంటుందో అనుకున్నా. నా మిత్రుడి ఇంట్లో మూడు రోజు లు ఉన్నా. నన్నారీ షర్బత్ ఇచ్చారు, కారం దోష తినిపించారు,హిందీ యాక్టర్ ప్రియాంక చోప్రా, ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో యాక్టర్ గా పనిచేస్తున్నారు ఆ ప్రయాణంలో విశాఖ ఎయిర్ పోర్ట్ వద్ద ఓ సిగ్నల్ వద్ద ఓ మహిళ జామకా యలు అమ్ముతుంది,జామకాయలకు రూ.150 అంటే రూ.200 ఇచ్చింది. రూ.50 ఉంచుకోమం టే వద్దని చెప్పింది ఆ మహిళ,ఇంకో రెండు జా మకాయలు ఆ కొన్న మహిళకు వెళ్లి ఇచ్చింది. ఇది కదా తెలుగు వారి ఆత్మగౌరవం అని అనిపించింది. అమెరికాలో మా అబ్బాయితో టూర్ కి వెళ్లా..ఒక ట్యాక్సీ డ్రైవర్ హోటల్ కు తీసుకెళ్లారు. ఆ 15 నిమిషాల ప్రయాణంలో ఒక ఆఫ్రికా దేశం నుంచి బానిసలుగా వచ్చి ప్రధాని ఎలా అయ్యారో నాకు వివరించారు, పర్యాటకం లో కొన్ని విషయాలు జీవితాంతం మనల్ని తీసుకెళ్తాయి కడప గండికోట దేశంలో పెద్దగా ఎవరికి తెలియదు. ఇలాంటి ప్రాంతాలను అభివృద్ధి చేయాలని చంద్రబాబు చూస్తున్నారు

10 ఉద్యోగాల్లో ఒక ఉద్యోగం టూరిజంలో ఉంటుంది,హైదరాబాద్ లో టూరిజం డెవలప్ మెంట్ కు చంద్రబాబు చాలా చేశారు. క్లీన్ హైదరాబాద్ కార్యక్రమం తీసుకొచ్చారు. నేడు స్వచ్ఛ మహానాడు ద్వారా ఇక్కడ తిన్న వస్తువులను క్లీన్ చేస్తున్నారు,2014 %-% 19 9 కోట్ల నుంచి 23 కోట్ల మంది టూరిస్టులు ఏపీకి వచ్చారు. ఆ సమయంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశాం,2019 లో అరకు కాఫీ అరకు డ్రగ్స్ అయింది. రుషికొండను బోడి గుండు చేయడం బాధకారం. ఇలాంటివి చాలా జరిగాయి,బోటు టూరిజం ఆపేశారు, విశాఖ ఉత్సవ్ లాంటి పండగలు ఆపేశారుకశ్మీర్ లో టూరిస్టులపై టెర్రరిస్ట్ అటాక్ జరిగింది.మన రాష్ట్రంలో వైసీపీ ఉగ్రవాదులు టూరిజంలో ఆర్థిక విధ్వంసం చేశారు,రూ.500 కోట్లతో రుషికొండలో బంగళా కట్టి విధ్వంసం చేశారు

నేడు చంద్రబాబు మళ్లీ అరకు కాఫీకి ప్రత్యేకత తెచ్చారు,వైజాగ్ కు ఒక క్రూయిజ్ వచ్చింది. అండమాన్ కు కూడా వెళ్తుందని అనుకుంటు న్నాను,పర్యాటకాన్ని అభివృద్ధి చేయడానికి, ఆంధ్రప్రదేశ్ ను అంతర్జాతీయంగా ప్రమోట్ చేయడం, విదేశీ పర్యటకులను ఆకర్షించేలా పర్యాటక రంగంలో నూతన ప్రణాళికలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టారు. రాబోయే ఐదేళ్ల కాలంలో టూరిజంలో పెట్టుబడులు సాధించి అభివృద్ధి చేయడమే లక్ష్యంగా టూరిజం పాలసీని ప్రవేశపెట్టి... పర్యాటక రంగంలో 2 లక్షల ఉద్యోగాలు సృష్టించే దిశగా అడుగులు వేస్తున్న కూటమి ప్రభుత్వాన్ని మహానాడు వేదికగా అభినదిస్తున్నాం. అటు రాయలసీమ, ఉత్తరాంధ్రను పర్యాటక రంగంలో అభివృద్ధి చేసే దిశగా చంద్రబాబు పనిచేస్తున్నారు.

## దొంగతనం జరిగిన 6 బైకులు స్వాధీనం చేసిన చింతపల్లి పోలీస్





### ఇద్దరు ముద్దాయిలు అరెస్టు

### ఎస్సై వి వెంకటేశ్వరరావు

**చింతపల్లి పెన్ పవర్ మే 28 :-** చింతపల్లి పోలీస్ స్టేషన్ లో ఈరోజు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసిన చింతపల్లి పోలీస్ శాఖవారు చింతపల్లిలోచోరీకి గురైన 6బైకులు స్వాధీనం గత నెలలో బైకులు దొంగతనం జరిగిందని చింతపల్లికి చెందిమరికొందరు వ్యక్తులు ఫిర్యాదు మేరకు ఎస్సై వెంకటేశ్వరరావుగాలింపుచేశారు. 27వతేదీమ ంగళవారం చింతపల్లి డిగ్రీకళాశాలదగ్గరలో వాహనాలుతనిఖీచేయగాఅనుమానాస్పదంగా బైక్ సి బుక్కులు, ఆధార్ కార్డులు చూపించమనివాహనచోధకులను అడిగారు,ఇందులో భాగంగా పల్సర్ బైకులు పట్టుబడ్డాయి,చోరీకి పాల్పడిన వారుగతంలోపాడేరు,జిమాడుగులు, చింతపల్లి పోలీస్ స్టేషన్ కేసులుఉన్నాయన్నారు,%ూ%1 ముద్దాయి ఆరు కేసులు

%ూ%2 ముద్దాయి మూడు కేసులు ఉన్నాయన్నారు,ముద్దాయిలను అరెస్టు చేసిచింతపల్లి కోర్టుకుహాజరుపరుస్తున్నామని ఎస్సై వెంకటేశ్వరరావు తెలిపారు.

# గర్భిణికి అకాల ప్రసవం - మార్గమధ్యలో మానవత్వాన్ని చాటిన వైద్య సిబ్బంది

## జర్రెల పంచాయతీలో యోగాంధ్ర కార్యక్రమం ఘనంగా నిర్వహణ




**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,మే 28:**అల్లూరి సీతారామ రాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం జర్రెల పంచాయతీలో బుధవారం రోజున యోగాంధ్ర కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం పంచాయతీ సర్పంచ్ నాగరాజు మరియు సెక్రటరీ ఆధ్వర్యంలో జరగగా, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. జనసేన పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పొత్తూరు విష్ణుమూర్తి పాల్గొని మాట్లాడారు.ఆయన మాట్లాడుతూ,అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్రవ్యాప్తంగా కూటమి ప్రభుత్వం నెలరోజుల పాటు యోగా ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తోందని తెలిపారు.మే 21 నుంచి జూన్ 21 వరకు యోగా ప్రదర్శనలు, పోటీలు, శిక్షణా శిబిరాలు నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు.చారిత్రక ప్రాంతాల్లో యోగాభ్యాసంపై ప్రజలలో అవగాహన పెంపొందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. యోగా వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగవుతుందనీ, కండరాలు, చర్మం, కీలనొప్పులు, రక్త ప్రసరణ, శ్వాసక్రియ సమస్యల పరిష్కారానికి తోడ్పడుతుందనీ, నిద్ర మెరుగవుతుందనీ, ఒత్తిడి తగ్గుతుందని వివరించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ విరోజు నాగరాజు,ఎంపీటీసీ అడపా లోవ కుమారి, సెక్రటరీ ఎం. శ్రీదేవి సచివాలయ సిబ్బంది, కూటమి నాయకులు, వార్డు సభ్యులు, పెసా కమిటీ సభ్యులు, డ్వాక్రా గ్రూపుల మహిళలు, ఆశ వర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## శిరగం పంచాయతీ రోడ్డు మరమ్మతుకు మోక్షం ఎప్పుడో.

- పట్టించుకోని పాలకులు , అధికారులు వాహనదారులకు తప్పని ఇక్కట్లు





**అరకులో పెన్ పవర్ 28**: మారుమూల ప్రాంతమైన శిరగం పంచాయతీ కేంద్రానికి వెళ్లే రోడ్డు పూర్తిగా దెబ్బతిని అధ్వానంగా తయారవ్వడంతో వాహనదారులు అనేక అగచాట్లు పడుతున్నారు.ఈ రోడ్డుపై ప్రయాణించాలంటే అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని ప్రయాణించాల్సిన దుస్థితి.కంకర రాళ్లు తేలి గుంతలు ఏర్పడటంతో ఈ రోడ్డు విస్మయానికి గురిచేస్తోంది.దీంతో పంచాయతీ వాసులు , వాహనదారులకు ఇక్కట్లు తప్పడం లేదు.రోడ్డు మరమ్మతులు చేపట్టాలని ప్రజా ప్రతినిధులు , సంబంధిత అధికారులు వద్ద పలుమార్లు మొరపెట్టుకున్నా ఫలితం లేదని పంచాయతీ ప్రజలు ఆరోపిస్తున్నారు.కోడిపుంజు వలస గ్రామం నుంచి మొదలుకొని శిరగం పంచాయతీకి వెళ్లే రోడ్డు అభివృద్ధి పట్ల తీవ్రమైన నిర్లక్ష్యం ప్రదర్శింపబడుతుంది.గత ఎనిమిదేళ్లు గా ఈ రోడ్డు మరమ్మత్తులకు నోచుకోక ఇదే పరిస్థితి కొనసాగుతుందని ఆవేదన వ్యక్తం పరుస్తున్నారు.ప్రభుత్వాలు పాలకులు , అధికారులు మారుతున్న రోడ్డు దుస్థితి మాత్రం మారడం లేదని వాపోతున్నారు.కంకర రాళ్లు తేలి గుంతలు పడిన రోడ్డు పై నిత్యం రాకపోకలు సాగిస్తున్నామని కొన్ని సమయం లో ప్రమాదాలు సంభవించి హాస్పటల్ పాలౌతున్నామని ఆందోళన చెందుతున్నారు.అలాగే వాహనాలు సైతం మెకానిక్ షెడ్లకు పరిమితమౌతున్నాయని గగ్గోలు పెడుతున్నారు.అనారోగ్యం పడిన వ్యాధిగ్రస్తులు , గర్భిణులు భాధలు వర్ణనాతీతం వారి కోసం అంబులెన్స్ వాహనాలకు ఫోన్ చేసిన రోడ్డు బాగులేని కారణంగా సకాలంలో రాలేని పరిస్థితి.ట్రాక్టర్లు , ఇతర వాహనాలపై వ్యవసాయ ఉత్పత్తుల్ని తీసుకొని వెళ్లలేక పోతున్నా మంటూ విచారం వ్యక్తం చేస్తున్నారు.రోడ్డు వేసి సుమారు 17 యేళ్లు కావస్తోందని ఇప్పటికి కనీసం ఒక్కసారైనా రోడ్డు మరమ్మతు చేపట్టలేదని అంటున్నారు.కూటమి ప్రభుత్వం స్పందించి రోడ్డు మరమ్మతులు చేపట్టాలని పంచాయతీ వాసులు , వాహనదారులు కోరుతున్నారు.

## విశాఖ టిడిపి కార్యాలయంలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి



**విశాఖ దక్షిణం, పెన్ పవర్,మే 28** :స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా బుధవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి , విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి పుచ్చ విజయ్ కుమార్, ఉత్తరం నియోజకవర్గం నాయ కులు వెల్లంకి భరత్ , నక్క కనకరాజు, పి జయరాజ్ జాన్, నడిగట్ల శంకర్రావు, పీవీ వసంతరావు , వానపల్లి ఫణి గాయత్రీ కుమారి, మున్న%శీ% బాలాజీ , గొర్లి నాగమణి ,జఫ్ రూల్లా, మోర్తా రాజారావు , పి శ్రీనివాసరావు, శ్రీదేవి , అప్పలరాజు నాయకులు తదితరలు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేయడం జరిగింది.







**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,మే 28:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం బొడ్డగొయ్యి గ్రామానికి చెందిన గర్భిణి కొర్ర లలితకు ప్రయాణంలో ఉన్నపుడు ఆకస్మికంగా ప్రసవ నొప్పులు రావడంతో, వెంటనే స్పందించిన డాక్టర్ అచ్యుత్ మరియు పి.హెచ్.ఎన్ ద్వారక భాయ్ తమ సేవా దాతృత్వాన్ని,మానవత్వాన్ని చాటారు.బుధవారం డాక్టర్ సిబ్బందితో కలసి ఎర్రగడ్డ గ్రామ వైద్య శిబిరం (క్యాంప్)కువెళ్లి వెళుతుండగా, మార్గమధ్యంలో ఈ సమాచారం అందుకున్న వెంటనే అంబులెన్సును ఆపి, ఈతరోబ్బలు జంక్షన్ నుండి సుమారు 6 కిలోమీటర్ల దూరంలో ఉన్న బొడ్డగొయ్యి గ్రామానికి కాలినడకన వెళ్లారు. అక్కడ గర్భిణిని తీసుకుని వస్తుండగా మార్గంలోనే నొప్పులు తీవ్రమయ్యాయి. పరిస్థితిని అంచనా వేసిన డాక్టర్ అచ్యుత్ పి.హెచ్.ఎన్ ద్వారక భాయ్ సహాయంతో మార్గంలోనే ప్రసవం చేయించారు.వైద్య సహాయంతో ఆమెకు, పుట్టిన పాపకు ప్రాథమిక చికిత్స అందించి, అనంతరం అంబులెన్సులో జీకే వీధి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు.తల్లి,బిడ్డ ఇద్దరూ క్షేమంగా ఉన్నారు.అక్కడే బిడ్డకు అవసరమైన టీకాలు కూడా డాక్టర్ అచ్యుత్ వేసి, తగిన వైద్యం అందించారు.ఈ సేవా కార్యక్రమంలో డాక్టర్ అచ్యుత్,పి.హెచ్.ఎన్ ద్వారక భాయ్,ఫీల్డ్ సిబ్బంది, అంబులెన్సు డ్రైవర్ కిషోర్ ముఖ్య పాత్ర పోషించారు. మానవతా వైద్య సేవకు ఇది ఒక ఉదాహరణగా నిలిచింది.

## యంత్రాలు కొనడంలో యమాజోరు...!





- కోనేసి మూల పడేయటం సర్వసాధారణం
- పప్పు యంత్రాల్లా మూలపడేయకుండా
- జీడిపిక్కల ఫ్యాక్టరీ యంత్రాలు వినియోగంలోకి తేవాలి..
- సీజన్ ఆఖరిలో అరకొర జీడిపిక్కలు కొనుగోలు
- ఏఎంసీ ప్రాంగణంలో జీడిపిక్కల ఫ్యాక్టరీ ఏర్పాటు పనులను పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు..

**కురుపాం / పార్వతీపురం:పెన్ పవర్, మే -28.** పార్వతీపురం ఐటిడిఏ నిధులతో గత కొంతకాలంగా యంత్రాలను మాత్రం మహా జోరుగా కొంటున్నారని భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎద్దేవా చేశారు. బుధవారం

కాంగ్రెస్ పార్టీ ఓబీసీ పార్వతీపురం మన్యం జిల్లా చైర్మన్ వంగల దాలి నాయుడు, మండల అధ్యక్షులు తీళ్ళ గౌరీ శంకరరావు, తదితరులు పార్వతీపురంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రాంగణంలో ఏర్పాటు చేయ తలపెట్టిన జీడి పిక్కల ఫ్యాక్టరీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంతా సరి సంత... అన్న మాదిరిగా పార్వతీపురం మన్యం జిల్లా అధికారులు జీడిపిక్కల సీజన్ అంతా అయిపోయాక ఇప్పుడు ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాట్లకు యంత్రాలు తెప్పించడం, వాటి కోసం సీజన్ ఆఖరిలో అరకొర జీడిపెక్కలు కొనుగోలు చేయటం అంతా హాస్యాస్పదంగా ఉందని ఆరోపించారు. జీడి ప్రాసెసింగ్ యూనిట్ కి సంబంధించి యంత్రాలను కొనుగోలు చేయటం సంతోషకరమన్నారు. అయితే గతంలో కొన్ని మూలన పడేసిన పప్పు యంత్రాల్లో కాకుండా... వీటినైనా వినియోగంలోకి తేవాలన్నారు. లక్షలాది రూపాయల గిరిజనాభివృద్ధి సొమ్మును వృధా చేయటం సరికాదన్నారు. అధికారులు యంత్రాలను కొనుగోలు చేయటంలో చూపించిన జోరు, శ్రద్ధ వాటి వినియోగంలో చూపించకపోవడం బాధాకరమన్నారు. పార్వతీపురం మన్యం జిల్లాలో సుమారుగా 74 వేల ఎకరాల జీడి తోటలు ఉన్నాయి. అంచనాల ప్రకారం 15 ఏళ్ళు దాటిన చెట్టుకు నాలుగు కిలోలు దిగుబడి అనుకుంటే, ఎకరాకు 70 చెట్లు దిగుబడినిస్తే మొత్తం 23 వేల కిలోల పై చిలుకు జీడి పిక్కల దిగుబడి ఏటా వచ్చే అవకాశం ఉంది. ఆయా జీడి పిక్కలను రైతులు, ముఖ్యంగా గిరిజన రైతులు దళారులకు అమ్ముకొని నష్టపోతున్నారు. ఇంతవరకు అధికారులు ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు ఆలోచన చేయకపోవడం బాధాకరం. ఇప్పుడు సీజన్ అయిపోయాక ఏర్పాటుకు సన్నాహాలు చేయటం అధికారులు పనితీరుకు నిదర్శనం. సీజన్ ఆఖరిలో జీడిపిక్కలు కొనుగోలు ప్రారంభించి సుమారు 30 నుండి 40 టన్నులు మాత్రమే కొనుగోలు చేసినట్లు సమాచారం. ప్రాసెసింగ్ యూనిట్ కు ఆ పిక్కలు ఏ మేరకు సరిపోతాయో అధికారులకే తెలియాలి. లేదా అధికారులు దళారుల వద్ద జీడిపిక్కులు కొనుగోలు చేస్తారా...? అలా కొనుగోలు చేస్తే తక్కువ ధరకు వస్తాయా...? అనే అనుమానాలు కలుగుతున్నాయన్నారు. గతంలో కూడా గిరి వెలుగు అధికారులు పాడేరు నుండి అధిక ధరకు పసుపు కొనుగోలు కొనుగోలు చేసి తెచ్చిన సందర్భాలు కూడా లేకపోలేదన్నారు. అలా ఇప్పుడు చేయకుండా ఉండాలన్నారు. అధికారుల ఆలోచనలు అనాలోచితంగా ఉన్నాయన్నారు.

ఇప్పటికీ ప్రాసెసింగ్ యూనిట్ ప్రారంభించే పనులు పూర్తికాని పక్షంలో ఏర్పాటు ఇంకెప్పుడు జరుగుతుందన్నారు. సుమారు ఫిబ్రవరి నాటికి జీడిపెక్కడ దిగుబడి ఆరంభమవుతున్నప్పటికీ ఏప్రిల్ మే నెలల్లో జీడిపిక్కలు కొనుగోలు చేయడం పట్ల అధికారుల అలసత్వం తేటతెల్లమవుతుందన్నారు. జిల్లాలో సుమారు 84 వేల ఎకరాల జీడి తోటలు సాగుతున్నప్పటికీ వాటి నుండి వచ్చే పిక్కలు దాదాపు దళారులే కొనుగోలు చేస్తున్నారన్నారు. ప్రభుత్వం కనీసం వాటిని కొనుగోలు చేసే ప్రయత్నం చేయకపోవడం బాధాకరమన్నారు. ఇన్నాళ్లుగా గిరిజన రైతులు పండించే జీడి పిక్కలు దళారులకే పంట పండుతోందన్నారు. ఈ ఏడాది అతి తక్కువుగా 1385 క్వింటాళ్లు జీడి పిక్కల కొనుగోలు లక్ష్యంగా నిర్ణయించి, సుమారు 40 టన్నులు కొనుగోలు చేయటం ఎంతవరకు సమంజసమన్నారు. మొక్కుబడిగా కొనుగోలు చేసి కాగితాలపై అంకెలు చూపించరాదన్నారు. ఐటీడీఏ ఆధ్వర్యంలో జీడి పిక్కలు, చింతపండు తదితర వాటి కొనుగోలు అంతా మభ్యపెట్టడమే జరుగుతుందని ఆరోపించారు. సమయపాలన లేకుండా కొనుగోలు ప్రారంభించడం బాధాకరమన్నారు. ఇప్పుడు జీడి పిక్కల సీజన్ దాదాపు అయిపోయిందన్నారు . ఇప్పటికే దాదాపు 90% పిక్కలు దళారుల వద్దకు చేరాయన్నారు. మొక్కుబడిగా గిరిజనులను మభ్య పెట్టేందుకే ఈ చర్యలు అన్నారు. అలాగే దళారులు కిలో జీడి పిక్కలు రకాన్ని చూడకుండా రూ.155 నుండి రూ.160లు వరకు కొనుగోలు చేస్తే అందులో తేమశాతం, ఏ బి గ్రేడులంటూ రైతులకు నిబంధనలు పెట్టి అధికారులు కొనుగోలు చేయటం రైతులను ఇబ్బంది పెట్టడం జరిగిందన్నారు. ఆ నిబంధనలు చూసిన రైతులు నిబంధనలు లేని దళారులకే దాదాపు జీడిపెక్కులను అమ్మకాలు చేశారన్నారు . నాణ్యమైన ఏ బి గ్రేడ్ పిక్కలు కావాలంటే పంట పూత సమయంలోనే రైతుకు అవగాహన కల్పించి, అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. ఐటీడీఏ అధికారుల నిర్లక్ష్యం వల్ల గిరిజన జీడి రైతులు నష్టపోతున్నారన్నారు. తదనుగుణంగా వీడీవీకేలు తన లక్ష్యాన్ని చేరలేకపోతున్నాయన్నారు. తక్షణమే పాలకులు, ఉన్నతాధికారులు స్పందించి పప్పు యంత్రాల్లా, మూలన పడేయకుండా, జీడి పిక్కల యంత్రాలను వినియోగంలోకి తీసుకొచ్చి జీడిపిక్కల పరిశ్రమను ఏర్పాటు చేయాలని కోరారు.

## వాడవాడల మహనీయుని 102 జయంతి వేడుకలు

- 13 వ వార్డు కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం





**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, విశాఖపట్నం మే 28:** జీవీఎంసీ 13వ వార్డు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 102 వ జయంతి వేడుకలు వార్డు కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

బుధవారం వెర్నీదుర్గ నగర్ వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం వార్డు కార్యాలయం వద్ద భారీ అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తూర్పు నియోజకవర్గ శాసనసభ్యుని కుమారులు టిడిపి యువ నాయకులు వెలగపూడి ప్రతాపరుద్ర ముఖ్యఅతిథిగా పాల్గొని ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి కేక్ కట్ చేసి అనంతరం నిర్వహించిన అన్నసమారాధన కార్యక్రమాన్ని ఆయన స్థానిక కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ మరియు 18 వ వార్డు కార్పొరేటర్ గొలగాని మంగవేణి పోలరావు.లతో కలిసి ప్రారంభించారు. రామకృష్ణాపురం శ్రీకృష్ణాపురం పైనాపిల్ కాలనీ జె ఎన్ ఎన్ యు ఆర్ ఎమ్ కాలనీలలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమాలలో క్లస్టర్ ఇంచార్జి తురకపూడి బాలస్వామి. కనకల శ్రీను.ఏడువాక సన్యాసిరావు. ట్రావెల్ రాజు. గోపి కృష్ణ రాధమ్మ లక్ష్మి. ఎన్టీఆర్ అభిమానులు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. సమీప ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అభాగ్యులపాలిట ఆపద్బాంధవుడు "వాసుపల్లి"





- మెడికల్ ఖర్చులకు రూ. 5000, కుమార్తెకు ఉద్యోగం
- కూటమి ప్రభుత్వంలో రోడ్డును పడుతున్న పేద బతుకులు
- తక్షణమే సంక్షేమ పథకాలు అందజేయాలి
- పేద కుటుంబానికి ఆసరా కల్పించిన దక్షిణ మాజీ ఎమ్మెల్యే గణేష్ కుమార్

విశాఖ దక్షిణం, పెన్ పవర్,మే 28 :కనీసం పోషణ ఖర్చులు కూడా లేని ఓ పేద కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ తక్షణ సాయం కింద రూ. 5000 అందజేసి భరోసా కల్పించారు. 39 వ వార్డు అధ్యకుడి ముజీబ్ ఖాన్ సమక్షంలో ఆవార్డు కోట వీధి కి చెందిన క్రరీ ఆదిలక్ష్మి, ఆమె కుమార్తె జాహ్నవి ఆశీలమెట్ట కార్యాలయంలో వాసుపల్లి ని కలిశారు. వాళ్ల ప్రస్తుత పరిస్థితి చూసి చలించిన వాసుపల్లి గణేష్ కుమార్ సూచనలు మేరకు వైజాగ్ పటం క్లబ్ ప్రెసిడెంట్, వైయస్సార్ టి యు సి అధ్యక్షుడు రాజుపాత్రుడు తో ఆమె కుమార్తెకి ఉద్యోగం, 39 వ వార్డు ముజీబ్ ఖాన్ ఇంటికి నెల సరుకులు అందిస్తామని హామీ ఇచ్చారు. అలాగే అనారోగ్య సమస్యతో బాధపడుతున్న ఆదిలక్ష్మి మూడు సంవత్సరాల నుంచి కనీసం మందులు ఖర్చులు లేక ఇబ్బంది పడుతుందన్న విషయం తెలుసుకొని ఉచితంగా అవసరమైన మందులు అందిస్తామని చెప్పి వాసుపల్లి అండగా నిలిచారులి. ఈ సందర్భంగా వాసుపల్లి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఇటువంటి నిరుపేదలు కూడా సంక్షేమ పథకాలు అందుకొని కుటుంబ పోషణ గడిపే వారన్నారు. నేడు కూటమి ప్రభుత్వంలో ఆసరా కూడా ఎన్నో పేద కుటుంబాలు రోడ్డును పడుతున్నాయని వాసుపల్లి గణేష్ కుమార్ మండిపడ్డారు. చిత్తశుద్ధి ఉంటే ఇప్పటి కైనా పవన్ కళ్యాణ్ చంద్రబాబు తో పేదలకు మహిళలకు అందాల్సిన సంక్షేమ పథకాలు చేర వెయ్యాలని కోరారు. ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ ను ఎప్పుడు అమలు చేస్తారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో 29వ వార్డు అధ్యక్షుడు పీతల వాసు 42వ వార్డు అధ్యక్షుడు బి శెట్టి ప్రసాద్, ఆంజనేయస్వామి టెంపుల్ చైర్మన్ వద్దాది దిలీప్, జిల్లా కార్యదర్శి గురజాపు రవి, సౌత్ సోషల్ మీడియా దేవర మహేష్, మహేష్ బాబు ఫ్యాన్స్ అధ్యక్షుడు అప్పారావు అంబటి అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## జీకే వీధిలో ఘనంగా తారకరాముడి జయంతి



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, మే 28:**తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, సినీ నటుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామరావు యొక్క 102వ జయంతిని గూడెం కొత్తవీధి మండల కేంద్రంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నందమూరి తారకరామారావు చిత్రపటానికి పూలమాల వేసి, జేజేలు పలికారు. కార్యక్రమంలో పాల్గొన్న మండల అధ్యక్షుడు ముక్కలి రమేష్ మాట్లాడుతూ, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికై ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించారని, తెలుగు ప్రజల గౌరవాన్ని ప్రపంచ స్థాయిలో నిలబెట్టిన మహానాయకుడని అన్నారు. గిరిజనుల అభివృద్ధికి ఎన్టీఆర్ తీసుకొచ్చిన చట్టాలు చరిత్రలో నిలిచిపోతాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు మరియు క్లస్టర్ ఇంచార్జ్ గంటా నళినికృష్ణ, మాజీ సర్పంచ్ పసుపులేటి రామకృష్ణ, క్లస్టర్ 2 ఇంచార్జులు వాడేలు పాండురాజు,రీమల పౌల్, యూనిట్ ఇంచార్జులు సాగిన రంగారావు, బూత్ కన్వీనర్ తగ్గి సోమరాజు, మాజీ ఎంపిటిసి సభ్యులు పూజారి రమణమ్మ, మండల నాయకులు తగ్గి శ్రీరాములు, గడుతూరి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## "యోగ "తో మానసిక ప్రశాంతత...!

కొయ్యూరు ఐసిడిఎస్ సిడిపిఓ విజయ కుమారి వెల్లడి



**కొయ్యూరు పెన్ పవర్ మే 27 :** యోగాతో మానసిక ప్రశాంతత కలుగుతుందని కొయ్యూరు ఐసిడిఎస్ సిడిపిఓ విజయ కుమారి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగా కార్యక్రమాన్ని కొయ్యూరు ఐసిడిఎస్ కార్యాలయంలో బుధవారం యోగా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. రాజేంద్రపాలెం ఐసిడిఎస్ సిబ్బందితో యోగా కార్యక్రమాన్ని నిర్వహించి దీని ద్వారా వచ్చే ప్రయోజనాలను సిబ్బందికి పిఓ విజయ కుమారి వివరించారు. యోగ కార్యక్రమము నెల రోజుల పాటు జరుగుతుంది ,యోగ వల్ల శారీరక మానసిక ఆరోగ్యము మెరుగు పడుతుంది మెదడు పని తీరు బాగుంటుంది ప్రతి రోజు అంగన్వాడీ కేంద్ర పరిధి లో మరియు గ్రామాల్లో యోగా చేసేలా ప్రజలకు అవగాహన పెంచవలెను కార్యకర్తలకు ఆమె సూచించారు. ఈ కార్యక్రమం లో సూపర్వైజర్ లు కొండమ్మ, కనక మహాలక్ష్మి, బాలామణి, సచివాలయ ఏఎన్ఎం రాజి, అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గత 9 రోజులుగా కాంట్రాక్ట్ కార్మికులు నిరవధిక సమ్మె

- కాంట్రాక్ట్ కార్మికుల నిరవధిక సమ్మె కు సిపిఐ సంపూర్ణ మద్దతు
- యాజమాన్యం లో చలనం లేక పోవడం దారుణమని
- సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జె.వి.సత్యనా రాయణ మూర్తి.



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం మే 28 :** కాంట్రాక్ట్ కార్మికుల నిరవధిక సమ్మె కు సిపిఐ రాష్ట్ర సమితి సంపూర్ణ మద్దతు తెలుపుతున్న దని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జె.వి.స త్యనారాయణ మూర్తి స్పష్టం చేసారు. బుధవా రం ఉక్కు ప్రధాన పరిపాలన భవనం వద్ద ఆందోళన చేస్తున్న ఉక్కు కాంట్రాక్ట్ కార్మికులను ఉద్దేశించి సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జె.వి సత్యనారాయణ మూర్తి మాట్లాడారు .ఉక్కు యాజమాన్యం అకారణంగా కాంట్రాక్ట్ కార్మికు లను విధుల్లోనుంచి తొలగించడం సరైంది కాదన్నారు. తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని గత 9 రోజులుగా కాంట్రాక్ట్ కార్మి కులు నిరవధిక సమ్మె చేస్తున్నప్పటికీ యాజ మాన్యం లో చలనం లేక పోవడం దారుణమని అన్నారు . విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం శాశ్వత ఉద్యోగుల తో పాటు కాంట్రాక్ట్ కార్మికులు ఉద్య మం చేస్తున్నారని అన్నారు. ఉక్కు ఉత్పత్తి చేసేది యాజమాన్యం కాదని , కాంట్రాక్ట్ కార్మి కుల శ్రమ ఫలితమే నని అన్నారు . శాశ్వత ఉద్యోగులను తగ్గించి ,కాంట్రాక్ట్ కార్మికుల ను రిక్రూట్ చేసుకుంటున్నారని ,దీనికి కారణం తక్కువ వేతనాలు ఇస్తే సరిపోతుందని ఉక్కు యాజమాన్యం వ్యూహమని అన్నారు. ఉక్కు కర్మాగారం ఏర్పాటు కోసం నిర్వాసితులు తమ భూములను దారాదత్తం చేశారని, ఐనప్పటికీ నిర్వాసితులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఇవ్వలేదని ఆరోపించారు . ఇంకా 8 వేల మంది నిర్వాసితులు ఉద్యోగాలు లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు . ఎన్నికల ముందు ఉక్కు కర్మాగారాన్ని పరిరక్షిస్తామని , నిర్వాసితు లకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చిన ప్రజా ప్రతినిధులు ఇచ్చిన హామీ నీ విస్మరించడం దుర్మార్గమన్నారు . ఉక్కు కీలక విభాగాల్లో ఉక్కు ఉత్పత్తి కోసం కృషి చేస్తున్న కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని, రెండవ విడతలో మరి కొంత మంది కాంట్రాక్ట్ కార్మికుల ను తొలగించాల నే ప్రయత్నాలను విరమించు కోవాలని , కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే ప్రజా ప్రతినిధుల ఇళ్ల ను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో సిపిఐ జిల్లా కార్యదర్శి షేక్ రహమాన్ , జిల్లా కార్యవర్గ సభ్యులు కసి రెడ్డి సత్యనారాయణ, ఎం. మన్మధ రావు , ఎన్ .నాగభూషణం పాల్గొన్నారు

## ప్రభుత్వ ఆదేశాలతో రాష్ట్ర పండుగగా ఎన్టీఆర్ 102 వ జయంతి వేడుకలు





- జీవీఎంసీ జోన్ 2 జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జయంతి వేడుక పాల్గొన్న అధికారులు

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం మే 28:** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు రాష్ట్ర ఆదేశాల మేరకు రాష్ట్ర పండుగగా నిర్వహించాలన్న ఆదేశాలను అనుసరించి జీవీఎంసీ జోన్ 2 పరిది క్రికెట్ స్టేడియం వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం కేక్ కట్ చేసిన జీవీఎంసీ జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి. ఈ కార్యక్రమంలో జివిఎంసి జోన్ 2 పరిధి అన్ని విభాగాల అధికారులు సిబ్బంది, హెచ్వోడీస్. కార్యదర్శులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మురళీ నాయక్ వీర మరణాన్ని స్మరిస్తూ మన్యం గాయకుడి పాట విడుదల



**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు,గూడెం కొత్త వీధి,పెన్ పవర్,మే 28:** సత్యసాయి జిల్లా,గోరంట్ల మండలం, కల్లి తండాకు చెందిన మురళి నాయక్ పాకిస్థాన్ కాల్పుల్లో వీరమరణం చెందిన విషయం తెలిసిందే. ఈ దుఃఖ సంఘటనను మరిగించి, అల్లూరి జిల్లా పెదబయలు మండలం గంపరాయి గ్రామానికి చెందిన ప్రజా గాయకుడు డాక్టర్ దుడ్డు సత్యనారాయణ తన కలం, గళం తో ఒక ప్రత్యేక గేయాన్ని రాశారు. ఈ గేయం మన్యం గాయకుడిగా గుర్తింపు పొందిన ఈ గాయకుడు స్వయంగా మురళీ నాయక్ స్వ గ్రామం కల్లి తండాకు వెళ్లి, మురళీ తల్లి, తండ్రుల చేతుల మీదుగా బుధవారం ఘనంగా విడుదల చేశారు. పాట వినిన వెంటనే మురళీ నాయక్ తల్లి భావోద్వేగానికి లోనై కన్నీటి స్వరాలు కట్టుకున్నట్లు గాయకుడు పేర్కొన్నారు."నా కొడుకు కోసం, మా కుటుంబం కోసం ఎక్కడో విశాఖపట్నం మారుమూల ప్రాంతం నుంచి నిస్వార్థంతో ఇంత దూరం వచ్చినందుకు మీకు కృతజ్ఞతలు" అని మురళీ నాయక్ తండ్రి వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో గాయకుడితో పాటు, ముంచింగి పుట్టు మండలం మురుగుచెరువు గ్రామానికి చెందిన మఠం సూర్యనారాయణ పడాల్ కూడా పాల్గొన్నారు.

## గిరిజన వికాస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వ పథకాలపై అవగాహన కార్యక్రమం





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,మే 28:**గిరిజనుల సంక్షేమం కోసం గిరిజన వికాస్ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం జి.కే.వీధిలో ఎంపీడీవో కార్యాలయం వద్ద ప్రభుత్వ పథకాలు,చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎంపిడిఓ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల అభివృద్ధి అధికారి ఉమా మహేశ్వరరావు మాట్లాడుతూ, ప్రభుత్వ పథకాల ఫలాలను పొందాలంటే గిరిజనులు అవసరమైన ధృవీకరణ పత్రాలు తప్పనిసరిగా సిద్ధం చేసుకోవాలని సూచించారు.

పెసా గ్రామసభల అధికారాలు, పివిటిజి తెగలైన గిరిజనుల హక్కులపై ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు. ఆయా గ్రామాల్లో సేవలందించేందుకు ఎంపిడిఓ మరియు సచివాలయ సిబ్బంది అన్ని విధాలుగా సహకరిస్తారని తెలిపారు. యోగాంధ్ర %-% 2025 లక్ష్యాలను సాకారం చేసేందుకు గిరిజనులు భాగస్వాములవ్వాలని కోరారు. ఈ సమావేశానికి గిరిజన వికాస్ సంస్థ ప్రధాన కార్యదర్శి ఎన్. సత్యనారాయణ అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ,"గిరిజన యువత ప్రభుత్వ పథకాలపై అవగాహన పెంచుకుని ప్రతి కుటుంబం లబ్ధి పొందేలా కృషి చేయాలి," అని పేర్కొన్నారు. ఈ లక్ష్యంతో జి.కే. వీధి, చింతపల్లి మండలాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయ శాఖ ప్రతినిధి పరమేష్ అన్నదాత సుఖీభవ పథకం,సబ్సిడీపై విత్తనాలు, మొక్కలు,పనిముట్లు లభించే విధానం గురించి వివరించారు. ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి.ఎస్. ఏపీవో రాంప్రసాద్,ఈ పథకం ద్వారా లభించే శ్రామికుల ప్రయోజనాలను వివరించగా, ఈవోపిఆర్డి పాపారావు సేంద్రియ వ్యవసాయ ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో గిరిజన వికాస్ సిబ్బంది రమ్య, లతలతో పాటు 40 గ్రామాల నుండి 80 మంది గిరిజనులు పాల్గొన్నారు.

## పలుచోట్ల ఎన్టీఆర్ జయంతి వేడుకలు



**పద్మనాభం ,పెన్ పవర్,మే 28 :**మండలంలోని పలుచోట్ల ఎన్టీఆర్ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి దీనిలో భాగంగా ముందుగా పద్మనాభం మండల కాంప్లెక్స్ సమీపంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహం వద్ద మండల తెలుగు యువత అధ్యక్షులు కేవీ సత్యనారాయణ ఆధ్వర్యంలో ఈ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు అనంతరం వచ్చిన నాయకులకు మిఠాయిలు పంచారు కేక్ కట్ చేసి బర్తడే వేడుకలను కనువిందుగా కనిపిం చాయి. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయ కులు మహేశ్వరరావు. పద్మనాభ ఎంపీటీసీ లక్ష్మీ నాయుడు. నాయకులు రామరాజు నర్సిం గరావు ఆర్ఏఎన్ మూర్తి. మండల తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షు రాలు పావని. ఎం నందిని. పి శ్రీను కె రమణ ఎస్ శ్రీను తదితరులు పాల్గొన్నారు

## 11వ వార్డు లో స్వర్గీయ ఎన్టీ రామారావు 102 వ జయంతి వేడుక



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, విశాఖపట్నం మే 28:**11వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ముగడ రాజారావు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వార్డు కార్యదర్శి ఆంబోతుల అప్పలనాయుడు,పార్లమెంట్ కార్యదర్శి ఎం.కృష్ణంరాజు, ఎం.అప్పారావు,కలిశా,బోయి శీను,ఆదినారాయణ రాజు లింగం సత్యనారాయణ ,బి. సూర్యనారాయణ,ప్రకాష్ నాయుడు,పచ్చిపాల శీను , నింగబోతు అప్పారావు, బాబా, బి.లక్ష్మణరావు, ఏ.కిషోర్, తౌడు, హిమైతుల, కొల్లి ఎర్రాజి రావు,రాంబాబు, గౌరీ నాయుడు, జామిసాంబమూర్తి, జగన్నాథం కూర్మారావు జాన్,బొబ్బిలి రాజు,ఈశ్వరరావు,మరియు మహిళ నాయకురాలు బేగం,రాజేశ్వరి, చందక లలిత, మరియు పార్టీ అభిమానులు సానుభూతిపరులు పాల్గొన్నారు,

# తెలుగు భాష గొప్పతనాన్ని ప్రపంచానికి చా టిన మహానేతగా ఎన్టీఆర్

- తెలుగు జాతికీ, తెలుగు భాషకు దేశ వ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన వ్యక్తి ఎన్.టి.ఆర్
- విజయనగరం జిల్లా ఎఆర్ అదనపు ఎస్పీ జి.నాగేశ్వరరావు





**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్,విజయనగరం మే 28 :**ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 102వ జయం తి సందర్భముగా జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యం లో జిల్లా పోలీసు కార్యాలయంలో మే 28న ఎన్టీఆర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఏఆర్ అదన పు ఎస్పీ జి.నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా
హాజరై, శ్రీ నందమూరి తారక రామారావు చిత్ర పటానికి పూలమాల వేసి, పుష్పాలు సమర్పిం చి, ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సంద ర్భంగా జిల్లా ఏఆర్ అదనపు ఎస్పీ జి.నాగేశ్వర రావు మాట్లాడుతూ – తెలుగు జాతికి, తెలుగు
భాషకు దేశ వ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన వ్యక్తి నందమూరి తారక రామారావు అని, వారు అందించిన సేవలు అమోఘమని ప్రశం సించారు. తన 44 ఏళ్ళ సినిమా జీవితంలో చాలా జానపద, చారిత్రిక, సాంఘిక, పౌరాణిక చిత్రాల లో నటించారని, 1968లో భారత ప్రభుత్వం నుండి పద్మశ్రీ పురస్కారం, 1978 లో ఆంధ్రా విశ్వవిద్యాలయం నుండి గౌరవ డాక్ట రేటు 'కళాప్రపూర్ణ ' స్వీకరించారన్నారు. ఎన్.టి. ఆర్ క్రమశిక్షణ, పట్టుదల భావితరాలకు స్ఫూర్తి దాయక మని, వారి నైతిక విలువలను యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఎన్టీఆర్. అసా ధారణ జీవితం, దూరదృష్టితో కూడిన నాయ కత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధిపై గాఢమైన ముద్రవేసిందన్నారు. తెలుగువారి ఖ్యాతిని, తెలుగు భాష గొప్ప తనాన్ని ప్రపంచానికి చా టిన మహానేతగా ఎన్టీఆర్ నిలిచారని, ఆయన సినీ రంగానికి, రాజకీయ వేదికకు,సాధారణ ప్రజలకు చేసిన సేవలు చిరస్మరణీయ మని జిల్లా ఎఆర్ అదనపు ఎస్పీ జి.నాగేశ్వరరావు కొనియాడారు.

ఈ కార్యక్రమంలో డిపిఒ ఎఒ పి.శ్రీనివాసరావు, ఆర్ఐలు ఎన్.గోపాల నాయుడు, ఆర్.రమేష్ కుమార్, పి.శ్రీనివాసరావు, డిసిఆర్బి సి.ఐ బి.సుధాకర్, ఆర్ఎస్ఐ ఎ.రామకృష్ణ మరియు ఇతర పోలీసు అధికారులు, డిపిఓకార్యాలయ పర్యవేక్షకులు, సిబ్బంది పాల్గొని నందమూరి తారక రామారావు చిత్ర పటానికి పూలను సమసర్పించి నివాళులు అర్పించారు.

# కార్యకర్తలు పట్ల అభిమానం,ప్రేమ కలిగిన నాయకుడు వై.యస్ జగన్మోహన్ రెడ్డి





- జిల్లా యువజన విభాగం సమన్వయ సమావే శం
- పార్టీ మళ్లీ అధికారంలోకి రావాలంటే పార్టీకి యువత పాత్ర చాలా అవసరం.
- కష్ట కాలంలో పార్టీ ప్రతి ఒక్కరికి తోడుగా నిలుస్తుంది - కె.కె రాజు

**విశాఖ ఉత్తరం, పెన్ పవర్, మే 28 :**విశాఖపట్నం జిల్లా పార్టీ కార్యాలయంలో విశాఖ పట్నం జిల్లా యువజన విభాగం అధ్యక్షులు ఉరుకూటి చందు ఆధ్వర్యంలో జిల్లా యువజన విభాగం "సమన్వయ సమావేశం" జరిగింది.ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు, విశాఖ ఉత్తర నియోజకవర్గ ఇంచార్జ్ కె.కె రాజు పాల్గొన్నారు,ఈ సందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ.కూటమి ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీ కార్యకర్తలు,నాయకులపై చేస్తున్న దాడులకు గాని కుట్రలకు గాని మనం ఎవరు కూడా భయపడే అవసరం లేదని తప్పకుండా పార్టీ ప్రతి ఒక్కరికి తోడుగా నిలుస్తుందని అన్నారు.

మన ప్రియతమనేత వై.యస్ జగన్మోహన్ రెడ్డి ఎప్పుడు కింద స్థాయి కార్యకర్తలు పట్ల అభిమా నం,ప్రేమ కలిగిన నాయకుడని..ఆయన గుండెల్లో ప్రతి కార్యకర్తను గొప్పగా నిలబెట్టాలని ఆలోచన ఉంటుందని అన్నారు.2029లో పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత నూటికి నూరు శాతం పార్టీకోసం కష్టపడిన ప్రతి ఒక్క కార్యకర్త కు న్యాయం చేకూరే విధంగా జగన్ 2.0 పరిపా లన ఉంటుందని.. అధికారంలోకి వచ్చాక ఏ కార్యక్రమం చేపట్టినా కింద స్థాయి కార్యకర్త ద్వారా స్థానికంగా ఉన్న ప్రజలకు లబ్ధి చేకూర్చే విధంగా కార్యచరణ ఉంటుందని అన్నారు.

మనం అధికారంలో ఉన్నప్పుడు రెండు సంవ త్సరాలు కరోనాతో ఇబ్బంది పడ్డామని.మనం ఏ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన కోర్టు కేసు లు వేసేవారని , ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ ఇవ్వాల న్న కోర్టు కేసులు, ఒక మెడికల్ కాలేజ్ తీసుకు రావాలన్న కోర్టు కేసులు, కొత్తగా ఏ కంపెనీ తీసుకురావాలన్న కోర్టు కేసులు వేసేవారని, న్యాయ వ్యవస్థలో ఉన్న లొసుగులను ఆస రాగా తీసుకొని అభివృద్ధి కార్యక్రమాలకు అడ్డుపడేవారని అన్నారు.పార్టీ మళ్లీ అధికా రంలోకి రావాలంటే పార్టీకి యువత పాత్ర చాలా అవసరం ఉందని అన్నారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు చెన్నా జానకిరా మ్,పి.వి సురేష్,ఉరుకూటి చందు,ఇమ్రాన్,రవి రెడ్డి,వాసు,రాయుపురెడ్డి అనిల్,మువ్వల సంతోష్,ఎల్లపు శ్రీను,వార్డు యూత్ ప్రెసిడెం ట్లు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 87వ వార్డ్ లో అన్న స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు



**గాజువాక:పెన్ పవర్,మే 28:**గాజువాక నియోజకవర్గం 87 వార్డు పరిధిలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నట సార్వభౌమ స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ముందుగా ఎన్టీఆర్ పార్క్ లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసే నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో వార్డ్ వైస్ ప్రెసిడెంట్ ప్రగడ దానయ్య, ఆనంద్ కుమార్, ద్రోణాద్రి అప్పలనాయుడు, భాగ్యలక్ష్మి,దేవర పోలయ్య, డివి సూరిబాబు, బొడ్డ సన్యాసి, కణితి నాగేశ్వరరావు జోసెఫ్, దాలయ్య, జాన్ రమేష్, కడుపుట్ల శ్రీను, చొప్ప నూకరాజు,కర్రి కృష్ణ,అప్పలనాయుడు,పేరయ్య,అప్పలరాజు, నగేష్, సంతోష్ ,చిన్న,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ టి ఆర్ జన్మదిన వేడుకలు



**గాజువాక : పెన్ పవర్,మే28** జీవీఎంసీ 73 వార్డు అన్నా క్యాంటీన్ వద్ద తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వార్డు సీనియర్ నాయుకులు నమ్మి సింహాద్రి పాల్గొని అన్నగారి విగ్రహానికి పూలమాలవేసి జేజేలు పలికారు.

మాట్లాడుతూ నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహానుభావుడనీ, ఆయన సినీ రంగంలో నటించిన పౌరాణిక, చారిత్రక పాత్రలు తెలుగు సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిబింబంగా నిలిచాయని కొనియాడారు. రాజకీయాలలోనూ ఆయన బాగా రాణించారని తెలిపారు.1982లో తెలుగు దేశం పార్టీని స్థాపించిన ఎన్టీఆర్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాజకీయ చైతన్యాన్ని నూరిపోశారని, "తెలుగు వారికి ఆత్మగౌరవం కావాలి" అనే నినాదంతో ఆయన అత్యల్ప సమయంలో కేవలం తొమ్మిది నెలల్లోనే ప్రజల విశ్వాసాన్ని పొంది ఎన్నికల్లో అఖండ విజయం సాధించి ముఖ్యమంత్రి అయ్యారని వివరించారు. అదేవిధంగా రేషన్ బియ్యాన్ని రూ.2కి ఇవ్వడం, మహిళా అభివృద్ధికి ప్రత్యేక పథకాలు, పేదలకు గృహ నిర్మాణ పథకాలు, విద్యార్థులకు సౌకర్యాల కల్పన, ప్రజల వద్దకే పాలన లాంటి అంశాలు నేటికీ ఆదర్శంగా ఉన్నాయని వివిరించారు. నందమూరి తారక రామారావు గారి జయంతి నాడు వారిని స్మరించుకోవడం మాత్రమే కాదు, వారి ఆశయాలను ఆచరణలో పెట్టే అవకాశం కూడా ఉన్నందున, ఆయన జయంతి సందర్భంగా మనం కలసి ఆయన ఆశయాల బాటలో నడవాలని సూచించారు. అనంతరం కేక్ కటింగ్ చేసి సంబరాలు జరుపుకున్నారు.. ఈ కార్యక్రమంలో వియ్యపు నరేష్,నంబారు చిన్న దేముడు, ఉరుకుటి ముత్యాలమ్మ,పోలవరపు జ్యోతి, నాగిరెడ్డి శివ, చిక్కాల రాజు, పంచదార్ల ప్రకాష్,ఎద్దు రోహిత్, మొల్లి సింహాద్రి,పీర్ బాబా, పోలాకి మహేష్, లక్ష్మి నారాయణ, వియ్యపు సన్యాసిరావు, తదితరులు పాల్గొని నివాళు అర్పించారుద

# ఘనంగా 73 వ వార్డులో ఎన్టీఆర్ జయంతి వేడుకలు

**గాజువాక:పెన్ పవర్,,మే 28:**జీవీఎంసీ 73వ వార్డు టీడీపీ కార్యాలయంలో దివంగత ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి టీడీపీ వ్యవస్థాపకుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు 102వ జయంతి వేడుకలు వార్డు క్లస్టర్ ఇంచార్జి బలగ బాలు నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి ముందు వార్డు సీనియర్ నాయకులు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించడం జరిగింది వార్డు సీనియర్ నాయకులు మాట్లాడుతూ ఎన్టీఆర్ లాంటియుగ పురుషుడు మన తెలుగు నేల మీద జన్మించడం మన తెలుగువారి అదృష్టం అనీ తెలుగు జాతి ఉన్నంతవరకు ఎన్టీఆర్ పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు.వార్డు క్లస్టర్ ఇంచార్జి బాలు నాయుడు మాట్లాడుతూ నేటి ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకాలకు అధ్యుడు స్వర్గీయ నందమూరి తారకరామారావు అనీ పేర్కొన్నారు...

ఈ కార్యక్రమం లో వార్డు క్లస్టర్ ఇంచార్జి బాలు నాయుడు వార్డు వైస్ ప్రెసిడెంట్ కూరాందాస్ కృష్ణ సీనియర్ నాయకులు పీర్ బాబా,అజయ్ కుమార్, మొల్లి ప్రకాష్, పచ్చికోరు



అప్పారావు,నాగిరెడ్డి నర్సింగారావు,మేడిశెట్టి వెంకటరావు,కరణం కనకరావు, నూకరాజు,దున్న లక్ష్మీనారాయణ,పెత్తకంశెట్టి రమణ, లోకేశ్వరరావు,పోలాకి మహేష్, పంపన శ్రీను బగ్గు రాజారావు,మద్దన లక్ష్మీనారాయణ,సోమి నాయుడు,కొలగాని శ్రీను,తీగల నెహ్రూ,బాబ్జి మహిళ నాయకులు శ్రీమతి రాణి, శ్రీమతి జ్యోతి, శ్రీమతి ప్రమీల, శ్రీమతి సత్యాప్రియ, శ్రీమతి ఈశ్వరి, శ్రీమతి సంతోషి అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహానాడు లో రెండో రోజు చోడవరం ఎమ్మెల్యే తో డైరీ డైరెక్టర్





**చోడవరం పెన్ పవర్ మే 28:**కడపలో జరుగుతున్నటువంటి మహానాడులో 2 వ రోజు మన శాసనసభ్యులు కే ఎస్ ఎన్ ఎస్ రాజు, రాష్ట్రగవర కార్పొరేషన్ డైరెక్టర్ గంగాధర్, విశాఖ డైరీ డైరెక్టర్ గేదల సత్యనారాయణ, సకరు కోటీశ్వరావు, శివాలయం చైర్మన్ సురేష్, దాసు, ముఖ్య నాయకులు ఉదయం మహానాడు కార్యక్రమంకు ముందు ఒంటిమిట్ట కోదండ రామ దేవాలయం లో రాముణ్ణి దర్శించుకుని అనంతరం మహానాడు కార్యక్రమం లో ముఖ్య నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గున్నారు

# బిహెచ్ఈఎల్.లో ఎన్ టి ఆర్ జన్మదిన వేడుకలు




**గాజువాక: పెన్ పవర్,మే 28:**బిహెచ్ఈఎల్.లో గుర్తింపు యూనియన్ టి ఎన్ టి యుసి యునైటెడ్ ఫ్రంట్ ఆధ్వర్యంలో స్వర్గీయ. నందమూరి తారక రామారావు 102 జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ముఖ్య అతిథులుగా 69 వ వార్డు టిడిపి ఇన్చార్జ్ అక్కిరెడ్డి శ్రీను తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరించారు మరియు కూటమి నాయకులు కరణం ముత్యాలనాయుడు

ఎన్టీఆర్ చిత్రపటమునకు పూలమాల అలంకరించారు గుర్తింపు యూనియన్ నాయకులు జనరల్ సెక్రెటరీ సుధాకర్ సాహు ,బొండా బాబురావు, పి.వి.న్. రాజు,కొల్లి దేవుడు ,టి భాస్కర్ రావు , రవీంద్ర , వెంకటేశ్వరరావు , కంచిపాటి ప్రకాష్ కార్యక్రమంలో పాల్గొన్నారు

# తెలుగు వారి హృదయాల్లో ఆరాధ్య దైవంగా ఎన్టీఆర్

- పాత గాజువాక తెదేపా కార్యాలయంలో ఎన్టీఆర్ జయంతి వేడుకలు



**గాజువాక:– పెన్ పవర్ ,మే 28.** మాజీ ముఖ్యమంత్రి,తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు,దివ%శీ%గత నేత ఎన్టీఆర్ జయంతి సందర్భంగా పాత గాజువాక తెదేపా కార్యాలయంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి పుచ్చా విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ కు ఘన నివాళులు అర్పించారు.కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం విజయ్ కుమార్ మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచ దేశాలకు చాటిచెప్పిన మహెూన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు.ఆ మహానుభావుడు స్థాపించిన టీడీపీ నేడు ప్రజల హృదయాల్లో నిలిచిందని అన్నారు.పేదవాడికి కూడు,గూడు,గుడ్డ అనే నినాదాన్ని తీసుకొచ్చిన ఎన్టీఆర్ ఆశయ స్ఫూర్తితో పార్టీ బలమైన శక్తిగా ఎదిగిందని ఎందరినో మహెూన్నతులుగా తీర్చిదిద్ధి%శీ%దని తెలిపారు.చంద్రబాబు దార్శనికత,లోకేష్ సమయ స్ఫూర్తి రాష్ట్రాభివృద్ధికి ఎంతగానో దోహదపడుతున్నాయని చెప్పారు.కడప గడ్డ తెలుగుదేశం అడ్డ అనేలా మహానాడు వేదిక నిరూపంచిందని అన్నారు.కార్యక్రమంలో ఐటీడీపీ నాయకురాలు కొత్తపల్లి ఉషారాణి,72 వ వార్డు సీనియర్ నాయకుడు సోంపల్లి మాధవరావు,యజ్ఞప్రియ,కొయిలాడ శంకరరావు,వంశీ తదితరులు పాల్గొన్నారు.

# జివిఎంసి లో ఘనంగా ఎన్.టి.ఆర్ జయంతి వేడుకలు

**ముఖ్య అతిథిగా హాజరైన డిప్యూటీ మేయర్ దల్లి గోవిందరాజు**

**విశాఖ దక్షిణం పెన్ పవర్ మే 28 :** పేదవాడికి కూడు, గూడు కల్పించిన మహెూన్న త వ్యక్తి స్వర్గీయ నందమూరి తారక రామారా వు అని డిప్యూటీ మేయర్ దల్లి గోవిందరాజు పేర్కొన్నారు. బుధవారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరం లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కలిసి రాష్ట్ర ప్రభుత్వం తరఫున మాజీ ముఖ్య మంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు 102వ జయంతి వేడుకలను రాష్ట్ర పండుగగా ఘనంగా నిర్వహించాలన్న ఆదేశాల మేరకు నేడు ఆయన చిత్రపటానికి జీవీఎంసీ అదనపు కమిషనర్ ఎస్.ఎస్ వర్మ ఇతర అధికారులు, ఉద్యోగులుతో కలిసి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్వర్గీ య నందమూరి తారక రామారావు జయంతిని ఘనంగా రాష్ట్ర పండుగగా నిర్వహించాలన్న ఆదేశాల మేరకు ఆయన జయంతిని జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో ఘనంగా నిర్వహించ డం జరిగిందన్నారు. 1983లో తెలుగుదేశం పార్టీని స్థాపించి అనతి కాలములోనే ఉమ్మడి రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయిన వెంటనే పేద ప్రజల కొరకు ఎన్నో సంక్షేమ పథకాలు, అభివృ ద్ధి కార్యక్రమాలు చేపట్టిన ఘనత నందమూరి తారక రామారావుదేనని కొనియాడారు. ఆయ న అడుగుజాడల్లో మనమందరం నడవవలసిన అవసరం ఉందని అలాగే జీవీఎంసీ అధికారులు నగర ప్రజలకు కల్పించవలిసిన మౌళిక సదుపా యాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అంధించి నగరాభివృద్ధికి కృషిచేసి ప్రభుత్వానికి పేరు ప్రతిష్టలు తేవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం జీవీఎంసీ అదనపు కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జీవీఎంసీ లో స్వర్గీయ నందమూరి తారక రామారావు జయం తి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగిం దని, ఆయన పేద ప్రజల అభ్యుదయానికి ఎంతో కృషి చేశారని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో జివిఎంసి ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఇ.ఎన్.వి నరేష్ కుమార్, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ సి.వాసుదేవ రెడ్డి, ఫైనాన్స్ అడ్వైజర్ మల్లికాంబ, డిపిఓ ఫణి రామ్, ఇతర అధికారు లు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



# నేటి నుంచి సచివాలయ స్థాయిలో యోగా శిక్షణ తరగతులు





కార్యక్రమ నిర్వహణ, ఇతర అంశాలపై జేసీ మయూర్ అశోక్ సమీక్ష

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, మే 28 :** విశాఖ వేదికగా జూన్ 21న జరగనున్న అంతర్జా తీయ యోగా దినోత్సవ వేడుకల్లో భాగంగా గురువారం నుంచి సచివాలయ స్థాయిలో శిక్షణ తరగతులు నిర్వహించాలని సంబంధిత అధికారులను జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ ఆదేశించారు. యోగా అసోసి యేషన్ సభ్యులతో బుధవారం సాయంత్రం కలెక్టరేట్ మీటింగు హాలులో ప్రత్యేకంగా సమావేశమైన ఆయన వివిధ అంశాలపై సమీక్షించారు. సచివాలయానికి తొమ్మిది మంది చొప్పున యోగా శిక్షణకు ఎంపిక చేశామని వారందరికీ మాస్టర్ ట్రైనర్ లు పక్కాగా శిక్షణ అందజేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. మూడు రోజుల పాటు అనగా 29, 30, 31వ తేదీల్లో శిక్షణ తరగతులు నిర్వ హించాలని, వారి ద్వారా సాధారణ పౌరులకు శిక్షణ అందించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. అలాగే యోగాసనాలపై నిర్వహిస్తున్న పోటీలను పకడ్బందీగా జరిపించాలని చెప్పారు.జూన్ 1న తొట్లకొండలో జరిగే కార్యక్రమానికి సన్నద్ధతలి ప్రముఖ పర్యాటక ప్రాంతం అయిన తొట్లకొం డలో జూన్ 01న నిర్వహించనున్న యోగా ఈవెంట్ కు అధికారులు సన్నద్ధంగా ఉండాలని, పటిష్ట ఏర్పాట్లు చేయాలని జేసీ ఆదేశించారు. అన్ని వర్గాల ప్రజలు కార్యక్రమంలో భాగస్వా మ్యం అయ్యేలా చర్యలు తీసుకోవాలని పర్యా టక శాఖ అధికారులకు సూచించారు. యోగా అసోసియేషన్ సభ్యులు అక్కడ పాల్గొని సహా య సహకారాలు అందించాలన్నారు. అలాగే జూన్ 08న పోర్ట్ స్టేడియంలో జరిగే సీనియర్ సిటిజన్ యోగా కార్యక్రమ నిర్వహణకు కూడా పక్కా ఏర్పాట్లు చేయాలని, పాల్గొనే వారిగి తగిన విధంగా శిక్షణ అందించాలని సూచించారు.

ఈ సమావేశంలో జిల్లా పర్యాటక శాఖ అధి కారిణి జె. మాధవి, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారిణి జూన్ గ్యాలియట్, యోగా అసోసి యేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## స్వర్గీయ నందమూరి తారక రామారావు 102వ జయంతి వేడుకలు

● ఘన నివాళులు అర్పించిన జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా





**అనకాపల్లి, పెన్ పవర్, మే 28 :** తెలుగు సినీ రంగంలో ముఖ్యపాత్ర పోషించి, అనంతరం రాజకీయాల్లో ప్రవేశించి ముఖ్యమంత్రిగా చెరగని ముద్ర వేసిన స్వర్గీయ నందమూరి తారక రామారావు 102వ జయంతిని పురస్కరించుకొని అనకాపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో ఆయనకు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎన్టీఆర్ సినీరంగంలో తనదైన ముద్ర వేయడమే కాక, ముఖ్యమంత్రిగా ప్రజల మనసుల్లో చెరగని స్థానం సంపాదించుకున్నారన్నారు. రాష్ట్ర అభివృద్ధి, తెలుగు గౌరవం కోసం ఆయన చేసిన కృషి స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు అదనపు ఎస్పీలు ఎం.దేవ ప్రసాద్, ఎల్.మోహనరావు, పరవాడ సబ్ డివిజన్ డీఎస్పీ వి.విష్ణు స్వరూప్, ట్రైనీ డీఎస్పీ ఎం.వి.కె.చైతన్య, మరియు ఇన్స్పెక్టర్లు లక్ష్మణమూర్తి, బెండి వెంకటరావు, బాల సూర్యారావు, లక్ష్మీ, గఫూర్, రమేష్, రామకృష్ణ, మన్మధరావు, సంజీవరావు, ఎస్సై సురేష్ బాబు తదితర అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరై ఎన్టీఆర్ స్మృతికి నివాళులు అర్పించారు.

## గిరిజనయువతి చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య.



**చింతపల్లి పెన్ పవర్ మే 28 :-** చింతపల్లి మండలం లోతుగడ్డ పంచాయతీ రామారావుపాలెం గ్రామంలో విషాద ఘటన చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన గిరిజన బాలిక పాంగి దివ్య(14)చెట్టుకుఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. దివ్య మండలంలోని వంగసార గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత బాలికల పాఠశాలలో తొమ్మిదో తరగతివిద్యార్థినిగాచదువుతుంది. వేసవి సెలవుల నేపథ్యంలో స్వగ్రామానికి వచ్చి తల్లిదండ్రులతో కలిసి వ్యవసాయం చేసుకుంటూ జీవనం గడుపుతుంది. మంగళవారం ఉదయం వంట చేయమని తల్లిదండ్రులు మందలించడంతో మనస్తాపానికి గురైన పాంగి దివ్య, గ్రామ సమీపంలోని ఉన్న చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఉదయం8గంటలసమయంలో ఊరికి అటుగా వెళుతున్న వ్యక్తులు చెట్టుకువేలాడుతున్న మృతదేహాన్ని గమనించి గ్రామస్తులకు సమాచారం అందించారు. వారు సంఘటన స్థలానికిచేరుకునిమృతదేహాన్ని పరిశీలించగా పాంగి దివ్యగా గుర్తించారు. విషయం తెలిసిన వెంటనే అన్నవరం పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించగా, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతికి గల కారణాలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు.

## వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జిల్లాలో కంట్రోల్ రూములు

● జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్

**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్త వీధి,పెన్ పవర్,మే 28:** రానున్న 48 గంటలలో కొన్ని ప్రాంతాలలో విస్తారంగా, కొన్ని ప్రాంతాలలో భారీగా వర్షాలు పడే అవకాశం ఉందని, అదేవిధంగా గంటకు 60 కిలో మీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిందని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ తెలిపారు.ఈ నేపథ్యంలో జిల్లా ప్రధాన కేంద్రంలో 24 గంటలు పని చేసే విధంగా 08935-293448 నంబరుతో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసామని కలెక్టర్ తెలిపారు.అదేవిధంగా మూడు ఐటిడిఎల పరిధిలో గల సబ్ కలెక్టర్ కార్యాలయాలలో కూడా కంట్రోల్ రూములు ఏర్పాటు చేశామన్నారు. పాడేరు సబ్ కలెక్టర్ కార్యాలయం ఫోన్ నంబరు 08935-250228, రంపచోడవరం సబ్ కలెక్టర్ కార్యాలయం ఫోన్ నంబరు 6300772025, చింతూరు సబ్ కలెక్టర్ కార్యాలయం ఫోన్ నంబరు 8121729228. ఆయా నంబర్లలో సిబ్బంది షిఫ్టుల వారిగా 24 గంటలు విధులు నిర్వర్తించాలని, అవాంచనీయ, అనుకోని సంఘటనలను ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులకు తెలియజేయాలని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా జిల్లా,డివిజన్,మండల స్థాయి అధికారులు వారి వారి ప్రధాన కేంద్రాలలో అందుబాటులో ఉంది ఎటువంటి అవాంచనీయ సంఘటనలనైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రజలెవ్వరూ గెడ్డలు,వాగులు దాటరాదని, వర్షం,గాలుల సమయంలో పాడుబడిన భవనాలు, చెట్ల కింద వేచి ఉండరాదని కలెక్టర్ సూచించారు.

## విపత్తులపై సమగ్ర ప్రతిస్పందనపై ప్రత్యేక సమీక్ష





● సమయోచిత చర్యలు - ప్రజల భద్రతకే ప్రాధాన్యం

● జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం

**అనకాపల్లి, పెన్ పవర్, మే 28 :** అత్యవసర పరిస్థితుల్లో సమర్థవంతమైన ప్రతిస్పందన ద్వారా ప్రజల రక్షణకు కట్టుబడి ఉన్న అనకాపల్లి జిల్లా పోలీసు శాఖ, విపత్తుల నివారణపై మరింత బలమైన చర్యలు చేపడుతోంది. పారిశ్రామిక ప్రమాదాలు, అగ్నిప్రమాదాలు, గ్యాస్ లీకేజీలు, విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌లు వంటి ప్రమాదాలకు సంబంధించి, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విపత్తుల సందర్భంలో పోలీస్ అధికారులు ఎస్ఓపి (స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్) ప్రకారం సమన్వయంతో స్పందించాల్సిన అవసరాన్ని వివరించారు. బాధితులకు తక్షణ సహాయం అందించేందుకు జిల్లావ్యాప్తంగా సమగ్ర చర్యలు చేపట్టాలని సూచించారు. గతంలో అచ్యుతాపురం, పరవాడ ప్రాంతాల్లో జరిగిన ఘటనలను పరిశీలించి, ఎస్ఓపి రూపొందించడమైంది. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా పర్యవేక్షణ అధికారిగా ఉంటూ విపత్తు తీవ్రత ఆధారంగా విధులు పంపిణీ చేస్తూ క్రైసిస్ మేనేజ్‌మెంట్ గ్రూప్ (సిఎంజి) ఏర్పాటు చేయడం జరిగింది. ప్రమాద స్థలానికి జోనల్ కమాండ్‌లు వెంటనే చేరుకునే విధంగా చర్యలు, అగ్నిమాపక శాఖ, వైద్య బృందాలు, ఎస్ డి ఆర్ ఎఫ్/ఎన్డిఆర్ఎఫ్ మరియు స్థానిక పోలీసులు కలిసి సమిష్టిగా స్పందన, ప్రమాదం సంభవించిన వెంటనే పరవాడ డీఎస్పీ వి.విష్ణు స్వరూప్ స్పందనతో చర్యలు చేపడతారన్నారు. కమాండ్ కంట్రోల్ రూమ్‌కు సమాచారం పంపి బాధితుల వివరాలు సేకరణ, అంబులెన్సుల ద్వారా బాధితులను సమీప ఆసుపత్రులకు తరలించి, తక్షణ వైద్యం అందించనుందని, క్యూఆర్టీ బృందాలు, ఆర్మ్ రిజర్వ్ సిబ్బందిని రైట్ గేర్‌తో సంఘటన స్థలానికి పంపించి భద్రత కల్పిస్తారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, ప్రజలలో ఆందోళన తలెత్తకుండా అవగాహన చర్యలు చేపడతారు. జవహర్‌లాల్ నెహ్రూ ఫార్మాస్యూటికల్స్ మాన్యుఫ్యాక్చరింగ్ అసోసియేషన్ సహకారంతో, సి.ఎస్.ఆర్ నిధుల ద్వారా పోలీసులకు అత్యాధునిక ఫైర్ సేఫ్టీ పరికరాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ స్వయంగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీతో పాటు అదనపు ఎస్పీలు ఎం.దేవ ప్రసాద్, ఎల్.మోహనరావు, పరవాడ డివిజన్ డీఎస్పీ వి.విష్ణు స్వరూప్, ట్రైనీ డీఎస్పీ ఎం.వి.కె.చైతన్య, ఇన్స్పెక్టర్లు లక్ష్మణమూర్తి, బెండి వెంకటరావు, బాల సూర్యారావు, లక్ష్మీ , గఫూర్, రమేష్, రామకృష్ణ, మన్మధరావు, సంజీవరావు, పరవాడ ఇన్స్పెక్టర్ ఆర్.మల్లికార్జున రావు, అచ్యుతాపురం ఇన్స్పెక్టర్ ఎన్.గణేష్, రాంబిల్లి ఇన్స్పెక్టర్ సి.హెచ్.నరసింగరావు, అనకాపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వెంకటనారాయణ, అనకాపల్లి రూరల్ సీఐ అశోక్ కుమార్, ఎలమంచిలి సిఐ ధనుంజయ రావు, పాయకరావుపేట ఇన్స్పెక్టర్ కుమార్ స్వామి, పాయకరావుపేట ఇన్స్పెక్టర్ అప్పన్న మరియు ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు. అనకాపల్లి జిల్లా పోలీసు శాఖ ప్రజల భద్రతను తన ప్రధాన బాధ్యతగా తీసుకుని, సమిష్టి సమన్వయంతో విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉందని ఎస్పీ స్పష్టం చేశారు.






## 'సర్కారు నిబంధనల కొర్రీలతో తప్పని తిప్పలు'

● కురుపాం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కో.ఆర్డినేటర్. అడ్డాకులు చిన్నారావు.



**గుమ్మలక్ష్మిపురం. 28 పెన్ పవర్.** రాష్ట్ర ప్రభుత్వం అందజేసే బియ్యం కార్డులు మంజూరు నకు, మార్పు చేర్పులకు.ప్రస్తుత ప్రభుత్వం విధించిన నిబంధనల కొర్రీలను తక్షణమే తొలగించుతూ.. చర్యలు చేపట్టాలని కురుపాం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కో - అడ్డాకుల అడ్డాకుల చిన్నారావు.
డిమాండ్ చేశారు.

సోమవారం నాడు ఆయన మండలం లో విలేకరులతో మాట్లాడుతూ.. బియ్యం కార్డు కావాలంటే.. పెళ్లి కార్డు, వివాహ ధ్రువీకరణ పత్రం, తప్పనిసరి అంటూ సచివాలయం సిబ్బంది శాసిస్తూ.. ఉండడం మూలాన, ఏమియు పాలు పోక బియ్యం కార్డు దారులు ప్రజలు తలలు పట్టుకొంటున్నారు. గిరిజన ప్రాంతాలలో ముఖ్యంగా పేదల్లో వివాహ ధ్రువీకరణ పత్రాలు ఉండవు. వెరసి నిరక్షరాస్యత, అవగాహన లేమితో సమస్యలు మరింత జటిలంగా ఉన్నాయి. ఎన్నో ఏళ్లుగా పెళ్ళై, పిల్లలు కని, ఉమ్మడి కుటుంబాల నుంచి విడిపోతు.. వేరువేరు కుటుంబాలుగా బ్రతుకుదలచుకుంటూ, కొత్త రైస్ కార్డుల కొరకు, సభ్యుల తొలగింపు లేదా జోడింపు వంటి సమస్యలతో దరఖాస్తు చేసుకుంటున్న వారే ఎక్కువ ఉన్నారని ఆయన తెలిపారు. వీరందరికీ ప్రభుత్వము, ప్రభుత్వ అధికారులు విధించిన నిబంధనలతో తిప్పలు తప్పడం లేదని ఆయన పేర్కొన్నారు. అలాగే దీనికి తోడు ' సర్వర్ ' మొరాయింపుతో రోజుల తరబడి పిల్లాపాపలతో సంబంధిత సచివాలయాల చుట్టూ తిరుగక తప్పడం లేదని వాపోయారు. ఈ అపరిష్కృత సమస్యల దృష్ట్యా, సంబంధిత ప్రభుత్వ అధికారులు ప్రస్తుత నిబంధనలను సవరిస్తూ.. నిర్దిష్టమైన ఆదేశాలను జారీ చేస్తూ సత్వరమే బియ్యం కార్డుదారుల సమస్యలకు పరిష్కారం చేపట్టాలని చిన్నారావు పత్రికా సంబంధిత అధికారులకు మరియు ప్రభుత్వాన్ని కోరారు.

## అంగరంగ వైభముగా స్వామివారి నిత్య కల్యాణం







**సింహాచలం, పెన్ పవర్, మే 28 :** ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింపజేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరముస్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.

## నందమూరి తారకరామారావు జయంతి పురస్కరించుకొని అనాధలకు అన్నదానం

**చోడవరం పెన్ పవర్ మే 28:**నందమూరి తారక రామారావు 102 జయంతిని పురస్కరించుకొని బుచ్చింపేట గ్రామస్తులు సబ్బవరపు బ్రదర్స్ దేవాన్ష్, శశింద్ర బాబు అనాధలకు అన్నదానము ఏర్పాటు చేసారు. దానికి గాను మమత చారిటబుల్ ట్రస్ట్ వారు, గ్రామస్థులు, ఎన్టీఆర్ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని సంతోషం వ్యక్తపరుచారు.





# ఎన్.టి.ఆర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి: జిల్లా కలెక్టర్






**స్టాప్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్త వీధి,పెన్ పవర్,మే 28:**తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహానుభావుడు,మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ఆశయాలను నెరవేర్చడం మనందరిపై భాధ్యతగా ఉందని జిల్లా కలెక్టర్ ఎస్. దినేష్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం నాడు ఎన్టీఆర్ 102వ జయంతి వేడుకలను పాడేరు కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులు అర్పించారు.అనంతరం "మా తెలుగు తల్లికి మల్లె పూదండ" పాటతో కార్యక్రమం ప్రారంభమైంది.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్టీఆర్ సినిమాల ద్వారా పౌరాణిక, చారిత్రక పాత్రల రూపంలో తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించారన్నారు. 1982లో తెలుగు దేశం పార్టీ స్థాపించి "తెలుగు వారికి ఆత్మగౌరవం కావాలి" అనే నినాదంతో రాష్ట్ర రాజకీయాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారని గుర్తు చేశారు.రేషన్ బియ్యం రూ.2కి అందించడం, మహిళా అభివృద్ధి పథకాలు, పేదల గృహ నిర్మాణాలు, విద్యార్థుల కోసం సౌకర్యాలు, ప్రజల వద్దకే పాలన వంటి ఎన్నో కార్యక్రమాలు నేటికీ ఆదర్శంగా నిలుస్తున్నాయని వివరించారు.ఎన్టీఆర్ జయంతి ఒక్క జ్ఞాపక దినంగా కాకుండా, ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టే సందర్భంగా మలుచుకోవాలన్నారు.కార్యక్రమంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు హృదయాలను హత్తుకున్నాయి. పాడేరు ప్రభుత్వ మెడికల్ కళాశాల విద్యార్థిని ఎం.శశిముఖి, ఆమె చెల్లి సాయిశ్రీలు 'విన్నపాలు వినవలె వింత వింతలూ' పాటకు చేసిన నృత్యం, ఓం శాంతి రాజయోగ మెడిటేషన్ సెంటర్ బాలికల సమూహ నృత్యం, ఉపాధ్యాయుడు బాష్కర్ పాడిన 'పుణ్యభూమి నా దేశం' పాటలు సభను అలరించాయి.వారిని కలెక్టర్ ప్రత్యేకంగా సన్మానించారు. జాతీయ గీతాలాపనతో కార్యక్రమం ముగిసింది.

ఈ వేడుకల్లో జేసి, ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి డాక్టర్.ఎం.జే. అభిషేక్ గౌడ, సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్, డిఆర్ఓ పద్మలత తదితర అధికారులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# విశాఖ పశ్చిమ కార్యాలయంలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు






**గోపాలపట్నం, పెన్ పవర్, మే 28 :** స్వర్గీయ నందమూరి తారకరామారావు 102 జయంతి సందర్భంగా విశాఖ పశ్చిమ నియోజకవర్గం కార్యాలయంలో ప్రభుత్వ విప్, పశ్చిమ ఎమ్మెల్యే పెతకం శెట్టి గణబాబు ఆదేశాలు మేరకు ఎన్టీఆర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాడి రమేష్ నాయుడు, మూర్తి పట్నాయక్, గౌరీ, తులసీరామ్, సూర్య కళ, బాలసుబ్రహ్మణ్యం, వార్డు సెక్రటరీ కనక్ కుమార్, జయశంకర్, గునిశెట్టి నాగు, మొదలగువారు పాల్గొన్నారు.

# సినిమా హాల్స్ లో నిబంధనలు తప్పకా పాటించాలి..





**కురుపాం / పార్వతీపురం,పెన్ పవర్, మే 28:** సినిమా హాల్ నిర్వహణలో అనుసరించాల్సిన నిబంధనలు తప్పక పాటించాల్సిందేనని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్.శోభిక యాజమాన్యాన్ని ఆదేశించారు. మండలంలోని నర్సిపురం టీ బి ఆర్ థియేటర్ లో బుధవారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఎం ఆర్ పీ ధరల ప్రకారం తినుబండారాల విక్రయం చేస్తున్నది లేనిది, కాలం చెల్లిన స్నాక్స్ ఉన్నాయా అని పరిశీలించి ఫుడ్ శాంపిల్ లను సేకరించాలని ఆహార భద్రత అధికారి రామయ్యను ఆదేశించారు. కెంటిన్ లో అమ్మకాల ధరలను చూశారు. అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు భద్రతా ప్రమాణాలు, బయటకు వెళ్ళే దారిని నిశితంగా గమనించారు. సినిమా థియేటర్ నిర్వహణలో పారిశుధ్యం, భద్రతకు అధిక ప్రాధాన్యత నివ్వాలని సూచించారు. నిబంధనలు అతిక్రమించి అనధికారికంగా సినిమా టికెట్ల అమ్మకాలు జరిగితే చర్యలు తప్పవని హెచ్చరించారు. మరుగుదొడ్ల నిర్వహణ, భద్రత కోసం ముందు జాగ్రత్తలు పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో తాసీల్దార్ జయలక్ష్మి, వి అర్ ఓ శంకర్ పట్నాయక్, విద్యుత్ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అన్నా క్యాంటీన్లపై అధికారుల పర్యవేక్షణ లోపం

ఆహారనాణ్యత ప్రమాణాలు పాటించకుండా సరఫరా



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, విశాఖపట్నం మే 28:** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టి ప్రారంభించిన అన్న క్యాంటీన్లు పర్యవేక్షణ లోపంతో ఆహార పదార్థాల నాణ్యత లోపం వెలుగులోనికి వస్తున్నాయి. అలాంటి సంఘటన 13 వ వార్డు అన్న క్యాంటీన్లో నాణ్యత లోపించిన మధ్యాహ్న అన్నం నీరు పట్టి వాసన వచ్చింది. ఈ విషయాన్ని స్థానిక కార్పొరేటర్ కెల్లా సునీత దృష్టికి తీసుకుని వెళ్ళగా పరిశీలించిన ఆమె అధికారులతో మాట్లాడతారని అన్నారు.అన్న క్యాంటీన్లో ఆహార పదార్థాలు నాణ్యత లేని సంఘటనలు తరచూ జరుగుతునా ఎండాకాలం వేడిగా వాతావరణంలో ఆహార పదార్థాలు ఆహార నాణ్యతను పరిశీలించవలసిన అవసరం ఉంది.ప్రజలు కూడా నాణ్యత లేని ఆహార పదార్థాలు అప్పుడప్పుడు సరఫరా అవుతున్నాయని.అన్నా క్యాంటీన్ల పై మొదటిలో ఉన్న అధికారుల పర్యవేక్షణ సన్నగిల్లుతున్నాయని ప్రజల ఆరోపిస్తున్నారు.కొంతమంది పార్టీ పెద్దలు గతంలో అన్న క్యాంటీన్లను సందర్శించి లోటుపాట్లను తెలియజేసేవారు. ఇప్పుడు ఇటు వచ్చే వారే లేరు. ఇప్పటికైనా అధికారులు అన్న క్యాంటీన్ పై దృష్టి సారించి నాణ్యత పరమైన లోపాలు లేకుండా ఆహార పదార్థాలను ప్రజలకు అందజేయాలని ప్రజలు కోరుతున్నారు

# తెలుగు ప్రజల ఆత్మగౌరవం స్వర్గీయ ఎన్టీఆర్







**విశాఖ జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు నందవరపు సోములు**

**గోపాలపట్నం, పెన్ పవర్, మే 28 :** దేశ చరిత్రలోనే మొదటిసారి ప్రజాసంక్షేమం కోసం సంక్షేమపథకాలు ప్రవేశపెట్టిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని విశాఖ జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు నందవరపు సోములు అన్నారు. గ్రేటర్ విశాఖపట్నం 92వ వార్డు, పద్మనాభ నగర్లో స్వర్గీయ నందమూరి తారక రామారావు 102వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నందవరపు సోములు మాట్లాడుతూ విశ్వవిఖ్యాత నట సార్వభౌములు, తెలుగు ప్రజల గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి, బడుగు బలహీన వర్గాల శ్రేయస్సే తన ధ్యేయంగా ప్రతీ పేదవాడు కూడు, గూడు,గుడ్డ కలిగి ఉండాలనే దృఢ నిశ్చయంతో శ్రామిక కర్షక బాగు కోసం తెలుగుదేశం పార్టీ చిహ్నాలగా పెట్టి తెలుగుదేశం పార్టీని స్థాపించారని, పార్టీ పెట్టిన తొమ్మిది నెలలకే అధికారంలోకి వచ్చి సంచలనమైన ప్రజాసంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన గొప్ప మానవతా మూర్తి అన్న నందమూరి తారక రామారావు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వార్డు ఉపాధ్యక్షులు అండి బోయిన శ్రీనివాస్, ప్రసంగిస్తూ దేశంలోనే రాజకీయ చైతన్యాన్ని తీసుకువచ్చిన మహనీయుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు ఆయన చూపిన బాటే నేడు భారతదేశంలో రాజకీయ చైతన్యానికి నాంది పలికిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా టి ఎన్ టి యు సి నాయకులు కంపర కనకరాజు, కంపర అప్పారావు, కట్టా పెంటయ్య, కంపర నర్సింగరావు, పద్మనాభ నగర్ మహిళా అధ్యక్షురాలు అమర పిన్ని నాగమణి ,మహిళా సమాఖ్య నాయకులు సాలాపు విజయలక్ష్మి, కుసి కాసులమ్మ, కుసి స్వప్న, అడ్డాల పద్మ ప్రసంగించారు. అనంతరం ఎన్టీఆర్ క్యాలెండర్ ఈ సందర్భంగా ఆవిష్కరించి పంపిణీ చేశారు. వృద్ధులకు దివ్యాంగులకు రొట్టెలు పాలు స్వీట్లు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో శ్రీపతి రాజేష్ , అక్క వరపు మనోజ్ కుమార్, కొలిపాక వెంకటరమణ ,ముదపాక శివ, కనకేశ్వరరావు, ఉదగిరి శ్రీనివాసరావు ,కంపర శంకరరావు కంచిపాటి నాగరాజు, కంచిపాటి వెంకటరమణ మొదలగు స్థానిక నాయకులతోపాటు మహిళలు పాల్గొన్నారు.

# చింతపల్లి డిగ్రీ కళాశాలలో ఎన్టీఆర్ జయంతి వేడుకలు

• ప్రిన్సిపల్ డాక్టర్ ఎం విజయభారతి



**చింతపల్లి పెన్ పవర్ మే 28 :** చింతపల్లి డిగ్రీ కళాశాలలో ఎన్టీఆర్ జయంతి వేడుకలు అట్టహాసంగా జరిగాయి ప్రభుత్వ డిగ్రీ కళాశాల చింతపల్లి ప్రిన్సిపాల్ విజయభారతి ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు గారి జయంతి వేడుకలు ఈ కార్యక్రమములో తెలుగు సినిమా నటుడు, తెలుగుదేశం పార్టీ స్థాపకుడు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి తెలుగువారు "అన్నగారు" అనిఅభిమానంతో పిలుచుకొనే ఎన్టీఆర్, తెలుగు , తమిళం , హిందీ, గుజరాతీ భాషలలో కలిపి దాదాపు 303 చిత్రాలలో నటించాడు పలు బార్లు స్వయంగా నిర్మించి, మరెన్నో చిత్రాలకు దర్శకత్వం కూడా వహించాడు. అనేక పౌరాణిక, జానపద, సాంఘిక చిత్రాలలోపాడినిమెప్పించాడు. రాముడు, కృష్ణుడు వంటి పౌరాణిక పాత్రలెన్నో పోషించి తెలుగు వారి హృదయాలలో శాశ్వతంగా, – ఆరాధ్య దైవంగా నిలచిపోయాడు. ఎన్టీఆర్ 1982 మార్చి 29 న తెలుగుదేశం పేరుతో ఒక రాజకీయపార్టీ ని స్థాపించి కేవలం 9 నెలల్లోనే ఆంధ్ర ప్రదేశ్లో కాంగ్రెస్ పార్టీ అధిపత్యానికి తెరదించుతు అధికారాన్ని కైవసం చేసుకుని 10వ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి తరువాత మూడుదఫాలు,7సంవత్సరాల పాటు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గా పనిచేసి, ఇప్పటి వరకు అత్యధిక కాలం పనిచేసిన ముఖ్య మంత్రిగా నిలిచాడు.ఈకార్యక్రమంలో కళాశాలచరిత్రఅధ్యాపకులు శ్రీ నాగేశ్వరరావుఎన్టీఆర్.వేషధారణలో ప్రత్యేక ఆకర్షణ గా కాషాయ వస్త్రాలు ధరించి నివాళులు అర్పించారు. మరియ ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారి అయినటు వంటి. వి. ఈశ్వర్ విద్యార్ధిని విద్యార్థులు పాల్గొన్నారు

# 41 వార్డులో ఘనంగా ఎన్టీఆర్ 102వ జయంతి వేడుకలు



**విశాఖ సౌత్ పెన్ పవర్ మే 28:** విశాఖ సౌత్ నియోజకవర్గం పరిధిలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రివర్యులు కీర్తిశేషులు విశ్వవిఖ్యాత నటసార్వభౌమ నటరత్న డాక్టర్ నందమూరి తారక రామారావు 102 వ జన్మదిన సందర్భంగా 41 వ వార్డు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు జిల్లా తెదేపా క్రిస్టియన్ మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు ఐతి రవిబాబు చేతుల మీదుగా ఈ నిరాశ్రయులైన వారికి భోజన ప్యాకెట్లు పంపిణీ కార్యక్రమం జరిగినది అనంతరం ఆయన మాట్లాడుతూ నందమూరి తారక రామారావు నటనలోనే అత్యంత కీర్తి ప్రతిష్టలు దక్కించుకొని తరువాత ప్రజలకు సేవ చేసుకోవాలని ఉద్దేశంతో 1982 లో పార్టీ పెట్టి అనతి కాలంలో అనగా తొమ్మిది నెలల్లోనే తెలుగుదేశం ప్రభుత్వాన్ని స్థాపించి తెలుగు వాడి సత్తా ఏమిటో యావత్ భారతానికే తెలియజేసినటువంటి మహోన్నత వ్యక్తి అంతేకాకుండా ఆయన కళా రంగంలో ఉండేటప్పుడు కూడా వరదలు వచ్చేటప్పుడు ఆయన జోలి పట్టి ప్రజలకు సహాయం అందించారు ఆయనని అనుసరించి చాలామంది పెద్దలు కూడా వరద బాధితులే గాని ఇంకొక విధంగా నష్టపోయినటువంటి ప్రజలకే గానీ సహాయ సహకారాలు చాలామందించారు అంతేకాకుండా ప్రభుత్వం వచ్చిన తర్వాత వినూత్నమైన పథకాల ద్వారా తెలుగు ప్రజలను ఆకట్టుకున్నారు ఉదాహరణకు కిలో బియ్యం రెండు రూపాయలకి ప్రతి ఆడబిడ్డకు ఆస్తిలో సమాన హక్కు ఇవే కాకుండా ప్రజలే దేవుళ్ళు సమాజమే దేవాలయం అనే నినాదంతో పేద ప్రజలకు కూడు గూడు గుడ్డ అనే ఆయన అనేక సంక్షేమ కార్యక్రమాలు తోపాటు అభివృద్ధి కార్యక్రమాలు కూడా చేసి ఉన్నారు ఇప్పుడు వాటిని ప్రస్తుత విజనరీ లీడర్ నారా చంద్రబాబునాయుడు అవి కొనసాగించడమే కాకుండా వాటికి మెరుగులు దిద్ది అనేక రకాలుగా ప్రజలకు సంక్షేమ పథకాలు గాని అభివృద్ధి కార్యక్రమాలు గాని చేస్తూ ఆంధ్రప్రదేశ్ ని స్వర్ణాంధ్రప్రదేశ్గా తీర్చి దిద్దుతున్నారు అనడం లొ సందేశం లేదని ఒక సందేశంలో తెలియజేశారు

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సానబోయిన ఫ్రాన్సిస్, పిల్లి గోవిందరాజు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

# నాటుసారా అమ్ముతున్న నలుగురు వ్యక్తులు అరెస్ట్



**కురుపాం /జియ్యమ్మ వలస , పెన్ పవర్, మే -28,** మండలంలోని చినమేరంగి, చినదొడిజ గ్రామల్లో కురుపాం ప్రోహిబిషన్ %ఒ% ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ పి. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అక్రమంగా నాటు సారా తయారీ కేంద్రాలపై దాడులు నిర్వహించి ఇద్దరిని అదుపులోకి తీసుకొని వారి వద్దనుండి 20 లీటర్లు నాటుసారా 30 కేజీల బెల్లం సీజ్ చేసినట్లు సీఐ శ్రీనివాసరావు తెలిపారు.

అలాగే 400 లీటర్ల పులిసిన బెల్లం ఊటను ధ్వంసం చేసినట్లు సీఐ తెలిపారు.

నాటుసారా వండుతున్న చినదొడిజ గ్రామానికి చెందిన బిడ్డిక వెంకటేశ్ ను నాటుసార తయారి కొరకు బెల్లం సప్లయ్ చేసిన బుగత సంతోష్ కుమార్, రావాడరామభద్ర పురం గ్రామం ,ఇద్దరిపై కేసు నమోదు చేశామన్నారు.

అలాగే చినమేరంగి గ్రామంలో నాటుసారా విక్రయాలు చేస్తున్న బొమ్మాళి అనసీల్ కుమార్, సిరిపురపు అశోక్ కుమార్ వద్ద నుండి 20 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకుని వారిని కూడా అరెస్టు చేయడం జరిగిందన్నారు.

గ్రామాలలో ఎవరైనా అక్రమంగా నాటుసారా తయారీ రవాణా,అమ్మకాలు చేసినా అటువంటి వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ శ్రీనివాసరావు అన్నారు. నవోదయ 2.0 లో భాగంగా గ్రామాలను గ్రీన్ విలెజ్ గా ప్రకటించడానికి ప్రజలు అందరు సంహకరించాలని నాటుసారాను అరికట్టడానికి సంబంధించిన సమాచారం ఎక్సైజ్ డిపార్ట్మెంట్ ఇవ్వవలసిందిగా కోరారు.

సమాచారం ఇచ్చిన వారి వివరాలు గొప్యంగా ఉంచబడతాయని సీఐ తెలిపారు. ఈ కార్యక్రమం ఎస్ ఐ రాజశేఖర్,సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి



**పెన్ పవర్: జి.మాడుగుల.అల్లూరి సీతారామరాజు జిల్లా మే (28 )** జి.మాడుగుల మండలం కొక్కెరపల్లి ఘాట్లో బస్సును తప్పించబోయి వెనకాతల కూర్చున్న పాంగి జుంబో బస్సు వెనకాతల టైర్ల కింద పడి నుజ్జు నుజ్జయ్ అక్కడికక్కడే మృతి చెందింది.గూడెంవీధి మండలం పాములాయి గ్రామానికి చెందిన పాంగి జుంబో నిన్న ఒరిస్సాలో జరిగిన చావుకార్యానికి వెళ్లి తిరిగి బైక్ మీద ముగ్గురు వస్తుండగా ప్రమాదం జరిగిందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు యాక్సిడెంట్ ని జి. మాడుగుల పోలీస్ స్టేషన్ వారు వివరాలు తెలుసుకొని కేసు నమోదు చేస్తున్నారు

# రెండవ రోజు ఉల్లాసంగాసాగిన యోగ ఆంధ్ర కార్యక్రమాలు

కొమరోలు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఉదయం 7 గంటల నుంచి 8 గంటల వరకు సాగిన యోగా శిక్షణ తరగతులు.

పాల్గొన్న వివిధ శాఖల అధికారులు సిబ్బంది.









**కొమరోలు పెన్ పవర్ మే 28**

యోగ ఆంధ్ర ప్రోగ్రాం కార్యక్రమాల్లో భాగంగా కొమరోలు లోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో రెండవ రోజు బుధవారం కూడా యోగా శిక్షణ కార్యక్రమాలు ఉల్లాసంగా సాగాయి. జిల్లా కలెక్టర్ తమీం అన్సరియా ఆదేశాల మేరకు ఈనెల 27వ తేదీ నుంచి కొమరోలు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎంపీడీవో సయ్యద్ మస్తాన్ వలి అధ్యక్షతన యోగా శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి .ఉదయం 7 గంటల నుంచి 8 గంటల వరకు యోగ ఆసనాలపై యోగా మాస్టర్లు జయరామయ్య, పొట్టి సుబ్బారావు తదితరులు శిక్షణ ఇస్తున్నారు. మొదటిరోజు మంగళవారం ఉత్సాహంగా, ఉల్లాసంగా శిక్షణా తరగతులు జరిగాయి. కాగా బుధవారం రెండవ రోజు కూడా శిక్షణా తరగతులు ఉల్లాసంగా సాగాయి. యోగా మాస్టర్లు వివిధ రకాల యోగ ఆసనాలను వేసి కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు సిబ్బందికి అవగాహన కల్పిస్తూ శిక్షణ ఇచ్చారు. ఆ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, గ్రామ సచివాలయాల కార్యదర్శులు, సిబ్బంది,,వీఆర్వోలు మండల పరిషత్ తాసిల్దార్ కార్యాలయం, వెలుగు కార్యాలయం ,విద్యుత్ శాఖ కార్యాలయం, సిబ్బంది అంగన్వాడి టీచర్లు, ఆయాలు, ఆశా కార్యకర్తలు తదితరులు ఉత్సాహంగా పాల్గొని శిక్షణా తరగతులు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు .శిక్షణా తరగతులు ఈ నెల 31 తేదీ వరకు కొనసాగునున్నాయని, అందువల్ల అన్ని శాఖల అధికారులు సిబ్బంది పాల్గొని యోగ ఆసనాలపై అవగాహన పొందాలని ఎంపీడీవో కోరారు.

## పర్చూరు-ఇంకొల్లు రహదారికి భూమి పూజ

ఎమ్మెల్యే ఏలూరి విశేష కృషితో రోడ్డుకు మహర్దశ

పనులు ప్రారంభించిన తెలుగుదేశం పార్టీ నేతలు

ఎమ్మెల్యే ఏలూరికి ధన్యవాదాలు తెలిపిన నేతలు



**రిపోర్టర్ ఇంకొల్లు, పెన్ పవర్ మే 28**

పర్చూరు- ఇంకొల్లు పాత మద్రాస్ రోడ్డు నిర్మాణ పనులకు బుధవారం భూమి పూజ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని కొబ్బరికాయలు కొట్టి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు.గత వైసిపి పాలనలో రోడ్డు అర్ధాంతరంగా నిలిచిపోవడంతో ప్రజలు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడడంతో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రత్యేక చొరవతో ప్రభుత్వం రోడ్డు నిర్మాణ పనులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ రోడ్డు నిర్మాణానికి 23.88 కోట్లు ప్రభుత్వం మంజూరు చేశారు. యుద్ధ ప్రాతిపదికన పనులు ప్రారంభించాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అధికారులను ఆదేశించారు. దీంతో అధికారులు మీద పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే ఏలూరి చేసిన కృషిని కొనియాడారు. గత వైసిపి ఐదేళ్ల పాలనలో రోడ్లు అస్తవ్యస్తంగా మారాయన్నారు. ఎమ్మెల్యే ఏలూరి ప్రత్యేక కృషితో నిలిచిన రోడ్డు పనులను ప్రారంభమయ్యాయని ఆనందం వ్యక్తం చేశారు. రోడ్డు నిర్మాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి జనార్దన్ రెడ్డిని ఎమ్మెల్యే ఏలూరి కలిసి పనులు ప్రారంభించేందుకు నిధులు మంజూరు చేయించారని గుర్తు చేశారు. ఎమ్మెల్యే ఏలూరి ఆదేశాల మేరకు పనులు నాణ్యత ప్రమాణాలతో యుద్ధ ప్రాతిపదికను పూర్తి చేయాలని నాయకులు కోరారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజల పక్షాన ఎమ్మెల్యే ఏలూరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పర్చూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు షంషుద్దీన్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు పాలేరు రామకృష్ణ, బోడంపూడి సుబ్బారావు, బేతపూడి సురేష్, కృష్ణయ్య, గుంజి వెంకట్రావు, బోడావుల శివయ్య, శ్రీనివాసరావు, కొల్లూరి శివాజీ, చిలుకూరి శ్రీనివాసరావు, మల్లేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ 102వ జయంతి వేడుకలు



**కావలి పెన్ పవర్- మే 28**

కావలి పట్టణంలో ఎన్టీఆర్ 102వ జయంతి వేడుకలను స్థానిక ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి సూచనల మేరకు కావలి టీడీపీ శ్రేణులు బుధవారం ఘనంగా నిర్వహించారు. మాగుంట పార్వతమ్మ ట్రంక్ రోడ్డులో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి టీడీపీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా టీడీపీ శ్రేణులు మాట్లాడుతూ దివంగత నందమూరి తారకరామారావు 1982లో పార్టీ స్థాపించి, పేద ప్రజలకి సేవలు అందించడానికి కృషి చేశారన్నారు. సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు అనే నినాదం ద్వారా పేదవాళ్లకి ఆశ కల్పించారన్నారు. తెలుగుదేశం పార్టీ స్థాపనతో తెలుగు ప్రజల ఆత్మగౌరవం పెరిగిందన్నారు. పేద, బడుగు బలహీన వర్గాలకు సేవలు అందించడానికి టీడీపీ నిత్యం కృషి చేస్తుందన్నారు. ఎన్టీఆర్ 102వ జయంతి వేడుకలు తెలుగుదేశం పార్టీ చరిత్రలో ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తాయన్నారు. ప్రజల ఆత్మగౌరవాన్ని పెంచే విధంగా భవిష్యత్ లోనూ కార్యక్రమాలు కొనసాగుతాయన్నారు. ఎన్టీఆర్ చేసిన సేవలను, తెలుగు సినీ పరిశ్రమకు అందించిన విశ్వ విఖ్యాతిని వారు ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి, పోట్లూరి శ్రీనివాసులు, యేగూరి చంద్రశేఖర్, పెద్ద ఎత్తున టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహానాడుకు భారీ సంఖ్యలో తరలి వెళ్లిన టిడిపి శ్రేణులు





**చంద్రశేఖరపురం, పెన్ పవర్ మే 28**

కడపలో నిర్వహించే మహానాడు కార్యక్రమానికి కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పిలుపుమేరకు చంద్రశేఖరపురం మండల టిడిపి అధ్యక్షులు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మండలం నుంచి పెద్ద సంఖ్యలో టిడిపి నాయకులు కార్యకర్తలు రెండో రోజు కూడా భారీగా తరలి వెళ్లారు ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు జెండా ఊపి ప్రారంభించారు. ఈ రోజు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అన్న నందమూరి తారక రామారావు 102వ జయంతి సందర్భంగా పలువురు టిడిపి నాయకులు మాట్లాడుతూ ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించి ఎన్నికలలో విజయం సాధించి ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టి పేదల ప్రజల కోసం రెండు రూపాయల కిలోబియ్యంను ప్రవేశపెట్టి పేదల హృదయాల్లో చిరస్థాయిగా గుర్తింపు తెచ్చుకొన్న మహా నాయకుడు అన్న ఎన్టీఆర్ అని కొనియాడారు. మండల వ్యవస్థ ద్వారా ప్రజల వద్దకు పరిపాలన తీసుకొచ్చిన ఘనత అన్న ఎన్టీఆర్ ది అని అన్నారు. ఇవే కాకుండా మహిళలకు స్వయం సహాయ సంఘాల వ్యవస్థ పేదల కోసం పలు సంక్షేమ పథకాలు రాష్ట్ర అభివృద్ధికి కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో చీప్ సొసైటీ జిల్లా అధ్యక్షులు తోడేటి గోపి, మండల ప్రధాన కార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, మండల టిడిపి నాయకులు చావా చంద్రశేఖర్, క్లస్టర్ ఇంచార్జి యన్. సి. మాలకొండయ్య, లక్ష్మీదేవి, క్లస్టర్ ఇన్చార్జీలు బత్తుల



వెంకటాద్రి, కోనంగి వెంకట కొండయ్య, పోకల మాల్యాద్రి, వెంకట్రామయ్య తదితరులు తరలి వెళ్లారు. కోవిలంపాడు గ్రామంలో కడపలో నిర్వహించే మహానాడు కార్యక్రమానికి ఒంగోలు పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధి షేక్ రజ్జాబ్ బాషా ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు షేక్ నాయబ్ రసూల్, ఖాజావలి, పెద్ద ఖాజావలి, షేక్ ఖలీల్ తదితరులు బయలుదేరారు.

# జిల్లాను సస్య శ్యామలం చేసే పథకాల అమలు పై దృష్టి సారించాలి

## - జల జీవన్ మిషన్ నోడల్ అధికారులు



**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ మే 28**

సవాళ్ళను అధిగమించి జిల్లాను సస్యశ్యామలం చేసేలా పథకాలను అమలు చేయడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జలజీవన్ మిషన్ కేంద్ర ప్రభుత్వ నోడల్ అధికారులు వాగేష్ తివారీ, డా. దినేష్ కుమార్ పెరివాల్ చెప్పారు. జలజీవన్ మిషన్ కింద జిల్లాలో చేపట్టిన పనులను పరిశీలించేందుకు వచ్చిన వీరు జిల్లా కలెక్టరు ఏ. తమీమ్ అన్సారియాతో కలిసి బుధవారం సంబంధిత అధికారులతో ప్రకాశం భవనంలో సమావేశం నిర్వహించారు. ఆర్ డబ్ల్యూ ఎస్ ఎస్ఈ బాలశంకర రావు మాట్లాడుతూ ఐఐయం పనుల పురోగతిని పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. జిల్లాలోని నీటి వనరులు, నీటి పరీక్షా కేంద్రాలు, పైపు లైన్లు, కుళాయి కనెక్షన్ ల గురించి తెలియజేశారు. డోమా పిడి జోసఫ్ కుమార్ మాట్లాడుతూ జిల్లా భౌగోళిక పరిస్థితిని, వర్షపు నీటిని ఒడిసి పట్టిందుకు, భూగర్భ నీటి మట్టాన్ని, పచ్చదనాన్ని పెంచేందుకు, నీటి వనరుల మరమ్మతులకు చేపట్టిన చర్యలను వివరించారు. ఫారం పాండ్స్, కమ్యునిటి వాటర్ హార్వెస్టింగ్ పాండ్స్, రూఫ్ వాటర్ హార్వెస్టింగ్, కందకాలు, సోక్ పిట్స్ తదితర నిర్మాణాల వలన కలిగిన ప్రయోజనాలను వివరించారు. జిల్లా కేంద్రంలోని తమ కార్యాలయంలో జల శక్తి కేంద్రాన్ని ఏర్పాటు చేశామని చెప్పారు. డోమా తో పాటు ఆర్ డబ్ల్యూ ఎస్, ఇరిగేషన్, గ్రౌండ్ వాటర్ శాఖల సిబ్బంది ఈ కేంద్రంలో అందుబాటులో ఉంటారని, ప్రజలకు అవసరమైన సమాచారాన్ని అందిస్తారని ఆయన తెలిపారు. గ్రౌండ్ వాటర్ డిడి విద్యాసాగర్ మాట్లాడుతూ 2023-24 నీటి సంవత్సరంలో జిల్లాలోని 12 మండలాలలోని 93. గ్రామాలను పరిమితికి మించి భూగర్భ జలాలను వాడినట్లుగా గుర్తించామన్నారు. అయితే జిల్లా యంత్రాంగం చేపట్టిన చర్యల వలన భూగర్భ నీటి మట్టం ఏడాదిలోనే సగటున 3 మీటర్లు పెరిగిందన్నారు. దీనిపై వాగేష్ తివారీ స్పందిస్తూ జిల్లాలోని క్షేత్రస్థాయి పరిస్థితిని పరిశీలించేందుకు ఈ నెల 29,30వ తేదీలలో గొట్టిపడియ ఇన్టేక్ వెల్ తో పాటు వివిధ ప్రాంతాలలో పర్యటిస్తామన్నారు. ఇందులో భాగంగా ముందుగా జిల్లా వ్యాప్తంగా ఉన్న పరిస్థితిని తెలుసుకునేందుకు ఉన్నత స్థాయిలో ఈ సమావేశం నిర్వహించినట్లు చెప్పారు. భౌగోళిక పరిస్థితుల వలన సమస్యలు ఎదురవుతున్నా వాటిని సవాలుగా తీసుకుని సాగు, తాగు నీటి పరంగా ప్రజలకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా ప్రత్యేక దృష్టి పెట్టి చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశం లో డిపిఓ గొట్టిపాటి వెంకటనాయుడు, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస రావు, ఇతర అధికారులు, థర్డ్ పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.



## మహానాడు 2వ రోజూ అదే ఉత్సాహం

### - పాల్గొన్న ఉమ్మడి ప్రకాశం నేతలు

**క్రైం రిపోర్టర్ ఒంగోలు,పెన్ పవర్ మే 28**

కడప లో జరుగుతున్న మహానాడు -2025 కార్యక్రమంలో రెండో రోజూ ఉమ్మడి ప్రకాశంజిల్లా కు చెందిన మంత్రులు,శాసన సభ్యులు,ఇతర నేతలు అదే ఉత్సాహంతో పాల్గొన్నారు.








# యోగాంధ్ర శిక్షణా కార్యక్రమం

**సీతారాంపురం పెన్ పవర్-మే 28**

స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు బుధవారం ఉదయం యోగాంధ్ర శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో మండలంలోని సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు. వాళ్లకి యోగాలోని మేలుకోలు నేర్పించారు. రేపటినుండి సచివాలయం పరిధిలో యోగాంధ్ర శిక్షణా కార్యక్రమంలో ప్రతి ఒక్క సచివాల సిబ్బంది పాల్గొని మరియు సచివాలయ పరిధిలో ఉన్నటువంటి పబ్లిక్ తో అవగాహన కల్పించి శిక్షణా కార్యక్రమంలో పాల్గొని నోట్ కామ్ ఫొటోస్ సచివాలయం గ్రూపులో పోస్ట్ చేయవలసిందిగా కోరడమైనది ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భాస్కర్. బ్యూటీ ఎంపీడీవో భార్గవి. ఏవో మరియు సచివాలయ సిబ్బంది స్టాప్ పాల్గొన్నారు.



పెన్ పవర్
నెల్లూరు । తిరుపతి । చిత్తూరు

## కడప మహానాడు ప్రాంగణంలో మలిశెట్టికి ప్రశంసలు



**కావలి పెన్ పవర్ మే 28**

రాష్ట్ర తెలుగుదేశం కార్యదర్శి మరియు మాజీ కావలి ఏఎంసీ చైర్మన్ మలిశెట్టి వెంకటేశ్వర్లు పాదయాత్రలో లోకేష్ యువగడం పాదయాత్రలో కావలికి విచ్చేసిన సందర్భంగా కావలి పట్టణంలో ఉదయగిరి బ్రిడ్జి సెంటర్లో ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలు కట్అవుట్లు వెల్కమ్ ద్వారాలను అప్పట్లో చూచి యువ నాయకుడు లోకేష్ శభాష్.... అని టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర మరియు మలిశెట్టి వెంకటేశ్వర్లు ను ప్రత్యేకంగా అభినందించారు. ఏర్పాటు చేసిన తోరణాలను ఆయన ఎంతగానో అలరించాయి. అప్పటిలో ఆ విషయం కావలిలోనే కాకుండా జిల్లాలో సంచలనంగా ఉండడం గమర్నరం. అలాగే ప్రస్తుతం కడపలో జరుగుతున్న మహానాడు ప్రాంగణంలో లోకేష్ భారీ ఫ్లెక్సీలతో అక్కడ తెలుగుదేశం పార్టీ మంత్రులను నాయకులను కార్యకర్తలను అందర్నీ ఆకట్టుకోవడం విశేషం. కడపలో కూడా తెలుగుదేశం పార్టీ మంత్రులు, నాయకులు ఏర్పాటు చేసిన భారీ కటౌట్ లను చూసి మలిశెట్టిని అందరూ ప్రశంసించడం జరిగింది. కావలి పట్టణానికి రాష్ట్రంలోనే ఒక ప్రత్యేక గుర్తింపు ఒక ప్రత్యేకత ఉందని అక్కడ మహానాడులో చర్చించుకోవడం విశేషం.

## నాలుగు నెలల జీతాలు వెంటనే చెల్లించాలి

**సి.ఐ.టి.యు. ఆధ్వర్యంలో కమిషనర్ కు వినతి పత్రం అందజేస్తున్న కార్మికులు.**



**కావలి పెన్ పవర్ - మే 28**

పట్టణంలో డైలీ పారిశుద్ధ్య కార్మికు లుగా పనులు చేస్తున్న వారికి 4 నెలలు జీతాలు చెల్లించాలని కోరుతూ బుధవారం సి.ఐ.టి.యు. ఆధ్వర్యంలో కార్మికులు మున్సిపల్ కమిషనర్ జి శ్రావణ్ కుమార్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు పట్టణ కార్యదర్శి వై కృష్ణమోహన్ మాట్లాడుతూ పట్టణంలో డైలీ కార్మికులుగా పనులు చేస్తున్న వారికి నాలుగు నెలల జీతాలు ఇవ్వలేదని దీని వలన వారి కుటుంబాలు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. విరందరూ నిరుపేదలని తక్కువ జీతాలతో ఎక్కువ పనులు చేస్తున్నారని వీరు కరోనా కష్టకాలంలో కూడా ప్రాణాలను ఫణంగా పెట్టి పనులు చేశారని వీరికి జీతాలు కూడా పెంచడం లేదని పనికి తగిన జీతాలు ఇవ్వడం లేదని తక్కువ జీతాలు ఇచ్చి ఎక్కువ పనులుచేయించడం ఇది ఎక్కడి న్యాయమని అన్నారు. మున్సిపల్ అధికారులు పనులు చేయించుకోవడం తప్ప వారికి జీతాలు పెంచే ఆలోచన చేయడం లేదని మరి తక్కువ జీతాలు ఇచ్చి పని ఎక్కువ చేయించడం ఇది చాలా అన్యాయమని అంతేకాకుండా కరోనా కష్ట కాలంలో పనులు చేసిన వారిని అప్కాస్ లో చేర్చడం లేదని, 60 సంవత్సరాల పేరుతో తొలగించిన కార్మికుల కుటుంబాలలో ఒకరిని పనుల్లో పెట్టుకోవాల్సి ఉన్నా అలా జరగడం లేదని ఇప్పటికైనా అధికారులు స్పందించి రిటైర్డ్ అయిన వారి కుటుంబాలలో ఒకరిని పనుల్లో పెట్టుకోవాలని డైలీ కార్మికులకు నాలుగు నెలలు జీతాలతో పాటు ఆప్కాస్ లో చేర్చాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు తురక శీనయ్య, బిరదల మహేష్, బాబు తోపాటు కార్మికులు పాల్గొన్నారు.

# డీలర్లు బాధ్యతగా పనిచేయాలి.

**జూన్ 1వ తేదీ నుండి రేషన్ షాపుల వద్దే సరుకులు పంపిణీ -తాహసిల్దార్ పి .శ్రావణ్ కుమార్**

**కావలి రూరల్ - పెన్ పవర్ - మే 28.**

దారిద్ర్యరేఖకు దిగువ ఉన్న ప్రజలకు అందించే నిత్యవసర సరుకుల పంపిణీ మళ్లీ మొదటికి వచ్చింది. వైసిపి ప్రభుత్వం హయాంలో ఇంటి వద్దకే రేషన్ పేరుతో ఏర్పాటు చేసిన వాహనాలకు స్వస్తి పలికి..గతంలో మాదిరిగానే లబ్ధిదారులు ఇకనుంచి రేషన్ షాపుల వద్దకే వెళ్లి సరుకులు తీసుకోవాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియను జూన్ 1 వ తేదీ నుండి అమలు చేసేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తుంది అందులో భాగంగా కావలి మండల పరిధిలో ఉన్న చౌక దుకాణాల డీలర్లు తో బుధవారం తాహసిల్దార్ పి శ్రావణ్ కుమార్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ మాట్లాడుతూ చౌక దుకాణాల డీలర్లు బాధ్యతగా పనిచేయాలని దుకాణాలు సక్రమంగా నిర్వహిస్తూ కార్డుదారులకు సకాలంలో నిత్యవసర సరుకులు అందించాలన్నారు. ప్రతి చౌక దుకాణం వద్ద తప్పకుండా స్టాక్ బోర్డు ఏర్పాటు చేసి ప్రతిరోజు స్టాక్ వివరాలు తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. చౌక దుకాణం నందు లీగల్ మెట్రాలజీ సర్టిఫికెట్ కాపీను అందుబాటులో ఉంచాలన్నారు. అధికారులు మీ షాపుకు వచ్చినప్పుడు కచ్చితంగా డీలర్లు అందుబాటులో ఉండాలని తెలిపారు. డీటీలు సకాలంలో చెల్లించాలన్నారు. 15



రోజులపాటు కార్డుదారులకు సరుకులు ఇవ్వాలన్నారు. గ్రామాల్లో సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలన్నారు. ప్రభుత్వం ఎండియు వాహనాలను ఆపరేటర్లను రద్దుచేసి తిరిగి పాత విధానాన్ని పునర్దించిందని డీలర్లు జాగ్రత్తగా చేసుకోవాలన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి



తెచ్చి పరిష్కరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డిప్యూటీ తాహసిల్దార్ విజయమ్మ, డిప్యూటీ ఎమ్మార్వో వివి మురళీధర్ రాజు ,ఆర్ ఐ. మోహన్, సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్ రావు ,మరియు డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

## చేజర్ల కార్యాలయంలో ఘనంగా ఎన్టీఆర్ 102 వ జయంతి వేడుకలు.

**తెలుగుదేశం పార్టీలో ఎన్టీఆర్ తో కలసి పనిచేసే అదృష్టం నాకు కలిగింది.**

**కేంద్ర ప్రభుత్వం ఎన్టీఆర్కూ భారతరత్న అవార్డు ప్రకటించాలి.**



**పెన్ పవర్ నెల్లూరు ప్రతినిధి మే 28**

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు 102 జయంతి సందర్భముగా, కోవూరు లోని చేజర్ల వేంకటేశ్వర రెడ్డి కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వేంకటేశ్వర రెడ్డి మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారక రామారావు నటుడిగా,నిర్మాతగా,దర్శకుడిగా ఎవరూ సాధించలేనన్ని విజయాలు సాధించారు. సినీ రంగంలో మకుటం లేని మహారాజుగా వెలుగొందారు అన్నారు. తెలుగుదేశం పార్టీని స్థాపించిన కేవలం తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి వచ్చి గిన్నిస్ బుక్ రికార్డు సృష్టించిన స్వర్గీయ నందమూరి తారక రామారావు,రాజకీయాలకు కొత్త అయిన 40 సంవత్సరాల క్రితం ఆయన ప్రవేశపెట్టిన పథకాలు, నేడు దేశం అంతా అమలువతున్నాయంటే ,అదే ఆయన గొప్పతనం కు నిదర్శనం అన్నారు. పేద వాడికి కనీసావసరాలైన కుడు, గూడు , గుడ్డ ఇవ్వడమే నా సిద్ధాంతం అని చెప్పి, ఆచరణలో చూపించిన గొప్ప మానవతావాది. నేడు ప్రపంచ దేశాలు మాటడుతున్న ఆహారభద్రత ఆవశ్యకతను1982 లోనే గుర్తించిన మొట్టమొదటి నాయకుడు ఎన్టీఆర్. 1983 వరకూ వరి అన్నం అనేది కొన్ని వర్గాలకు,కొన్ని ప్రాంతాలకు పరిమితమైన రోజుల్లో రూ 2 కిలో బియ్యం పథకం ప్రవేశపెట్టి ప్రతి పేదవాని ఆకలి తీర్చారు అని పేదవారి కోసం దేశంలోనే ప్రప్రథమంగా పక్కాఇల్లు కటించి ఇవ్వాడమే కాకుండా,ఇంజనీరింగ్,మెడికల్ కళాశాలలో ఉన్న క్యాపిటేషన్ ఫీజు విధానాన్ని రద్దు చేసి ఎంసెట్ విధానాన్ని ప్రవేశపెట్టి పేదవారు కూడా ఇంజనీర్లు, డాక్టర్లు అయ్యే అవకాశం కల్పించారు అన్నారు. మహిళల కు ఆస్తిలో సమాన హక్కు కల్పించి,వారికి మరియు బిసిలకు స్థానిక సమస్థలల్లో రిజర్వేషన్లు కల్పించారు. తమిళనాడు కు త్రాగునీరు ఇచ్చే పథకం ను రైతులకు ఉపయోగపడే విధంగా మార్పులు చేసి,తెలుగుగంగ ప్రజాక్టు ను రూపొందించి, దానిలో భాగంగా సోమశిల ప్రాజెక్టు ను విస్తరించి,కండలేరు డ్యాం నిర్మించి నెల్లూరు జిల్లాల్లో 2.5 లక్షలు ఎకరాలకు సాగునీరు అందించిన రైతు భాంధవుడు ఎన్టీఆర్ అన్నారు. తెలుగుజాతికే కాకుండా దేశానికే ఎనలేని సేవలు అందించిన స్వర్గీయ నందమూరి తారక రామారావు కి కేంద్ర ప్రభుత్వం వెంటనే భారతరత్న ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తూ,ఆయన జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళి అర్పిస్తున్నామని అన్నారు .ఈ కార్యక్రమంలో పంతంగి రాము, కలికి సత్యనారాయణ రెడ్డి,ఇంటూరి విజయ్ కుమార్,ఇందుపూరు మురళీ కృష్ణ రెడ్డి,కుక్కటి గోపాల్, దువ్వూరు రంగారెడ్డి, మహ్మద్, గోగ్రిపాటి నరసింహారావు, వేమయ్య,వేణుగోపాల్,పూల రాంబాబు,సోనగిరి బాబు, కలీల్, నారాయణ,కాకి భగవాన్,పుల్లూరు మధన్ మోహన్, తాళ్ళపాక లక్ష్మయ్య, చల్లా మురళి తదితరలు పాల్గొన్నారు.

## సినిమా థియేటర్లను పరిశీలించిన ఆర్డిఓ, తాహసిల్దార్

**టికెట్ల రేట్లు ప్రభుత్వం నిర్ణయించిన**
**రేట్ల కన్నా ఎక్కువ అమ్మితే కఠిన చర్యలు**
**కూల్ డ్రింక్స్, స్నాక్స్, ఎంఆర్పి రేట్లు కన్నా ఎక్కువ అమ్మకూడదు.**





**కావలి పెన్ పవర్ - మే 28**

కావలిలోని సినిమా థియేటర్లను బుధవారం ఆర్డిఓ వంశీకృష్ణ, తాహసిల్దార్ పి శ్రావణ్ కుమార్ తో కలిసి పరిశీలించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కావలిలోని మానస, వెంకటేశ్వర, స్రవంతి థియేటర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సినిమా థియేటర్ యొక్క లైసెన్సు ను చెక్ చేయడం జరిగిందన్నారు సీటింగ్ కెపాసిటీ ,క్యాంటీన్, పార్కింగ్ ప్లేస్, ఫైర్ ఎగ్జిట్ పరిశీలించడం జరిగిందన్నారు. క్యాంటీన్ లోని స్నాక్స్ రేట్లు పరిశీలించడం జరిగింది అన్నారు. టికెట్ల రేటును ప్రభుత్వం నిర్ణయించిన రేట్ల కన్నా ఎక్కువ అమ్మినచో కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. అదేవిధంగా కూల్ డ్రింక్స్,స్నాక్స్ , వాటర్ బాటిల్స్ ఎంఆర్పి రేట్లు కన్నా ఎక్కువ అమ్మకూడదని ఆయన తెలిపారు. వీటిని అతిక్రమించినచో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## వి ఎస్ యూలో ఘనంగా ఎన్టీఆర్ 102వ జయంతి వేడుకలు



**వెంకటాచలం, (పెన్ పవర్) మే 28**

రాష్ట్ర ప్రభుత్వ ఉత్తరువుల మేరకు కాకుటూరులోని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ ప్రాంగణంలోని సివి రామన్ సెమినార్ హాల్ నందు డాక్టర్ నందమూరి తారక రామారావు 102వ జయంతిను పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు గారు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...... నందమూరి తారక రామారావు కేవలం గొప్ప సినీనటుడిగా మాత్రమే కాకుండా, ప్రజాస్వామ్య పరిరక్షకుడిగా, ప్రజల హక్కుల కోసం పోరాడిన నాయకుడిగా నిలిచారు. ఆయన నాయకత్వం, త్యాగం, విశ్వాసం వంటి విలువలు యువతకు చిరస్మరణీయమైన ప్రేరణ. తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని తిరిగి తెచ్చిన నాయకుడు ఎన్టీఆర్. అలాంటి మహానుభావుడిని మనం తరతరాలకూ స్మరించుకోవాలి" అని అన్నారు. నందమూరి తారక రామారావు జీవితాన్ని పరిశీలించినప్పుడు, సాధారణ కుటుంబం నుండి ప్రారంభమై, సినీ రంగంలో ఉన్నత శిఖరాలకు చేరుకుని, రాజకీయాలలో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగించిన మహనీయుడిగా ఆయన ప్రతిష్ఠ పెరిగింది. సమాజంలో సమానత్వం, న్యాయం, మరియు ఆత్మగౌరవం కోసం ఆయన సాగించిన పోరాటం ప్రతి ఒక్కరికీ ఆదర్శం కావాలి. విద్యార్థులు ఆయన జీవితం నుంచి కార్యసిద్ధి కోసం పట్టుదల, సేవాభావం, నాయకత్వ లక్షణాలు నేర్చుకోవాలి," అని ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఎన్టీఆర్ జీవితాన్ని గమనిస్తే, పట్టుదల, సంకల్పబలము, ప్రజల పట్ల ప్రేమ, మరియు పరిపూర్ణ నాయకత్వ లక్షణాలు స్పష్టంగా కనిపిస్తాయి. విద్యార్థులు చదువుతో పాటు సమాజం పట్ల బాధ్యతతో కూడిన వ్యక్తులుగా ఎదగాలి. ఎందుకంటే 'ఒక మంచి పౌరుడిగా మారడం' అనేది నేటి యువత ముందు ఉన్న గొప్ప లక్ష్యం." అని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సిహెచ్. విజయ, %ıగజ్బు% డైరెక్టర్ ఆచార్య అందే ప్రసాద్, పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ ఆర్. మధుమతి, అదనపు పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ ఎన్ఓ గోపాల్, డాక్టర్ హనుమారెడ్డి , డాక్టర్ చెంచురెడ్డి , డాక్టర్ త్రివేణి , ఉప రిజిస్ట్రార్ డాక్టర్ సి.ఎస్. సాయిప్రసాద్ రెడ్డి , అసిస్టెంట్ రిజిస్ట్రార్ డాక్టర్ జి. సుజయ్ కుమార్, అలాగే బోధన మరియు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ 102వ జయంతి వేడుకలు

**సీతారాంపురం పెన్ పవర్-మే 28**

స్థానిక తెలుగుదేశం పార్టీ ఆఫీసు నందు ఎన్టీఆర్ 102 వ జయంతి వేడుకలు ఆ పార్టీ కార్యకర్తలు నాయకులు కలసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తర్వాత ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు అనంతరం కేక్ కట్ చేసి ఎన్టీఆర్ అమర్ రహే. అంటూ నినాదాలు చేశారు. మండల కన్వీనర్ కప్పా ప్రభాకర్ మాట్లాడుతూ దివంగత నందమూరి తారక రామారావు గారు 1982 పార్టీ స్థాపించి పేద ప్రజలకు సేవలు అందించడానికి కృషి చేశారన్నారు. అనంతరం మండల ప్రధాన కార్యదర్శి విడిగా రమేష్ మాట్లాడుతూ. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో పేదవాళ్ళకి ఆశ కల్పించారన్నారు తెలుగుదేశం పార్టీ స్థాపనతో తెలుగు ప్రజలు ఆత్మగౌరవం పెరిగిందన్నారు పేద బడుగు బలహీన వర్గాల సేవలందించడానికి టిడిపి పార్టీ నిత్యం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు సోమనబోయిన రాజశేఖర్. టిడిపి యువ నాయకులు పసుపులేటి వికాస్ బాబు. తోట ఏడుకొండలు. భాష తదితరులు పాల్గొన్నారు.



# టీడీపీ టచ్ లోకి మరో ఎంపీ



**హైదరాబాద్ పెన్ పవర్:** వైసీపీ నుంచి ఒక్కొక్క నేత పార్టీని వీడి వెళ్లిపోతున్నారు. ముఖ్యమైన నేతలు ఇప్పటికే పార్టీని వదిలివెళ్లిపోవడంతో ఇప్పటికే కొన్ని నియోజకవర్గాల్లో ఆ ప్రభావం పడిందనే చెప్పాలి. అదే సమయంలో జగన్ వ్యవహార శైలిని నచ్చని మరికొందరు కూడా పార్టీని వీడి వెళ్లేందుకు సిద్ధమవుతున్నారని తెలిసింది. త్వరలోనే ఒక ముఖ్యనేత కీలక ప్రకటన చేయనున్నట్లు సమాచారం. గత ప్రభుత్వ హయాంలో కీలకంగా వ్యవహరించిన నేత పార్టీకి త్వరలోనే గుడ్ బై చెప్పనున్నారని అందుతున్న సమాచారాన్ని బట్టి తెలుస్తోంది. టీడీపీ నేతల ప్రలోభాల వల్ల కావచ్చు. లేదా జగన్ వ్యవహార శైలి ఇక మారదని భావించి పార్టీని వీడటమే మంచిదన్న నిర్ణయానికి ఆయన వచ్చినట్లు తెలిసింది. వైసీపీని ఇప్పటికే మాజీ మంత్రులు బాలినేని శ్రీనివాసులురెడ్డి, అవంతి శ్రీనివాస్ లతో పాటు సామినేని ఉదయభాను, కిలారు రోశయ్య కూడా పార్టీని వీడారు. దీంతో పాటు విజయసాయిరెడ్డి కూడా పార్టీకి రాజీనామా చేసి రాజకీయాలకు ప్రస్తుతం దూరంగా ఉంటున్నారు. ఇక ఇదే సమయంలో మోపిదేవి వెంకటరమణ నమ్మకమైన నేతగా ఉన్న ఆయన కూడా పార్టీకి గుడ్ బై చెప్పారు. రాజ్యసభ సభ్యులు నలుగురు రాజీనామా చేసి వెళ్లిపోవడంతో ఇక ఎవరూ రాజీనామా చేసే అవకాశం లేదని చెబుతున్నారు. కానీ వైసీపీ హయాంలో కీలకంగా వ్యవహరించిన వారిపై వరస కేసులు నమోదు అవుతుండటంతో పార్టీని వీడే వారి సంఖ్య ఎక్కువగా ఉంటుందని చెబుతున్నారు. జగన్ ను మానసికంగా దెబ్బకొట్టాలంటే వైసీపీ నుంచి అవసరం లేకపోయినా పార్టీలో తీసుకునేందుకు టీడీపీ సిద్ధమయింది. ఇందులో భాగంగా మరొక రాజ్యసభ సభ్యుడికి గాలం వేసినట్లు తెలిసింది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రాజ్యసభ పదవి పొందిన వారిలో ఒకరితో టీడీపీ నేతలు టచ్ లోకి వెళ్లారని చెబుతున్నారు. ప్రస్తుతం వైసీపీలో ఏడుగురు రాజ్యసభ సభ్యులున్నారు. వారిలో వైవీ సుబ్బారెడ్డి, గొల్ల బాబూరావు, నిరంజన్ రెడ్డి, మేడా రఘునాథ్ రెడ్డి, ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, పిల్లి సుభాష్ చంద్రబోస్, పరిమళ్ నత్వానీలు ఉన్నారు. వీరిలో వైవీసుబ్బారెడ్డి జగన్ కు బాబాయి కావడంతో ఆయన బయటకు వెవెళ్లే అవకాశంలేదు. ఆయనకు జగన్ కీలక బాధ్యతలను పార్టీలో అప్పగించే అవకాశాలున్నాయి. ఒక పిల్లి సుభాష్ చంద్రబోస్ జగన్ కు నమ్మకంగా ఉంటున్నారు. నిరంజన్ రెడ్డి, ఆళ్ల అయధ్య రామిరెడ్డి, మేడా రఘునాథరెడ్డి లు తాము పార్టీని వీడేది లేదని చెప్పారు. అయితే వైవీ తప్పించి మిగిలిన ఆరుగురిలో పరిమళ్ నత్వానీ పదవీ కాలం త్వరలోనే పూర్తవుతుంది. దీంతో మిగిలిన ఐదుగురిలో ఒకరిపై తెలుగుదేశం పార్టీ గురిపెట్టింది. వీరిలో ఒకరితో ఇప్పటికే టీడీపీలో టచ్ లోకి వెళ్లినట్లు సమాచారం అందుతుంది. రాజీనామాతో ఖాళీ అయిన స్థానంలో తిరిగి వారికే పదవి ఇస్తామని చెప్పడంతో పాటు వారి కుటుంబంలో ఒకరికి కీలక పదవి ఇస్తామని చెప్పడంతో ఆయన వైసీపీకి రాజీనామా చేయడానికి రెడీ అవుతున్నట్లు సమాచారం. త్వరలోనే దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన వెలువడే అవకాశముంది.

# మూడు మార్గాల్లో సీ ప్లేన్...

**హైదరాబాద్ పెన్ పవర్:** ఏపీలో పర్యాటక రంగానికి పెద్ద పీట వేస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. రాష్ట్రవ్యాప్తంగా సీప్లేన్ సేవలను ప్రారంభించనుంది. దీని ద్వారా పర్యాటకులను ఆకర్షించేందుకు ప్రయత్నాలు చేస్తోంది. మొదటి దశలో అమరావతి, తిరుపతి, గండికోట నుంచి సేవలు మొదలుకానున్నాయి. ఈసీ ప్లేన్ ప్రయాణంతో పర్యాటక రంగానికి ఊతమిచ్చినట్లు అవుతుంది. తక్కువ ఖర్చుతో మారుమూల ప్రాంతాలకు విమాన సౌకర్యం కలగనుంది. ఉద్యోగ ఉపాధి అవకాశాలు సైతం మెరుగుపడే ఛాన్స్ ఉంది. కూటమి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పర్యాటక అభివృద్ధిపై దృష్టి పెట్టింది. ముఖ్యంగా విదేశీ పర్యటకులను ఆకట్టుకునే విధంగా ఏపీలో పర్యాటక పాలసీ తెచ్చేందుకు ప్రయత్నాలు చేసింది. అవి ఇప్పటికే ఒక కొలిక్కి వచ్చినట్లు కనిపిస్తున్నాయి. అందులో భాగంగానే రాష్ట్రంలో త్వరలో సీ ప్లేన్ అందుబాటులోకి తీసుకొచ్చే పనిలో పడింది ఏపీ ప్రభుత్వం.సాధారణంగా విమానాలుగాలిలో ఎగురుతాయి. అయితే ఈ సీ ప్లేన్ లు జలాశయంలో నీటిపై తేలియాడుతూ%ౌ% ఆపై నింగిలోకి ఎగిరి విహరించేలా ప్లాన్ చేస్తున్నారు. కేంద్ర పౌర విమానయాన సంస్థ దేశవ్యాప్తంగా 56 మార్గాల్లో సీ ప్లేన్ సేవలు అందించేందుకు టెండర్లు పిలిచింది. ఏపీలో 11 ప్రాంతాలను గుర్తించింది. వాటిలో ఎనిమిది ప్రాంతాల నుంచి సేవలు నడిపేందుకు టెక్నో ఫీజుబిలిటీ నివేదిక, డి పి ఆర్ తయారీకి టెండర్లు పిలిచారు. రాష్ట్రంలో మొదటి దశలో మూడు చోట్ల సేవలు ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారు.ఈ తొలి విడతకు సంబంధించి ప్రకాశం బ్యారేజీ, తిరుపతిలోని కళ్యాణి డాం, గండికోట నుంచి సేవలు ప్రారంభించనున్నారు. అమరావతి తో పాటు గండికోట డిపిఆర్ బాధ్యతలను రైట్స్ సంస్థకు అప్పగించారు. తిరుపతి డిపిఆర్ బాధ్యతలను ఫీడ్బ్యాక్ హైవే సంస్థకు అప్పగించారు. ఆసక్తి ఉన్న సంస్థలతో అధికారులు చర్చలు కూడా జరుపుతున్నారు. అయితే మొత్తం 32 మార్గాలలో ఈ సీప్లేన్ రాకపోకలు సాగించేలా ప్రణాళిక రూపొందించారు. మొదటి దశలో చేపట్టే మూడు మార్గాలకు దగ్గర్లో ఎయిర్పోర్టు ఉండడం విశేషం. సిప్లేన్ సేవలు సాధారణ విమాన సర్వీసులతో కలిపి అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోంది. విమాన ఖర్చుల కంటే తక్కువగా టిక్కెట్లు అందుబాటులోకి తేవాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. అయితే ఇప్పటికే ఏపీలో సీ ప్లేన్ సేవలు అందుబాటులోకి వచ్చాయి. గత ఏడాది నవంబర్ 9న విజయవాడలోని పున్నమి ఘాట్ నుంచి శ్రీశైలం వరకు సిప్లేన్ ను ప్రభుత్వం ప్రయోగాత్మకంగా పరిశీలించిన సంగతి తెలిసిందే. ట్రయల్ రన్ లో సీఎం చంద్రబాబు, కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ప్రయాణం చేశారు. అది విజయవంతం కావడంతోనే కొత్తగా మూడు మార్గాల్లో సీ ప్లేన్ సేవలు ప్రారంభించేందుకు నిర్ణయించారు.

# మహిళల భద్రత కోసం శక్తి యాప్

**హైదరాబాద్ పెన్ పవర్:** ఏపీలో మహిళల భద్రత కోసం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శక్తి వాట్సాప్ నంబర్‌ను అందుబాటులోకి తీసుకు వచ్చారు. వాట్సాప్ భాగస్వామ్యంతో అత్యవసర సమయాల్లో మహిళలు నేరుగా ఫిర్యాదు చేయొచ్చు. వాట్సాప్ కాల్, సాధారణ ఫోన్ కాల్ చేసినా బాధితులను వేగంగా గుర్తించి శక్తి టీమ్స్ సాయం చేస్తాయి.ఏపీలో మహిళల భద్రత కోసం “శక్తి వాట్సప్ నంబర్”ను ఏపీ పోలీస్ శాఖ అందుబాటులోకి తీసుకొచ్చింది. అత్యవసర సమయాల్లో కాల్ చేసినా, మెసేజ్ చేసినా స్పందించేలా వాట్సాప్ నంబర్‌ను అందుబాటులోకి తెచ్చాయి.మహిళలు అత్యవసర సమయాల్లో నేరుగా పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు శక్తి వాట్సాప్ నంబర్ 79934 85111 ను డీజీపీ హరీష్ గుప్తా మంగళవారం ప్రారంభించారు. మహిళలు, చిన్నారుల భద్రత కోసం ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ భాగస్వామ్యంలో ఈ సేవల్ని ప్రారంభించారు.ఏపీ ప్రభుత్వం కొద్ది నెలల క్రితం తీసుకొచ్చిన “శక్తి” యాప్‌కు ప్రజల నుంచి చక్కటి ఆదరణ లభించింది. ఈ క్రమంలో మహిళల భద్రత కోసంఉమెన్ అండ్ చైల్డ్ సేఫ్టీ వింగ్” ఆధ్వర్యంలో శక్తి వాట్సప్ నంబర్ 79934 85111 అందుబాటులోకి తీసుకు వచ్చారు.మంగళగిరి రాష్ట్ర పోలీస్ ప్రధాన కార్యాలయంలో జరిగిన ఒక కార్యక్రమంలో డీజీపీ హరీష్ కుమార్ గుప్తా శక్తి వాట్సప్ నంబర్ ను ప్రారంభించారు. ఆపదలో ఉన్న మహిళలు శక్తి వాట్సప్ నంబరుకు కాల్ చేసినా, మెసేజ్ చేసినా సంబంధిత కమాండ్ కంట్రోల్ రూమ్ కు సంకేతాలు వెళ్లిన వెంటనే శక్తి టీమ్స్ సత్వరమే స్పందించి ఆపదలో ఉన్న మహిళలను ఆదుకుంటాయని చెప్పారు. 24/7 శక్తి వాట్సాప్ నంబర్ అందుబాటులో ఉంటుందని డీజీపీ వివరించారు. సాంకేతికత సహాయంతో మహిళలు, చిన్నారులపై జరిగే అఘాయిత్యాలకు చెక్ పెట్టేందుకు ఈ నంబర్ ఉపయోగపడుతుందని చెప్పారు. మహిళలు విధిగా తమ మొబైల్ లో శక్తి వాట్సప్ నంబర్ ను సేవ్ చేసుకోవాలరి ఐజీ రాజకుమారి కోరారు

# తూర్పుగోదావరి జనసేనకు ఇచ్చేశారా...

**రాజమండ్రి, మే 28, పెన్ పవర్:** తూర్పుగోదావరి జిల్లా కాపు సామాజికవర్గం నేతలు టీడీపీలో ఉంటే వారికి భవిష్యత్ లోనూ పదవులు కష్టమేనా? అంటే అవుననే అనిపిస్తుంది. ఎందుకంటే తూర్పు గోదావరి జిల్లాలో కాపు సామాజికవర్గానికి చెందిన టీడీపీ నేతలకు ఈసారి కేబినెట్ లో స్థానం దక్కలేదు. కాపులు అంటే జనసేన అని ముద్రపడిపోయింది. దీంతో గత కొన్ని దశాబ్దాలుగా టీడీపీ కోసం పనిచేస్తున్న కాపు నేతలు ఈసారి పదవులు లేకుండా పోవడానికి జనసేన కారణమని చెప్పక తప్పదు. ఎందుకంటే మంత్రివర్గం కూర్పులో కాపు సామాజికవర్గానికి చెందిన ముగ్గురికి పదవులు లభించాయి. అందులో పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన నిమ్మల రామానాయుడు, నెల్లూరుకు చెందిన నారాయణ, శ్రీకాకుళం జిల్లాకు చెందిన అచ్చెన్నాయుడులకు మాత్రమే దక్కాయి. వాసంశెట్టి సుభాష్ కు లభించినా శెట్టి బలిజ కావడంతో కాపులు పరిగణనలోకి తీసుకోరు తూర్పు గోదావరి జిల్లా టీడీపీలో సీనియర్ నేతలు లేరంటే లేరని కాదు. చాలా మంది ఉన్నారు. నిమ్మకాయల చినరాజప్ప, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, యనమల రామకృష్ణుడు, జ్యోతుల నెహ్రూ, వేగేళ్ల జోగేశ్వరరావు వంటి వారు ఉన్నప్పటికీ వారికి మంత్రి పదవులు దక్కలేదు. జనసేనకు చెందిన పవన్ కల్యాణ్, కందుల దుర్గేష్ వంటి వారికి పదవులు లభించడంతో ఇక టీడీపీలో కాపు సామాజికవర్గానికి చెందిన నేతలకు మంత్రి పదవులు ఇవ్వలేకపోయారు. ఇక నామినేటెడ్ పదవుల విషయంలోనూ తూర్పు గోదావరి జిల్లాలో జనసేనలో ఉన్న కాపు నేతలకే ప్రాధాన్యత దక్కుతుండటంతో కొంత టీడీపీ నేతల్లో అసహనం వ్యక్తమవుతుంది. టీడీపీలో కూటమి ప్రభుత్వం ఉన్నంత కాలం తమకు పదవులు రావని నేతలు డిసైడ్ అయ్యారు. ఒకరకంగా చెప్పాలంటే తూర్పు గోదావరి జిల్లాను జనసేనకు రాసిచ్చినట్లే కనపడుతుందని ఒక టీడీపీ సీనియర్ నేత వ్యాఖ్యానించారంటే పరిస్థితికి అద్దం పడుతుంది.




పవన్ కల్యాణ్ సూచించిన వారికే తూర్పు గోదావరి జిల్లాలో నామినేటెడ్ పదవుల నుంచి అన్ని రకాల పదవులు లభిస్తుండటంతో ఇక అటు వైపు చూడటం కూడా వృధా అని నేతలు భావించే పరిస్థితికి వచ్చారు. టీడీపీ అధినేత చంద్రబాబు కూడా తూర్పు గోదావరి జిల్లాలో ప్రభావితం చేయగలనేత పవన్ కల్యాణ్ అని భావించి జనసేనకే ప్రాధాన్యత ఇస్తున్నారు. అందుకే ఇప్పుడు తూర్పు గోదావరి జిల్లాలోని టీడీపీ నేతలు సైకిల్ ఎక్కి రాజకీయంగా ప్రయాణించడం కంటే గాజు గ్లాసు పట్టుకోవడం మంచిదన్న నిర్ణయానికి వచ్చారు. ఒకప్పుడు కంచుకోటగా... తూర్పు గోదావరి జిల్లా అంటే ఒకప్పుడు టీడీపీకి కంచుకోట. బలమైన ఓటు బ్యాంకు కూడా ఉంది. కేవలం కాపు సామాజికవర్గమే కాకుండా ఆ జిల్లాలో ఉన్న బీసీలతో పాటు మిగిలిన సామాజికవర్గం నుంచి కూడా ఎన్టీఆర్ హయాం నుంచి టీడీపీకి అండగా నిలిచింది.

అలాంటి చోట గత ఏడాది కాలం నుంచి టీడీపీ నేతల్లోనూ క్యాడర్ లోనూ నిరాశ నిస్పృహలు అలుముకున్నాయి. కొందరు నేతలు బహిరంగంగానే బయటపడుతున్నప్పటికీ మరికొందరు మాత్రం లోలోపల మదనపడుతున్నారు. అధికారంలో ఉండేందుకు ఇంకా నాలుగేళ్లు సమయం ఉండటంతో వేచి చూద్దామని ధోరణిలో మరికొందరు నేతలున్నారు. అందుకే తమ రాజకీయ భవిష్యత్ ను గోదారిలో కలపవద్దంటూ పార్టీ నేతలు అధినాయకత్వానికి మొరపెట్టుకుంటున్నారు.

# మహానాడులో అంతా చినబాబుదే

**హైదరాబాద్ పెన్ పవర్:** కడప మహానాడులో నారా లోకేశ్ స్పెషల్ అట్రాక్షన్ గా నిలిచారు. మహానాడు వేదికగా ఆరు శాసనాలను ప్రకటించారు. నారా లోకేశ్ ప్రసంగం కూడా కార్యకర్తలే తనకు అధినేతలు ఆయన చెప్పుకొచ్చారు. భవిష్యత్ లో తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలకే పెద్దపీట వేస్తుందని కూడా మహానాడు వేదికగా లోకేశ్ హామీ ఇచ్చారు. కార్యకర్తలు నేతలపైన ఆధారపడవద్దని జనంలోకి వెళ్లాలని, అప్పుడే వెతుక్కుంటూ తెలుగుదేశం పార్టీ మీ వెంట వస్తుందని నారా లోకేశ్ అసలు సీక్రెట్ చెప్పుకొచ్చారు. కార్యకర్తల సంక్షేమానికి తమ పార్టీ ఎప్పుడూ పాటుపడుతూనే ఉంటుందని, అందుకే దేశంలో ఏ పార్టీకి లేనంతగా కోటి సభ్యత్వాలు ఒక్క తెలుగుదేశం పార్టీకి మాత్రమే ఉన్నాయని లోకేశ్ అన్నారు.. ఇక నారా లోకేశ్ ఈ మహానాడులో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎన్నికవుతారన్న ప్రచారం ఊపందుకోవడంతో ఉన్నత స్థాయిలో ఉన్న నేతల నుంచి దిగువ స్థాయి నేతల వరకూ నారా లోకేశ్ దృష్టిలో పడటానికి ప్రయత్నించేందుకు ఎక్కువ పాటుపడుతున్నట్లు కనిపించింది. నారా లోకేశ్ ప్రసంగానికి మంచి రెస్పాన్స్ రావడం బట్టి లోకేశ్ నాయకత్వాన్ని తాము సమర్థిస్తున్నామని చప్పట్లతో చెప్పకనే నేతలు, కార్యకర్తలు చంద్రబాబుకు చెప్పేశారు. ప్రధానంగా తనకు పుంగనూరులో అంజిరెడ్డి తాత, మంజుల అక్క, పల్నాడులో తోట చంద్రయ్య తనకు స్ఫూర్తి అంటూ చెప్పుకొచ్చిన లోకేశ్ వారిని ఆదర్శంగా తీసుకుని తాను ముందుకు వెళతానని కూడా చెప్పుకొచ్చి కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపారు... నారా లోకేశ్ కు ఈ మహానాడు ఎంతో ప్రత్యేకం. ఇప్పటి వరకూ ఎన్ని మహానాడులు జరిగినప్పటికీ గత మహానాడులో పార్టీ అధికారంలో లేదు. అయినా లోకేశ్ అప్పుడు తన ప్రసంగంతో కొంత కార్యకర్తల్లో ఉత్సాహం నింపినా, కడప జిల్లాలో జరిగే మహానాడు మాత్రం తనలోని నాయకుడిని కార్యకర్తలకు చూపించిన తర్వాత మాత్రమే ఆయన లీడర్ గా ఎదిగానని చెప్పుకోవడానికి ఏమాత్రం సంకోచించలేదు. 2019 ఎన్నికల్లో ఓటమి పాలయిన మంగళగిరి నుంచి మాత్రమే పోటీ చేసి తిరిగి గెలవడంతో పాటు యువగళం పాదయాత్రతో కార్యకర్తలను, నేతలను ఏకం చేయడంలో లోకేశ్ సక్సెస్ అయిన తీరు కూడా పార్టీలో ఆయన ఎదుగుదలకు కారణమయిందని చెప్పాలి. అందుకే లోకేశ్ వెనక ఎవరు ఉన్నారన్నది పక్కన పెడితే ఆయన ఆలోచనలు, తీసుకునే నిర్ణయాలు, అందుబాటులో ఉండే సమయం వంటివి అదనపు బలాలుగా మారాయని చెప్పకతప్పదు.



### పదవులు తెచ్చే వేదిక

ఆంధ్రప్రదేశ్ రాజకీయాలను పరిశీలిస్తే ఆశ్చర్యకరమైన విషయాలు బయటకు వస్తాయి. తెలుగుదేశం పార్టీ స్థాపించి దాదాపు నాలుగు వసంతాలు కావడంతో అక్కడ పుట్టి.. పెరిగిన రాజకీయ నేతలు తర్వాత మంచి స్థానంలోకి వెళ్లారు. కొందరు ముఖ్యమంత్రులు కాగా, మరికొందరు కీలకమైన మంత్రి పదవులను దక్కించుకున్నారు. ఒకప్పుడు కాంగ్రెస్ నుంచి వచ్చి బయటకు వెళ్లిన వారు ఇతర పార్టీల్లో చేరి మంత్రులుగా చేరిన వారు అధికంగా కనిపించే వారు. కానీ ఇప్పుడు మాత్రం రెండు తెలుగు రాష్ట్రాల్లో తెలుగుదేశం పార్టీ నుంచి వచ్చిన వాళ్లే మంత్రులు, ముఖ్యమంత్రులుగా అధికంగా ఉండటం కనిపిస్తుంది. టీడీపీ ఆవిర్భావం నుంచి ఉన్న వాళ్లు వివిధ కారణాలతో పార్టీ మారి ముఖ్యమంత్రులగానో, మంత్రులుగానో మారిపోయారు. తాజాగా మహానాడు కడపలో జరుగుతున్న సమయంలో ఈ అంశం హాట్ టాపిక్ గా మారింది. ఎన్టీఆర్ హయాం నుంచి మహానాడు ప్రారంభమయింది. నాడు మహానాడులో పాల్గొని తర్వాత రాజకీయాల్లో ఉన్నత స్థాయికి వెళ్లిన వారు, అమాత్యపదవులు అందుకున్న వారు ఎందరో ఉన్నారు. ఇప్పుడు రెండు తెలుగు రాష్ట్రాలలో ఎక్కువ మంది పొలిటీషియన్స్ తెలుగుదేశం పార్టీలో రాజకీయ ఓనమాలు దిద్ది తర్వాత ఎదిగి బుగ్గకార్లు ఎక్కిన వారు అనేక మంది ఉన్నారు. మహానాడులో ఇది చర్చనీయాంశంగా మారింది. అతెందుకు రెండు తెలుగు రాష్ట్రాలు విడిపోయిన తర్వాత తెలంగాణకు ముఖ్యమంత్రులు అయిన ఇద్దరూ టీడీపీకిచెందిన వారే. కేసీఆర్, రేవంత్ రెడ్డి అక్కడి నుంచి వచ్చిన వారే. నాడు జరిగిన మహానాడులో వారు చేసిన ఉపన్యాసాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అందుకే నేటి తరం రాజకీయ నేతలకు మహానాడుతో విడదీయరాని బంధం ఉంది. నాడు మహానాడు వేదికపై ఉన్న రోజా, అవంతి శ్రీనివాస్, కొడాలి నాని, విడదల రజిని వంటి వారు వైసీపీ హయాంలో మంత్రులయ్యారు. ఇక కేసీఆర్ పదేళ్లు పాటు అధికారంలో ఉన్నప్పుడు కేబినెట్ లో ఉన్న వారిలో ఎక్కువ మంది టీడీపీ నుంచి వచ్చిన వారే. గంగుల కమలాకర్, ఎర్రబెల్లి దయాకర్ రావు, కడియం శ్రీహరి, తలసాని శ్రీనివాస యాదవ్ వంటి వారు మంత్రి పదవులు దక్కించుకున్నారు. ఇప్పుడు రేవంత్ రెడ్డి కేబినెట్ లోనూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు తుమ్మల నాగేశ్వరరావు, సీతక్క వంటి వారు కూడా టీడీపీ నుంచి ఓనమాలు నేర్చుకుని వచ్చిన వారే. అందుకే టీడీపీ ఇప్పుడు రెండు రాష్ట్రాల్లో రాజకీయంగా ఎదిగేందుకు వేదికగా మారిందని చెప్పాలి.

# పోలీస్ స్టేషన్ కు బారికేడ్ల వితరణ

**హైదరాబాద్ పెన్ పవర్:** పట్టణంలోని పట్టణ పోలీస్ స్టేషన్, రూరల్ పోలీస్ స్టేషన్ లకు భారతి సిమెంట్ కంపెనీకి చెందిన 20 బారికేడ్లను వితరణగా అందించారు. బుధవారం ఎమ్మిగనూరు పట్టణం లోని శ్రీ సాయి రాఘవేంద్ర ట్రేడర్స్ ఆధ్వర్యంలో భారతి సిమెంట్ కంపెనీ రాయలసీమ డిప్యూటీ మేనేజర్ ప్రతాప్ రెడ్డి, టెక్నికల్ హెడ్ ఓబుల్ రెడ్డి, కరణం దేవేంద్ర రెడ్డి, కర్నూలు జిల్లా అసిస్టెంట్ మేనేజర్ ఇక్బాల్, టెక్నికల్ ఆఫీసర్ ఉదయ్ కిరణ్ ,పట్టణ సీఐ శ్రీనివాసులు, రూరల్ ఎస్సై శ్రీనివాసులు కలసి బారికేడ్లను ప్రారం భించారు. ఈ సందర్భంగా భారతి సిమెంట్ కంపెనీ రాయలసీమ డిప్యూటీ మేనేజర్ ప్రతాపరెడ్డి మాట్లాడుతూ సామాజిక సేవలో భాగంగా భారతి సిమెంట్ తరపున రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో ప్రతి ఏడాది ఏదో ఒక రూపంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా ఈ ఏడాది ట్రాఫిక్ రూల్స్ గురించి ప్రజలలో అవగాహన కల్పించి ప్రమాదాల నివారించే చర్యలో భాగంగా బారికేడ్లను వితరణగా అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎమ్మిగనూరు పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో 15 భారీ బారికేడ్లను రూరల్ పోలీస్ స్టేషన్ పరిధికి 5 భారికేడ్లను వితరణగా అందించడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ సీఐ శ్రీనివాసులు మాట్లాడుతూ ట్రాఫిక్ నియంత్రణకు బారికేడ్లు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు .ఈ బార్కెట్ల వల్ల ట్రాఫిక్ నియంత్రణ రోడ్డు ప్రమాదాలు నివారణకు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసులు రఘునాథ్, శివప్రసాద్, భారతి సిమెంట్ కంపెనీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పంత్‌కు రూ. 30లక్షల ఫైన్.. కారణమిదే..!

- లక్నో జట్టు స్లో ఓవర్ రేట్ కారణంగా పంత్‌కు భారీ జరిమానా
- ఈ సీజన్‌లో నియమావళిని మూడోసారి ఉల్లంఘించిన ఎల్ఎస్‌జీ
- ఇంపాక్ట్ ప్లేయర్ సహా లక్నో ప్లేయర్లు అందరికీ రూ. 12 లక్షల చొప్పున ఫైన్



**హైదరాబాద్ పెన్ పవర్:** మంగళవారం రాత్రి రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ)తో జరిగిన మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్ (ఎల్ఎస్‌జీ) కెప్టెన్ రిషబ్ పంత్‌కు రూ. 30 లక్షల ఫైన్ పడింది. లక్నో జట్టు స్లో ఓవర్ రేట్‌తో బౌలింగ్ చేయడమే ఇందుకు కారణం. ఈ నేపథ్యంలో లక్నో జట్టుకు బీసీసీఐ జరిమానా వేసింది. ఇంపాక్ట్ ప్లేయర్ సహా లక్నో ప్లేయర్లు అందరికీ రూ. 12 లక్షల చొప్పున జరిమానా విధించింది. ఈ సీజన్‌లో నియమావళిని మూడోసారి లక్నో జట్టు ఉల్లంఘించినట్లు ఐపీఎల్ తన ప్రకటనలో పేర్కొంది. అందుకే జట్టు కెప్టెన్ అయిన పంత్‌కు రూ. 30 లక్షలు ఫైన్ వేసినట్లు చెప్పింది. లక్నో జట్టులోని మిగతా ఆటగాళ్లకు రూ. 12 లక్షలు లేదా 50 శాతం ఫీజులో కోత విధించనున్నారు. కాగా, నిన్నటి హై స్కోరింగ్ మ్యాచ్‌లో బెంగళూరు జట్టు ఆరు వికెట్ల తేడాతో లక్నోపై ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. మొదట బ్యాటింగ్ చేసిన లక్నో నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 227 పరుగులు చేసింది. కానీ, ఆర్‌సీబీ ఈ భారీ లక్ష్యాన్ని నాలుగు వికెట్లు మాత్రమే కోల్పోయి, మరో ఎనిమిది బంతులు మిగిలి ఉండగానే ఛేదించింది. ఎల్ఎస్‌జీ సారథి రిషబ్ పంత్ అజేయ శతకం చేసినా తమ జట్టుకు విజయాన్ని అందించలేకపోయాడు. ఈ మ్యాచ్‌లో అతడు 61 బంతుల్లో 118 రన్స్ చేసి నాటౌట్‌గా నిలిచాడు. కానీ ఆర్సీబీ కెప్టెన్ జితేశ్ శర్మ 85 పరుగుల అద్భుత ఇన్నింగ్స్ తో లక్నో జట్టుకు విజయాన్ని దూరం చేశాడు. ఈ సీజన్‌ను లక్నో పాయింట్ల పట్టికలో ఏడో స్థానంతో ముగించింది. 14 మ్యాచులాడిన ఆ జట్టు 6 విజయాలు మాత్రమే నమోదు చేసింది. మరోవైపు ఆర్‌సీబీ ఈ గెలుపుతో పాయింట్ల పట్టికలో రెండో స్థానానికి దూసుకెళ్లి, క్వాలిఫయర్-1కు అర్హత సాధించింది. గురువారం చండీఘడ్‌లో పంజాబ్ కింగ్స్ (పీబీకేఎస్)తో రాయల్ ఛాలెంజర్స్ తలపడనుంది.

# ఇండియా, ఇంగ్లాండ్ టెస్ట్ సిరీస్.. ఫ్రీగా లైవ్ స్ట్రీమింగ్ ఎందులో చూడాలంటే..?



**హైదరాబాద్ పెన్ పవర్:** జూన్ 20 నుంచి ఇంగ్లాండ్, ఇండియా జట్ల మధ్య 5 మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ ప్రారంభం కానుంది. మరో 25 రోజుల్లో ఈ మెగా సిరీస్ ప్రారంభం కానుంది. 2025-2027 టెస్ట్ సైకిల్ లో భాగంగా టీమిండియాకు ఇదే తొలిసారి. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, అశ్విన్ రిటైర్మెంట్ ప్రకటించిన భారత జట్టు ఆడుతున్న తొలి సిరీస్ ఇదే. ఈ సిరీస్ కు ఇప్పటికే భారత టెస్ట్ జట్టును బీసీసీఐ శనివారం (మే 24) ప్రకటించింది. భారత ఏ జట్టు ఇంగ్లాండ్ తో ప్రస్తుతం 2 మ్యాచ్ ల అనధికారిక టెస్ట్ ఆడడానికి సిద్ధమైంది. మరోవైపు ఇంగ్లాండ్ ఇటీవలే జింబాబ్వే జట్టుతో ఏకైక టెస్ట్ ముగించుకుంది. ఈ సారి భారత్ పూర్తిగా యంగ్ స్టార్లతోనే బరిలోకి దిగుతుంది. ఇంగ్లాండ్ లాంటి పిచ్ లపై భారత యువ జట్టుకు అతి పెద్ద సవాలుగా మారనుంది. కనీసం ఇంగ్లాండ్ కు పోటీ అయినా ఇస్తారో లేదో అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్ కు రిటైర్మెంట్ ప్రకటించడంతో శుభమాన్ గిల్ భారత టెస్ట్ జట్టుకు కొత్త కెప్టెన్ గా ఎంపికయ్యాడు. వికెట్ కీపర్ రిషబ్ పంత్ వైస్ కెప్టెన్ గా వ్యవహరిస్తాడు. మరోవైపు బెన్ స్టోక్స్ కెప్టెన్సీలో ఇంగ్లాండ్ జట్టు పటిష్టంగా కనిపిస్తుంది. ఇటీవలే ఆ జట్టులోని ఆటగాళ్లు సూపర్ ఫామ్ లో ఉండడంతో సిరీస్ గెలవాలని గట్టి పట్టుదలతో ఉన్నారు.

**ఫ్రీ లైవ్ స్ట్రీమింగ్ ఎక్కడ చూడాలంటే..?**

భారత్, ఇంగ్లాండ్ మధ్య టెస్ట్ సిరీస్ ను టీవీల్లో స్టార్ స్పోర్ట్స్ నెట్ వర్క్ లో ప్రత్యక్ష ప్రసారం అవుతుంది. ఇక లైవ్ స్ట్రీమింగ్ జియో హాట్ స్టార్ లో చూడొచ్చు. ప్రస్తుతం ఐపీఎల్ హక్కులను సొంతం చేసుకున్న జియోహాట్‌స్టార్.. టెస్ట్ సిరీస్ డిజిటల్ హక్కులను సైతం సొంతం చేసుకుంది. క్రికెట్ అభిమానులకు గుడ్ న్యూస్ చెబుతూ జియో హాట్ స్టార్ భారత్- ఇంగ్లాండ్ జట్ల మధ్య జరిగే సిరీస్ ను ఫ్రీ గా స్ట్రీమింగ్ చేయనుంది. భారత కాలమాన ప్రకారం 5 టెస్ట్ మ్యాచ్ లన్నీ మధ్యాహ్నం 3:30 నిమిషాలకు ప్రారంభమవుతాయి.

**ఇంగ్లాండ్ టూర్‌కు వెళ్లే భారత టెస్ట్ జట్టు:**

శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రిషబ్ పంత్ (వికెట్ కీపర్,వైస్ కెప్టెన్), యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, అభిమన్యు ఈశ్వరన్, కరుణ్ నాయర్, నితీష్ కుమార్ రెడ్డి, రవీంద్ర జడేజా, ధ్రువ్ జురెల్, శార్దూల్ సింగ్ ఠాకూర్, వాషింగ్టన్ సుందర్, జస్ప్రీత్ బుమ్రా, ఆకాష్ దీప్, ప్రసిధ్ కృష్ణ, మొహమ్మద్ సిరాజ్, కుల్దీప్ యాదవ్, అర్షదీప్ సింగ్

# ఇంగ్లాండ్ ప్లేయింగ్ 11లో బట్లర్, జాక్స్.. గుజరాత్, ముంబై జట్ల పరిస్థితి ఏంటి..





**హైదరాబాద్ పెన్ పవర్:** ఇంగ్లాండ్, వెస్టిండీస్ జట్ల మధ్య వన్డే సిరీస్ గురువారం (మే 29) నుంచి ప్రారంభం కానుంది. ఈ సిరీస్ లో భాగంగా మొత్తం మూడు వన్డేలకు ఇంగ్లాండ్ ఆతిధ్యమిస్తుంది. బర్మింగ్‌హామ్‌లోని ఎడ్జ్‌బాస్టన్, కార్డిఫ్‌లోని సోఫియా గార్డెన్స్, లండన్‌లోని కెన్నింగ్టన్ ఓవల్ వరుసగా మూడు వన్డేలకు మ్యాచ్ లకు ఆతిథ్యం ఇవ్వనున్నాయి. రేపు జరగనున్న మ్యాచ్ కు ఇంగ్లాండ్ బుధవారం (మే 28) ప్లేయింగ్ 11 ప్రకటించింది. ఇంగ్లాండ్ తుది జట్టులో మాజీ కెప్టెన్ జోస్ బట్లర్ తో పాటు.. ఆల్ రౌండర్ విల్ జాక్స్ చోటు దక్కించుకున్నారు. బట్లర్ ఐపీఎల్ లో గుజరాత్ టైటాన్స్ తరపున 500 పైగా పరుగులు చేసి జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషించాడు. మరోవైపు ముంబై ఇండియన్స్ జట్టులో విల్ జాక్స్ కీలక ప్లేయర్. వీరిద్దరూ దేశం తరపున ఆడడం కోసం ఐపీఎల్ వదిలి ఇంగ్లాండ్ వెళ్లిపోయారు. దీంతో రెండు జట్లు కాస్త బలహీనంగా మారాయి. ముఖ్యంగా బట్లర్ లేకపోవడం గుజరాత్ టైటాన్స్ కు భారీ దెబ్బ. బట్లర్ స్థానంలో శ్రీలంక వికెట్ కీపర్ బ్యాటర్ కుశాల్ మెండీస్ ఇప్పటికే గుజరాత్ జట్టులో చేరాడు. బట్లర్ స్థానంలో మెండీస్ రావడం ఖాయమైపోయింది. మెండీస్ వికెట్ కీపర్ కావడం అతనికి కలిసి రానుంది.

విల్ జాక్స్ స్థానంలో ముంబై ఇండియన్స్ జానీ బెయిర్ స్టోను నియమించుకుంది. ఈ ఇంగ్లాండ్ మాజీ ఓపెనర్ రూ.5.25 కోట్ల రూపాయలకు ముంబై జట్టులో చేరనున్నాడు. ఆసక్తికర విషయం ఏమిటంటే.. గుజరాత్, ముంబై జట్లు ఎలిమినేటర్ మ్యాచ్ ఆడనున్నాయి. శుక్రవారం (మే 30) అహ్మదాబాద్ వేదికగా ఈ మ్యాచ్ జరుగుతుంది. బట్లర్ లేని లోటును కుశాల్ మెండీస్.. అదేవిధంగా జాక్స్ లేని లోటును బెయిర్ స్టో ఎలా తీరుస్తారో చూడాలి.

**వెస్టిండీస్ తో తొలి వన్డేకు ఇంగ్లాండ్ జట్టు:** హ్యారీ బ్రూక్ (కెప్టెన్), టామ్ బాంటన్, జాకబ్ బెథెల్, జోస్ బట్లర్, బ్రైడాన్ కార్స్, బెన్ డకెట్, టామ్ హార్ట్లీ, విల్ జాక్స్, సాకిబ్ మహమూద్, జేమీ ఓవర్టన్, మాథ్యూ పాట్స్, ఆదిల్ రషీద్, జో రూట్, జేమీ స్మిత్, ల్యూక్ వుడ్

# రఫ్ఫాడిస్తున్న రాయ్ లక్ష్మీ





రుక్మిణి వసంత్ తాజా చిత్రాలు తప్పక చూడండి

రాయ్ లక్ష్మీ అలియాస్ రత్తాలు ప్రస్తుతానికి సోషల్ మీడియా ప్రమోషన్స్ తో సరిపెట్టుకుంటోంది. గత కొంతకాలంగా రాయ్ లక్ష్మీ షేర్ చేస్తున్న ఫోటోలు వీడియోలు ఇంటర్నెట్ లో వైరల్ గా మారుతున్నాయి. తాజాగా మరోసారి రత్తాలు ఫోటోషూట్ అంతర్జాలాన్ని షేక్ చేస్తోంది. లక్ష్మీ రాయ్ బ్లూ అండ్ బ్లూ లుక్ ఇంటర్నెట్ లో చర్చగా మారింది. ఈ బ్యూటీ అందాల ఆరబోతకు ఎంతమాత్రం వెనకాడదు. చుట్టూ కొండలు, మధ్యలో స్విమ్మింగ్ పూల్, అక్కడ రాయ్ లక్ష్మీ ఫోజులు... ఇది చూడగానే రత్తాలు తగ్గేట్టే లేదు! అంటూ అభిమానులు కామెంట్లు చేస్తున్నారు.

మెగాస్టార్ ఖైదీ నంబర్ 150 లో రత్తాలు పాట చాలా పాపులరైంది. కానీ ఇటీవల లక్ష్మీరాయ్ కి సరైన అవకాశాల్లేవ్. కొన్ని సినిమాల్లో నటిస్తోంది. కానీ వాటికి సంబంధించిన అప్ డేట్లు ఏవీ రాలేదు. బాలీవుడ్ లో %-%ఆఫీసర్ అర్జున్ సింగ్- ఐపీఎస్ బ్యాచ్ 2000%-% అనే చిత్రంలో ఐటెమ్ నంబర్ లో ఆడిపాడింది. అలాగే ఝూన్సీ- సిండ్రెల్లా- ఆనంద భైరవి అనే చిత్రాలు సెట్స్ పై ఉన్నాయని ప్రచారం సాగింది. కానీ వీటిలో ఏది రిలీజవుతోంది .. ఏ మూవీ మధ్యలో ఆగిపోయింది? అనే దానిపై ఇంకా క్లారిటీ లేదు. ప్రస్తుతానికి రాయ్ లక్ష్మీ తనదైన శైలిలో ఆస్వాధనల్లో మునిగి తేల్తోంది.



చంద్రుడిలా మెరిసిపోత న్న మీనాక్షి ప్రతి డ్రెస్ సొంతం

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com